అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :170 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ సోమవారం- 22 - డిసెంబర్ - 2025

## రూ.1000 కోట్ల విలువైన 136.63 ఎకరాల భూమి అప్పగింత



ఏవియేషన్ ఎడ్యుసిటీ కోసం మాన్సాస్ ట్రస్ట్ భారీ విరాళం

భోగాపురం ఎయిర్‌పోర్ట్ సమీపంలో ప్రాజెక్ట్ నిర్మాణం

మంత్రి లోకేశ్ సంకల్పానికి పూసపాటి వంశీయుల మద్దతు

ప్రాజెక్టుకు అలక్ మహారాజా గజపతి పేరు పెట్టాలని విజ్ఞప్తి

ఢిల్లి : ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పనిచేసే విజయనగరం పూసపాటి రాజవంశం మరోసారి తన దాతృత్వాన్ని చాటుకుంది. రాష్ట్రంలో ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు కోసం సుమారు రూ.1000 కోట్ల విలువైన భూమిని విరాళంగా ఇచ్చి భావితరాల భవిష్యత్తుకు బాటలు వేసింది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేయనున్నారు. మిగతా..2లో

## రూ. 14.61 కోట్ల సైబర్ మోసం... నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు!



సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన హైదరాబాద్ వైద్యుడు

సైబర్ క్రిమినల్స్‌కు మ్యూల్ బ్యాంక్ ఖాతాలు సమకూర్చిన నిందితులు

నిందితుల కస్టడీ కోరుతూ కోర్టులో పోలీసుల పిటిషన్

హైదరాబాద్ : హైదరాబాద్‌లో సంచలనం స ృష్టించిన భారీ సైబర్ మోసం కేసులో కీలక ముందడుగు పడింది. నకిలీ పెట్టుబడుల పేరుతో ఓ వైద్యుడి నుంచి ఏకంగా రూ.14.61 కోట్లు కొల్లగొట్టిన ఘటనలో నలుగురు నిందితులను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అరెస్ట్ చేశారు. రాష్ట్ర చరిత్రలో ఒకే వ్యక్తి ఇంత భారీ మొత్తంలో మోసపోవడం ఇదే మొదటిసారి కావడంతో ఈ కేసు దర్యాప్తును అధికారులు అత్యంత ప్రతిష్ా‘త్మకంగా తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన బ్రహ్మినాయుడు, పవన్, మణిరామ్, శివక ృష?ను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మిగతా..2లో

## ఆర్టీసీలో ప్రయాణం.. ఇకపై టికెట్ లేకుండానే!..

డిప్యూటీ సీఎం భట్టి కీలక వ్యాఖ్యలు



★ మహాలక్ష్మి పథకంతో మహిళా సాధికారత దిశగా రాష్ట్రం ముందడుగు వేస్తోందన్నారు.

★ ఆర్టీసీ బలోపేతం, కార్మికుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కీలకమైన చర్యలు చేపట్టిందని

# సీఎం రేవంత్ రెడ్డి 'క్రిస్మస్' వ్యాఖ్యలపై బీజేపీ ఫైర్

▸▸ సోనియా వల్లే తెలంగాణలో క్రిస్మస్ చేసుకుంటున్నారన్న రేవంత్ రెడ్డి

▸▸ సోనియా గాంధీ చేసిన త్యాగాలే అందుకు కారణమని వెల్లడి

▸▸ సూర్యుడు కూడా సోనియా వల్లే ఉదయిస్తాడని చెబుతారేమో అంటూ బీజేపీ సెటైర్

▸▸ రేవంత్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన బీజేపీ జాతీయ నేతలు



హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిన్న క్రిస్మస్ వేడుకల్లో చేసిన వ్యాఖ్యలపై రాజకీయ దుమారం రేగింది. ఈ వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. మిగతా..2లో

## ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలపై కేసీఆర్ కామెంట్స్

★ ఇటీవల తెలంగాణలో ముగిసిన పంచాయతీ ఎన్నికలు

★ 3,502 స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థుల విజయం

★ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన వారికి ధన్యవాదాలు తెలిపిన కేసీఆర్



హదరాబాద్: తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో 3,502 స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థులు సర్పంచులుగా గెలుపొందడం తెలిసిందే. దీనిపై పార్టీ అధినేత కేసీఆర్ స్పందించారు. నేడు హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ శాసనసభాపక్ష, రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం పాటుపడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుకుం టున్నానని వెల్లడించారు. పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తులపై జరిగి ఉంటే బీఆర్ఎస్ సత్తా తెలిసేదని వ్యాఖ్యానించారు. అధికార గర్వంతో విర్రవీగుతున్నమిగతా..2లో

## ఎంజీనరేగా' స్థానంలో 'జీ రామ్ జీ' ఆమోదం తెలిపిన రాష్ట్రపతి

వీబీ జీ రామ్ జీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం



ఢిల్లి : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్-గ్రామీణ్' (వీబీ జీ రామ్ జీ) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారు. ఈ విషయాన్ని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

## బంగ్లాదేశీయులు అక్రమంగా భారత్ లోకి వచ్చేందుకు కాంగ్రెస్

● కాంగ్రెస్ హయాంలో రైతుల కష్టాలను వినే నాథుడే లేడన్న ప్రధాని

● రూ.10,601 కోట్లతో నిర్మించనున్న యూరియా ప్లాంట్‌కు మోదీ శంకుస్థాపన

● ఎరువుల ప్లాంట్‌లు మూతపడినప్పటికీ కాంగ్రెస్ పట్టించుకోలేదని ధ్వజం




ఢిల్లి : దేశవ్యతిరేక కార్యకలాపాలతో పాటు అక్రమంగా బంగ్లా దేశీయులు భారత్?లోకి స్థిరపడేందుకు సాయం చేస్తున్నారంటూ కాంగ్రెస్?పై విరుచుకుపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. కాంగ్రెస్ హయాంలో రైతుల కష్టాలను వినే నాథుడే లేకుండాపోయాడని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాతే రైతు సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. అసోంలో రెండో రోజూ పర్యటించిన ప్రధాని మోదీ, డిబ్రూగడ్‌లో రూ. 10 వేల 601 కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన మిగతా..2లో

## పవన్ కల్యాణ్ సిఫారసుతో రూ.35 కోట్లు కేటాయించడం హర్షణీయం

❖ కొండగట్టు అంజన్న క్షేత్రంలో 96 గదుల సత్రం నిర్మాణం

❖ పవన్ సిఫారసుతో నిధులు కేటాయించిన టీటీడీ

❖ దీని వల్ల భక్తులకు ఎంతో మేలు జరుగుతుందన్న బండి సంజయ్



హైదరాబాద్: తెలంగాణలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం 96 గదుల సత్రం నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) రూ.35.19 కోట్లు కేటాయించడం హర్షణీయమని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సిఫారసుతో ఈ నిధులు మంజూరు కావడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. దీని వల్ల కొండగట్టుకు వచ్చే భక్తులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. కొండగట్టు ఆలయ అభివృద్ధికి గతంలో రూ.100 కోట్లు కేటాయిస్తామని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆయన విమర్శించారు. అలాగే ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నయా పైసా నిధులు కేటాయించకపోగా, ఆర్జిత సేవల ఛార్జీలను పెంచి భక్తులపై అదనపు భారం మోపుతోందని ఆరోపించారుమిగతా..2లో

## నారా లోకేశ్ స్పోర్ట్స్ గ్రౌండ్ లో ఎంపీఎల్-4 పోటీలు... ప్రారంభించిన నారా బ్రహ్మణి



★ నాలుగో సీజన్ లోకి అడుగుపెట్టిన మంగళగిరి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు

★ ప్రారంభోత్సవానికి విచ్చేసిన నారా బ్రహ్మణి

★ కాసేపు బ్యాటింగ్ చేసిన లోకేశ్ అర్ధాంగి

## రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హోం'.. హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్, సీఎం రేవంత్ రెడ్డి

శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 'ఎట్ హోం'

సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో తేనీటి విందు

పలువురు రాజకీయ, పౌర ప్రముఖులకు రాష్ట్రపతి ఆతిథ్యం



ఢిల్లి : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన శీతాకాల విడిదిలో భాగంగా సికింద్రాబాద్‌లోని బొల్లారం రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హోం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ తేనీటి విందుకు తెలంగాణ గవర్నర్ విష?దేవ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు రాష్ట్ర ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్రపతి ఏటా చేపట్టే శీతాకాల పర్యటనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా శీతాకాల పర్యటన సందర్భంగా రాష్ట్రపతి హైదరాబాద్ రావడం ఆనవాయతీ. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలోని ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు, వివిధ రంగాల ప్రముఖులతో కలిసి 'ఎట్ హోం' కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. డిసెంబర్ 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె పలు ప్రారంభోత్సవాలు,



శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సికింద్రాబాద్‌లోని కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్‌కు 'ప్రెసిడెంట్స్ కలర్స్' ప్రదానం చేయడం వంటి అధికారిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. తన పర్యటన ముగింపులో భాగంగా రాష్ట్ర ప్రముఖులకు ఈ విందును ఏర్పాటు చేశారు. ఈ ఎట్ హోం కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా పాల్గొన్నారు.

## జగన్ పుట్టిన రోజు సందర్భంగా సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు

➤ ఆరోగ్యంగా, దీర్ఘాయుష్షుతో ఉండాలంటూ సీఎం ట్వీట్

➤ గవర్నర్, మంత్రి లోకేశ్ కూడా ట్విట్టర్ లో శుభాకాంక్షలు

➤ తెలుగు రాష్ట్రాల్లో కేక్ కటింగ్, అన్నదానం చేస్తున్న జగన్ అభిమానులు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ లో ఓ పోస్టు పెట్టారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## పవన్ కల్యాణ్ సిఫారసుతో రూ.35 కోట్లు కేటాయించడం హర్షణీయం

. భక్తులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని బండి సంజయ్ విమర్శించారు. కాంగ్రెస్ పాలకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే కొండగట్టు ఆలయానికి తగిన నిధులు కేటాయించి, అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. టీటీడీ నిధులతో నిర్మించనున్న సత్రం పూర్తయితే కొండగట్టు దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు వసతి సౌకర్యాలు మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

## జగన్ పుట్టిన రోజు సందర్భంగా సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు

“వైఎస్ జగన్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మంచి ఆరోగ్యంతో దీర్ఘాయువు పొందాలని కోరుకుంటున్నా” అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కూడా జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో జగన్ సుదీర్ఘకాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేశ్ కూడా మాజీ ముఖ్యమంత్రి జగన్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. విజయసాయి రెడ్డి సోషల్ మీడియా వేదికగా జగన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా.. జగన్ పుట్టినరోజు సందర్భంగా ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహిస్తున్నారు. కేక్ కటింగ్ కార్యక్రమాలు, అన్నదానాలతో తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు.

## నారా లోకేశ్ స్పోర్ట్స్ గ్రౌండ్ లో ఎంపీఎల్-4 పోటీలు... ప్రారంభించిన నారా బ్రహ్మణి

అమరావతి : గత మూడు సీజన్లుగా క్రికెట్ ప్రేమికులను అలరించిన మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-4 నేడు అట్టహాసంగా ప్రారంభమైంది. ఏపీ మంత్రి నారా లోకేశ్ అర్ధాంగి నారా బ్రహ్మణి ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. మంగళగిరిలోని నారా లోకేశ్ స్పోర్ట్స్ గ్రౌండ్ లో ఈ టోర్నీ నిర్వహిస్తున్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన బ్రహ్మణి... అనంతరం మైదానంలోకి దిగి టోర్నీ ప్రారంభించారు. బ్యాట్ చేతపట్టి షాట్లు కొట్టారు. ఓపెనింగ్ మ్యాచ్ ను కొద్దిసేపు వీక్షించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ రాజ్యసభ సభ్యుడు సానా సతీశ్ బాబు, టాలీవుడ్ యువ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కూడా హాజరయ్యారు. దీనికి సంబంధించిన వీడియోను బ్రహ్మణి సోషల్ మీడియాలో పంచుకున్నారు.

## రూ.1000 కోట్ల విలువైన 136.63 ఎకరాల భూమి అప్పగింత

విశాఖపట్నం జిల్లా భీమిలి మండలం అన్నవరం వద్ద మాన్సాస్ ట్రస్టుకు చెందిన 136.63 ఎకరాల భూమిని ఈ ప్రాజెక్టుకు కేటాయించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణ పనులు పూర్తికావస్తున్న నేపథ్యంలో, పౌర విమానయాన రంగంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో మంత్రి నారా లోకేశ్ ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ప్రపంచస్థాయి ఏవియేషన్ యూనివర్సిటీల బ్రాంచులను ఇక్కడ ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. ఈ బృహత్కార్యానికి మాన్సాస్ ట్రస్ట్ తరఫున విజయనగరం ఎమ్మెల్యే, పూసపాటి అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు ముందుకు వచ్చారు. ఈ ప్రాజెక్టుకు తమ వంశీయుడైన అలక్ మహారాజా గజపతి పేరు పెట్టాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వామి అయ్యేందుకు జీఎంఆర్ సంస్థ ముందుకొచ్చింది. పూసపాటి రాజవంశానికి పౌర విమానయానంతో ప్రత్యేక అనుబంధం ఉంది. అప్పట్లోనే వారికి సొంత విమానాలు, విమానాశ్రయాలు ఉండేవని చెబుతారు. అశోక్ గజపతిరాజు కూడా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ సందర్భంగా అదితి గజపతిరాజు మాట్లాడుతూ “ప్రతి ఒక్కరూ చదవాలనే ఆకాంక్షతో మా తాతగారు ఎన్నో విద్యాసంస్థలను స్థాపించారు. రాష్ట్ర ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనతో ఏవియేషన్ ఎడ్యుసిటీకి భూములు ఇస్తున్నాం. మా పూర్వీకుల పేరుతో ఈ ప్రాజెక్టు ఏర్పాటు కావడం ఆనందంగా ఉంది” అని తెలిపారు. ఇటీవల విశాఖలో ఈ ఒప్పందం జరగ్గా, భూముల కేటాయింపునకు దేవదాయశాఖ అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీఎంఆర్, మాన్సాస్ భాగస్వామ్యంతో ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటుకు మార్గం సుగమమైంది.

## ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలపై కేసీఆర్ కామెంట్స్

కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ అహంకార ధోరణి ప్రదర్శించలేదని కేసీఆర్ స్పష్టం చేశారు. ఏదేమైనా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు మెరుగైన ఫలితాలు వచ్చాయని, ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందని అన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ‘క్రిస్మస్’ వ్యాఖ్యలపై బీజేపీ ఫైర్

ఇంతకీ రేవంత్ రెడ్డి ఏమన్నారంటే... ఇవాళ క్రిస్మస్ వేడుకలను తెలంగాణ రాష్ట్రంలో చేసుకుంటున్నామంటే అందుకు సోనియా గాంధీ చేసిన త్యాగాలే కారణమని అన్నారు. తెలంగాణ ఏర్పాటులో సోనియా గాంధీ ముఖ్య పాత్ర పోషించారని, డిసెంబరు నెల తెలంగాణకు ఎంతో ప్రత్యేకమైనదని అన్నారు. సోనియా పుట్టింది ఈ నెలలోనే, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది ఈ నెలలోనే అని వ్యాఖ్యానించారు. దీనిపై తెలంగాణ బీజేపీ స్పందించింది. గాంధీ కుటుంబం వల్లే తెలంగాణలో సూర్యుడు ఉదయిస్తాడేమోనని కూడా చెబుతారేమో అని వ్యంగ్యం ప్రదర్శించింది. పొగడ్తలకు కూడా ఓ హద్దు ఉంటుందని, క్రిస్మస్ వేడుకలను కూడా సోనియాకు ఆపాదించడం సరికాదు అని తెలంగాణ బీజేపీ పేర్కొంది. రాజకీయ ప్రయోజనాల కోసం దేన్నైనా మార్చేస్తారు... ఒకరిని ఆకాశానికెత్తే ప్రక్రియలో అన్ని హద్దులూ దాటేశారు అంటూ విమర్శించింది. అటు, బీజేపీ జాతీయ నేతలు కూడా రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ఆర్పీ సింగ్ స్పందిస్తూ... ఓ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. సోనియా ఏ రోజూ హిందూ విశ్వాసాలపై నమ్మకం చూపలేదని, ఆమె ఇప్పటికీ క్రైస్తవ మతాన్నే అనుసరిస్తున్నారని తెలిపారు. యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు తన నివాసంలో క్రిస్మస్ వేడుకలు జరిపారే కానీ, దీపావళి జరపలేదని ఆరోపించారు. బీజేపీ నేత రాజ్ పురోహిత్ స్పందిస్తూ... ఏసు క్రీస్తు త్యాగాలతో సోనియాను పోల్చడం పిచ్చికి పరాకాష్ట‘ అని విమర్శించారు. దేశానికి ఆమె కుమారుడ్ని ఇచ్చారా? ఇది ఒక త్యాగమా? ముఖ్యమంత్రి జాగ్రత్తగా మాట్లాడాలి అని హితవు పలికారు.

## రూ. 14.61 కోట్ల సైబర్ మోసం... నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు!

ప్రధాన సైబర్ నేరగాళ్లకు వీరంతా మ్యూల్ బ్యాంక్ ఖాతాలు సమకూర్చినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. వైద్యుడి నుంచి కాజేసిన డబ్బును ఈ ఖాతాల ద్వారానే ప్రధాన నిందితులు బదిలీ చేసుకున్నట్లు గుర్తించారు. అరెస్ట్ చేసిన నలుగురు నిందితులను మరింత లోతుగా విచారించేందుకు ఐదు రోజుల కస్టడీకి అనుమతించాలని కోరుతూ పోలీసులు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సోమవారం కోర్టు తన నిర?యాన్ని వెలువరించనుంది. నిందితుల విచారణ ద్వారా ఈ సైబర్ మోసం వెనుక ఉన్న ప్రధాన సూత్రధారుల గుట్టు రట్టు చేయవచ్చని సైబర్ క్రైమ్ పోలీసులు భావిస్తున్నారు.

## రైల్వే టికెట్ ధరల పెంపు- డిసెంబర్ 26 నుంచి అమల్లోకి

టికెట్ ధరల పెంపుపై రైల్వే శాఖ కీలక ప్రకటన- దాదాపు రూ.600 కోట్ల మేర అదనపు ఆదాయం సమకూరుతుందని అంచనా టికెట్ ధరలను పెంచు భారతీయ రైల్వే శాఖ కీలక ప్రకటన చేసింది. పెంచిన కొత్త ధరలు డిసెంబర్ 26 నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొంది. అయితే తాజాగా పెంపుతో రైల్వేశాఖకు రూ.600 కోట్ల మేర అదనపు ఆదాయం సమకూరుతుందని రైల్వే శాఖ అంచనా వేస్తోంది. అయితే పెరిగిన ఖర్చులు అనుగుణంగా, ఎక్కువ మంది ప్రయాణికులకు రైల్వే సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది.

రైల్వే శాఖ చేసిన కొత్త మార్పులు ప్రకారం,

ఆర్డినరీ క్లాస్‌లో 215 కి.మీ. కంటే తక్కువ దూరం ప్రయాణాలకు ఛార్జీలను పెంచలేదు. అలాగే లోకల్, స్వల్ప దూర ప్రయాణాల టికెట్ ధరల్లో కూడా ఎలాంటి మార్పు లేదు. జనరల్ క్లాస్?లో 215 కి.మీల కంటే ఎక్కువ దూరం ప్రయాణిస్తే ప్రతి కిలోమీటరకు 1 పైసా అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. అదే మెయిల్?/ఎక్స్?ప్రెస్?లోని నాన్?-సీ, ఏసీ క్లాస్?లో ప్రయాణిస్తే 2 పైసలు చొప్పున ఛార్జీలు పెంచింది. ఇక నాన్?-ఏసీ క్లాస్?లో 500 కి.మీల ప్రయాణించే వారు, ప్రస్తుతం ఉన్న ఛార్జీలకు అదనంగా మరో రూ.10 చెల్లించాల్సి ఉంటుంది. అయితే, మధ్యతరగతి కుటుంబాలపై భారం పడకుండా ఉండేందుకు సబ్?అర్బన్? ట్రైన్? టికెట్ల ధరలను పెంచడం లేదని రైల్వే ప్రకటించింది. ఫలితంగా హైదరాబాద్?, కోల్?కతా, ముంబయి, దిల్లీలోని లోకల్? ట్రైన్స్?లో ప్రయణించే వారిపై ఈసారి భారం పడలేదు. గత దశాబ్ద కాలంలో రైల్వే నెట్?వర్క్, కార్యకలాపాలు గణనీయంగా విస్తరించాయని రైల్వే శాఖ అధికారి తెలిపారు. అలాగే సిబ్బందిని కూడా పెంచినట్లు తెలిపారు. ‘2024-2025 మొత్తం కార్యకలాపాల వ్యయం రూ.2,63,000 కోట్లకు పెరిగింది. ఇందులో మానవ వనరుల కోసం రూ.1,15,000 కోట్లు ఖర్చులు అయ్యింది. మరో రూ.60వేలు కోట్లు పెన్షన్? కింది ఖర్చు అయ్యింది. ఈ క్రమంలో ఏటా పెరుగుతున్న ఖర్చులను తట్టుకునే విధంగా కార్గో, ప్యాసింజర్ టికెట్ ధరలపై ద ృష్టిసారించింది’ అని చెప్పారు.

# పార్టీ ఆదేశాలను తప్పక పాటించాల్సిందే - ఆ ఎమ్మెల్యేలకు కౌన్సెలింగ్

మొదటి పేజి తరువాయి



పార్టీ నాయకులు, కార్యకర్తలకు మధ్య అనుసంధాన బాధ్యత సమన్వయకర్తలదేనని స్పష్టంచేశారు. ఎమ్మెల్యేల పనితీరును మదింపు చేయడం మొదలు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులతో కలసి సమీక్ష సమావేశాలు నిర్వహించడం వరకు సమన్వయకర్తలు క్రియాశీలంగా వ్యవహరించాలన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులెవరైనా సమన్వయకర్తల ఫోన్లకు స్పందించకపోతే పార్టీ దృష్టికి తేవాలని వారికి తెలిపారు. ఆ పదవులు ఈ నెలాఖరుకు భర్తీ : జిల్లాల్లో ఇన్‌ఛార్జి మంత్రులు ఎప్పుడు డీఆర్‌సీ సమావేశం పెట్టినా, ఆ మర్నాడే పార్టీ సమావేశం కూడా నిర్వహించాలని లోకేశ్ స్పష్టం చేశారు. దానిలో ఇన్‌ఛార్జి మంత్రులతో పాటు ప్రాంతీయ సమన్వయకర్తలు పాల్గొనాలన్నారు. మిత్రపక్షాల మంత్రులు ఇన్‌ఛార్జులుగా ఉన్న జిల్లాల్లో స్థానిక ఎంపీతో కలిసి పార్టీ సమావేశం నిర్వహించాలని సూచించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న పార్టీ పదవుల్ని ఈ నెలాఖరుకు భర్తీ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న దేవాలయ కమిటీలు, మార్కెట్ యార్డులు, పీఏసీఎస్‌ల అధ్యక్షుల్లాంటి పోస్టుల్లో నియామకాల్ని వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. ఏపీపీఎస్సీ, బీసీ కార్పొరేషన్, వక్ఫ్‌బోర్డుల్లో పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు తీసుకోవాలని సమన్వయకర్తలకు లోకేశ్ సూచించారు. పార్టీ, నామినేటెడ్ పదవుల నియామకాల్లో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెగించి పోరాడినవారికే ప్రాధాన్యమివ్వాలని స్పష్టంచేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఇతర పార్టీల నుంచి వచ్చినవారెవరికైనా పదవులివ్వాలని ప్రతిపాదిస్తే నిర్దాక్షిణ్యంగా తిరస్కరించాలని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో అర్జీల స్వీకరణ : గడిచిన రెండున్నర నెలల్లో ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడిందని, ప్రజల నుంచి అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రతి నియోజకవర్గంలో నిర్వహిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నారని లోకేశ్ తెలిపారు. దాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా సమన్వయకర్తలు కృషి చేయాలన్నారు. పింఛన్ల పంపిణీ, స్వచ్ఛాంధ్ర లాంటి ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు చురుగ్గా పాల్గొనేలా చూడాలన్నారు. జిల్లా కార్యాలయాన్నీ ఒకే డిజైన్‌లో : పార్టీ జిల్లా కార్యాలయాల డిజైన్‌ని సమన్వయకర్తలతో సమావేశంలో ఖరారు చేశారు. వాటిలో కొన్ని అంతర్గత మార్పులు చేయాలని ఆర్కిటెక్ట్‌కి సూచించారు. ప్రతి జిల్లా కార్యాలయాన్నీ ఒకే డిజైన్‌లో నిర్మించనున్నారు. జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో పార్టీ కార్యాలయాలకు స్థలాల ఎంపిక ప్రక్రియను ఈ నెలాఖరుకల్లా పూర్తిచేయాలని లోకేశ్ సూచించారు. నెల్లూరు విజయ డెయిరీ ఛైర్మన్ ఎంపిక ప్రక్రియపై చర్చ జరిగింది. ప్రతిపాదనల్లో ఉన్న పేర్లలోంచి ఛైర్మన్‌ను ఎంపికచేసే బాధ్యతను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు అప్పగించారు. పార్టీ కార్యకర్తలకు బీమా సదుపాయంపైనా ఆయన సమీక్షించారు. జనవరి నుంచి ఇప్పటివరకు రూ.38 కోట్లు పరిహారం చెల్లించినట్టు పేర్కొన్నారు. సమావేశంలో ప్రాంతీయ సమన్వయకర్తలు మంతెన సత్యనారాయణరాజు, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్, సుజయ్‌కృష్ణ రంగారావు, దీపక్‌రెడ్డి, కోవెలమూడి రవీంద్ర, వేపాడ చిరంజీవిరావు, మందలపు

# బంగ్లాదేశీయులు అక్రమంగా భారత్ లోకి వచ్చేందుకు కాంగ్రెస్

మొదటి పేజి తరువాయి

బ్రౌన్ ఫీల్డ్ యూరియా ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ‘ది అస్సాం వ్యాలీ ఫెర్టిలైజర్ కంపెనీ లిమిటెడ్’ 2030 నాటికి ఏటా 12.7లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఈ యూరియా ప్లాంట్‌ను నిర్మించనుంది. కాంగ్రెస్ పాలనలో సాంకేతికత పాతదైపోయి ఎరువుల ప్లాంట్‌లు మూతపడినప్పటికీ పట్టించుకోలేదని ప్రధాని దుయ్యబట్టారు. 2014లో దేశంలో యూరియా ఉత్పత్తి 225 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా పది, 11 ఏళ్లు కష్టపడిన తర్వాత అది 306 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందని మోదీ వివరించారు. “అసోం మాదిరిగానే దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ ( కాంగ్రెస్ పాలనలో) అనేక యూరియా పరిశ్రమలు మూతపడ్డాయి. అప్పుడు రైతులు పడిన కష్టాలు గుర్తుకు తెచ్చుకోండి. యూరియా కోసం రైతులు బార్లు తీరేవారు. యూరియా దుకాణాల్లో పోలీసులను మోహరించేవారు. రైతులపై లాఠీఛార్జ్ చేసేవారు. కాంగ్రెస్ చెడగొట్టిన ఈ వ్యవస్థలను సరిచేసేందుకు మా ప్రభుత్వం మొత్తం శక్తినంతా ఉపయోగిస్తోంది. ఎంతచేసినా సరే 11 ఏళ్ల తర్వాత కూడా ఇంకా మేము చేయాల్సింది చాలా ఉండిపోయింది. కాంగ్రెస్ పాలనలో యూరియా పరిశ్రమలు మూతపడ్డాయి. మా ప్రభుత్వం గోరఖ్‌పూర్, సింద్రీ, బరౌనీ, రామగుండం వంటి అనేక ప్లాంట్లను తిరిగి ప్రారంభించింది. ఈ చర్యల వల్ల యూరియా రంగంలో స్వయం స్వావలంబన సాధించే దిశగా బలమైన అడుగులు పడుతున్నాయి.”

### నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

‘ఏదైనా మంచి చేద్దాం అనుకుంటే కాంగ్రెస్ దానికి అడ్డుపడుతుంది’

“కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో మునిగిపోయింది. అసోంలోకి బంగ్లాదేశ్? అక్రమ చొరబాటుదారులు రావడం వారికి కావాలి. ప్రతిపక్ష పార్టీకి అసోం ప్రజల అస్థిత్వం, గౌరవంపై ఆందోళన లేదు. అధికారంలోకి రావడమే కాంగ్రెస్? లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసమే ఓటర్ జాబితా సవరణను కాంగ్రెస్? వ్యతిరేకిస్తోంది. నేను ఏదైనా మంచి చేద్దాం అనుకుంటే కాంగ్రెస్ దానికి అడ్డుపడుతుంది. అసోం ప్రజల ఆత్మగౌరవానికి, గుర్తింపును, భూమిని కాపాడేందుకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుంది. అసోంను శక్తిమంతమైన రాష్ట్రంగా చేయడమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ ఇంజిన్? ప్రభుత్వం అసోం యువత కలలు నిజం చేసేందుకు కృషి చేస్తోంది.” అని నరేంద్ర మోదీ అన్నారు.

### అసోం ఉద్యమంలో అమరులైనవారికి ప్రధాని




### నరేంద్ర మోదీ నివాళులు

అంతకుముందు అసోం ఉద్యమంలో అమరులైనవారికి ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. పశ్చిమ బొరగావ్‌లో స్వాహిద్ స్మారకాన్ని సందర్శించిన మోదీ, అసోం ఉద్యమంలో అమరులైన 860 మందికి నివాళులు అర్పించారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మ అమరుల వివరాలను ప్రధానికి వివరించారు. అంతకుముందు బ్రహ్మపుత్ర నదిలో క్రూయిజ్‌లో మోదీ ప్రయాణించారు. క్రూయిజ్‌లోనే ‘పరీక్షా పే చర్చ’లో భాగంగా ప్రతిభావంతులైన 25 మంది విద్యార్థులతో ఆయన ముచ్చటించారు.

## ఆర్టీసీలో ప్రయాణం.. ఇకపై టికెట్ లేకుండానే!..

# డిప్యూటీ సీఎం భట్టి కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ : మహాలక్ష్మి పథకం కారణంగా ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ప్రజా భవన్‌లో ఆర్టీసీ, బీసీ సంక్షేమ శాఖ అధికారులతో భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. మహిళా ప్రయాణికుల ఉచిత బస్సు ప్రయాణాలకు ప్రత్యేక కార్డులు పంపిణీ చేయాలని సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌తో ఒప్పందం చేసుకోవాలని సూచించారు. ఈ కార్డులు తెలంగాణలోని ప్రతి మహిళకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్టీసీ బలోపేతం, కార్మికుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కీలకమైన చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకంతో మహిళా సాధికారత దిశగా రాష్ట్రం ముందడుగు వేస్తోందన్నారు. ఇప్పటివరకు ఈ పథకం కింద 255 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదు అయినట్లు చెప్పారు.



ప్రజా ప్రభుత్వ ఆవిరావేం తర్వాత ఆర్టీసీ పీఎఫ్ బకాయిలను రూ.1400 కోట్ల నుంచి రూ.660 కోట్లకు, సీసీఎస్ బకాయిలను రూ.600 కోట్ల నుంచి రూ.373 కోట్లకు తగ్గించామని తెలిపారు. పీఎం ఈ-డ్రైవ్ కింద హైదరాబాద్‌లో 2800 ఎలక్ట్రిక్ బస్సులు, నిజామాబాద్-వరంగల్ పట్టణాలకు 100 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. వీటికి అవసరమైన చార్జింగ్ స్టేషన్లు, మౌలిక సదుపాయాలను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

### నాకు పునర్జన్మ ఇచ్చారు.. జీవితాంతం రుణపడి ఉంటా: పవన్ కల్యాణ్

విద్యా సంవత్సర ప్రారంభానికి ముందే విద్యార్థులకు యూనిఫామ్‌లు, పుస్తకాలు, షూస్ పంపిణీ చేసే విధంగా సమన్వయం చేయాలని ఆర్థిక శాఖకు దిశానిర్దేశం ఇచ్చారు. నాయి బ్రాహ్మణ, రజక కుల వ ృత్తుల సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ బిల్లులను క్రమం తప్పకుండా విడుదల చేయాలని ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్న ఉప ముఖ్యమంత్రి, 100 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను మంజూరు చేసి కార్పొరేట్ తరహా భవనాల నిర్మాణం ప్రారంభించిందన్నారు. గురుకులాల మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీల కోసం రూ.152 కోట్లు విడుదల చేశామని తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ అధినేత నోట పాత పేరు.. కేసీఆర్ ‘టీఆర్ఎస్’ వ్యాఖ్యలు

# ప్రజాస్వామ్యానికి పెను విఘాతం

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేని, అత్యంత హేయమైన, ప్రజాస్వామ్య కంటకమైన ఘట్టాన్ని ఆవిష్కరించారు. తమ నియోజకవర్గ అభివ ృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరుతున్నామనిపార్టీ ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే స్వయంగా ఎన్నో సందరాల్లో ప్రకటించారు. అయినా ‘వాళ్లు పార్టీ మారారు కాంగ్రెస్‌లో చేరారని చెప్పేందుకు స్పష్టమైన ఆధారాల్లేవు. న్యూస్ పేపర్ క్లిప్పింగ్‌లు, వాళ్లు మాట్లాడిన వీడియోలు, సోషల్ మీడియా పోస్టులను ఆధారాలుగా పరిగణించలేం’ అంటూ ఆ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను కొట్టేశారు. తద్వారా ఆయన ఓ దుష్ట వాదనను ముందుకు తీసుకువచ్చారు. స్పీకర్ నిర?యం ప్రజాస్వామ్యంపై చెరగని ఓ మచ్చ, రాజ్యాంగ విలువలపై జరిగిన దాడి. బహుశా ఆయన ఇది గమనించారో.. లేదో. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురు బీఆర్ఎస్ వాళ్లేనని ఈ నెల 17న స్పీకర్ తీర్పునిచ్చారు. ఈ వ్యాసం రాసే సమయానికి మిగిలిన ఐదుగురి అంశం పెండింగ్‌లో ఉంది. అధికార పార్టీకి స్పీకర్లు అనుకూలంగా ఉంటారన్న సంగతి అందరికీ తెలిసిందే. కానీ, పార్టీ ఫిరాయింపులు, ఎమ్మెల్యేల అనర్హత అంశం స్పీకర్ల ముందుకు వచ్చినప్పుడు వారు అసెంబ్లీ కాలపరిమితి పూర్తయ్యేవరకు కాలయాపన చేసేవారు. స్పీకర్ నిర?యంపై రాజ్యాంగంలో ఎలాంటి కాలపరిమితి లేనందున వారికి ఆ వెసులుబాటు ఉండేది. అయితే, ఇలా చేయడం వల్ల పార్టీ ఫిరాయింపుల చట్టం సూార్తే ప్రమాదంలో పడుతున్నదని ఆందోళన వ్యక్తంచేసిన సుప్రీంకోర్టు .. స్పీకర్లు సాధ్యమైనంత త్వరగా ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకోవాలని ఒత్తిడి తెస్తున్నది. అయినప్పటికీ ఏ రాష్ట్రంలోనూ స్పీకర్లు ఇంత దారుణంగా వ్యవహరించలేదు. పార్టీ మారిన నేతలే స్వయంగా తాము పార్టీ మారామని చెప్పుకున్నా ఆధారాల్లేవంటూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే ప్రయత్నం ఏ స్పీకరూ చేయలేదు. స్పీకర్ గడ్డం ప్రసాద్ ముందుకు తీసుకువచ్చిన ఈ వాదనను మిగతా రాష్ట్రాల స్పీకర్లు కూడా కొనసాగించే ప్రమాదం ఉంది. అదే జరిగితే ప్రజాస్వామ్యానికి అది పెను విఘాతమవుతుంది. ‘తెల్లం వెంకట్రావు, బండ్ల క ృష?మోహన్‌రెడ్డి, ప్రకాశ్ గౌడ్, గూడెం మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీ.. ఈ ఐదుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే. కాంగ్రెస్‌లో చేరినట్లు ఆధారాల్లేవు’ అని స్పీకర్ తీర్పు ఇచ్చారు. వీరిలో తెల్లం వెంకట్రావు 2024 మార్చి 3న టీపీసీసీ అధ్యక్షుడిని కలిశారు. కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో ప్రకటించిన తెలంగాణ జన జాతరలో 2024 ఏప్రిల్ 6న పాల్గొన్నారు. 2024 ఏప్రిల్ 7న కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొన్నారు. తాను నియోజకవర్గ అభివ ృద్ధి కోసమే పార్టీ మారినట్లు పలు ఇంటర్వ్యూల్లో చెప్పారు. బండ్ల క ృష?మోహన్‌రెడ్డి 2024 జూలై 6న సీఎం రేవంత్‌ను ఆయన సొంత నివాసంలో కలుసుకున్నారు. అక్కడ కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు. 2024 జూలై 12న సీఎం రేవంత్ కాంగ్రెస్ కండువా కప్పి ప్రకాశ్ గౌడ్‌ను పార్టీలో చేర్చుకున్నారు. తాను కాంగ్రెస్ నాయకత్వం కింద పనిచేస్తానని ప్రకాశ్ గౌడ్ మీడియా సమావేశంలోనూ ప్రకటించారు. 2024 జూలై 15న గూడెం మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. రేవంత్ ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 2024 జూలై 13న అరికెపూడి గాంధీ కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు కూడా రేవంత్



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఐదుగురు ఎప్పుడు కాంగ్రెస్ కండువా కప్పుకొన్నది, ఏయే సందరాల్లో తాము కాంగ్రెస్‌కు అనుకూలంగా మాట్లాడింది, సోషల్ మీడియాల్లో పోస్టులు చేసింది, కాంగ్రెస్ కార్యక్రమాల్లో పాల్గొన్నది.. అన్నీ ఇప్పటికీ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి. సెర్చ్ చేస్తే ఈజీగానే దొరుకుతాయి. ఈ ఐదుగురు ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ పిటిషన్లను దాఖలు చేసిన పిటిషనర్లు ఈ ఆధారాలను స్పీకర్ ముందుపెట్టారు. ఆశ్చర్యకరంగా స్పీకర్ తన తీర్పు కాపీల్లో కూడా వీటన్నింటినీ ప్రస్తావించారు. అయినప్పటికీ.. వాటిని నమ్మలేమని, వారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే అని తీర్పునిచ్చారు. ఇంతకంటే ఘోరం ఇంకేమైనా ఉంటుందా? పార్టీ మారడం లేదా ‘ఫిరాయింపు’ అనే అంశం గురించి భారత రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌లో వివరంగా పేర్కొన్నారు. సెక్షన్ 2(1)(ఏ) ప్రకారం.. ఒక ఎమ్మెల్యే స్వఛరేదంగా తన పార్టీ సభ్యత్వాన్ని వదులుకున్నప్పుడు అతడు ఎమ్మెల్యేగా కూడా అనర్హుడవుతాడు. సెక్షన్ 2(1)(బీ) కింద పార్టీ విప్‌ను ధిక్కరిస్తే అనర్హుడవుతాడు. అంటే సభలో ఓటింగ్ సమయంలో తన పార్టీ ఆదేశాలకు విరుద్ధంగా ఓటు వేసినా లేదా ఓటింగ్‌కు దూరంగా ఉన్నా అనర్హత వేటు పడుతుంది. ప్రస్తుత వ్యవహారంలో ఈ ఐదుగురు ఎమ్మెల్యేలు స్వఛరేదంగా బీఆర్ఎస్‌ను వదులుకున్నట్లేనని పిటిషనర్లు వాదించారు. బీఆర్ఎస్‌తో అంటీముట్టనట్టు ఉంటున్న వారి వ్యవహారశైలి, కాంగ్రెస్ కండువా కప్పుకోవడం, ఆ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడమే ఇందుకు సాక్ష్యాలని పిటిషనర్లు పేర్కొన్నారు. స్వఛరేదంగా పార్టీ సభ్యత్వాన్ని వదులుకోవడమంటే ఏంటి.. కచ్చితంగా పార్టీకి రాజీనామా చేసి మరో పార్టీలోకి వెళ్లాలా?.. అన్న ప్రశ్న వచ్చినప్పుడు సుప్రీంకోర్టు అనేక వివరణలు ఇచ్చింది. ఒక సభ్యుడు అధికారికంగా రాజీనామా చేయకపోయినా, అతని పనులు లేదా ప్రవర్తన ఆధారంగా అతను పార్టీని వదులుకున్నాడని నిర్ధారించవచ్చు. ఉదాహరణకు వేరే పార్టీ కండువా కప్పుకోవడం, ఇతర పార్టీ వేదికలపై ప్రసంగించడం, తన పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేయడం వంటివి ఇందులో భాగమేనని ‘రామచంద్ర ప్రసాద్ సింగ్ వర్సెస్ శరద్ యాదవ్’ కేసులో సుప్రీంకోర్టు పేర్కొన్నది. ‘స్వఛరేదంగా పార్టీ సభ్యత్వాన్ని వదులుకోవడం’ అంటే పార్టీకి రాజీనామా చేయడం మాత్రమే కాదని, ఒక సభ్యుడి ప్రవర్తన, పనుల ద్వారా కూడా దానిని నిర్ధారించవచ్చని ‘రవి ఎస్.నాయక్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా’ కేసు తీర్పు స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీర్పులను బట్టి ఈ ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు స్పష్టంగా నిరూపితమవుతున్నది. ఈ ఐదుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరినట్టు పిటిషనర్లు టీవీ9, ఎన్టీవీ వంటి ఛానళ్లలో వచ్చిన ద ృశ్యాలనుబీ ఈనాడు, ఆంధ్రజ్యోతి వంటి పత్రికా కథనాలను సాక్ష్యాలుగా సమర్పించారు. మరి వారు పార్టీ మారలేదని స్పీకర్ గడ్డం ప్రసాద్ ఎలా తీర్పునిచ్చారు? దీనిపైన సమగ్ర చర్చ జరగాల్సిన అవసరం ఉంది. స్పీకర్ నిర?యంపై సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం పిటిషనర్లకు ఉంది. పార్టీ ఫిరాయింపుల చట్టం (పదో షెడ్యూల్) కింద స్పీకర్ ఒక ట్రిబ్యునల్‌తో సమానమని, ఆయన నిర?యం న్యాయ సమీక్ష పరిధిలోకి వస్తుందని సుప్రీంకోర్టు కిహోటో హొల్లోహన్ వర్సెస్ జాచిల్హు కేసులో స్పష్టం చేసింది. దీన్ని బట్టి స్పీకర్ నిర?యాన్ని సుప్రీంకోర్టులో సవాలు చేయవచ్చు. ఈ సందరరేలోనైనా స్పీకర్లు ఇలా అప్రజాస్వామిక, రాజ్యాంగ విరుద్ధమైన నిర?యాలు తీసుకోకుండా సుప్రీంకోర్టు మరింత స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలి.

(వ్యాసకర్త: సీనియర్ రాజకీయ విశ్లేషకులు)

స్వఛరేదంగా పార్టీ సభ్యత్వాన్ని వదులుకోవడమంటే ఏంటి?.. కచ్చితంగా పార్టీకి రాజీనామా చేసి మరో పార్టీలోకి వెళ్లాలా?.. అన్న ప్రశ్న వచ్చినప్పుడు సుప్రీంకోర్టు అనేక వివరణలు ఇచ్చింది.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పునకు నిరసన కార్యక్రమం లో పాల్గొన్న భూక్యా సురేష్ నాయక్





**అక్షర విజేత ఖమ్మం:-** దేశం లోని పేద ప్రజలకు ఆపన్న హస్తం గా 2005 వ సంవత్సరం లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంని ప్రారంభించి దేశ ప్రజలకు ఆర్థిక భరోసాని కల్పించింది. నేడు భారతీయ జనతా పార్టీ అధికారంని అడ్డు పెట్టుకొని ఆ పథకానికి వున్న మహాత్మా గాంధీ పేరును మార్చి జాతిపితను అవమానించింది. ఇలా పేరు మార్చి అవమానించిన కారణం గా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఖమ్మం నగరం లోని గాంధీ చౌక్ నందు గల మహాత్ముని విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టటం జరిగింది.ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పువ్వాళ దుర్గ ప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , మాజీ . ఎమ్మెల్సీ లు పోట్ల నాగేశ్వరరావు , బాలసాని లక్ష్మీనారాయణ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య , వడ్డేబోయిన నరసింహారావు , ఖమ్మం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి , మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య , ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్,అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళు ్లు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు మాక్ డ్రిల్ ను ప్రయోగాత్మకంగా, పకడ్బందీగా నిర్వహించాలి

**మాక్ డ్రిల్ లో ఖమ్మం అర్బన్ మండలంలోని బొక్కల గడ్డ గ్రామ ప్రజల, ఖమ్మం ఆసుపత్రి గ్రౌండ్ ఫ్లోర్ రోగుల తరలింపు.**

**వరదలు, పరిశ్రమ ప్రమాదాల మాక్ డ్రిల్ నిర్వహణపై సమీక్షించిన అదనపు కలెక్టర్.**





**అక్షర విజేత ఖమ్మం:-** ప్రక ృతివిపత్తులుసంభవించినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై నేడు (డిసెంబర్ 22న) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జిల్లా కేంద్రంలో ప్రయోగాత్మక రీతిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. వరదలు, పరిశ్రమ ప్రమాదాల మాక్ డ్రిల్ నిర్వహణపై ఆదివారం అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్షించారు.

**ఈ సందరరేగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ**

విపత్తులు సంభవించిన సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం నివారించేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యలపై సన్నద్ధతను పెంచేందుకు వీలుగా జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆదేశాలనుసారం మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలోని 2 ప్రదేశాలలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని, ఖమ్మం బొక్కలగడ్డ ప్రాంత ప్రజలను రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించడం, ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గ్రౌండ్ ఫ్లోర్ పేషెంట్లను టాప్ ఫ్లోర్ కు తరలించడం మాక్ ఎక్సర్సైజ్ గా చేపట్టనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో లైవ్ స్ట్రీమింగ్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మాక్ డ్రిల్ లో భాగంగా వరదల కారణంగా బొక్కల గడ్డ మునిగిపోతుందని ఉదయం 9 గంటలకుసమాచారం జిల్లా కంట్రోల్ రూమ్ కు అందుతుందని, ఆ సమాచారం రాగానే ఏ శాఖలను అలర్ట్ చేయాలి, క్షేత్రస్థాయిలో ఫీల్డ్ లెవెల్ సహాయం వెంటనే ఎలా అందించాలి, ప్రజలను ఎలా త్వరగా ఖాళీ చేయించాలి వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. మాక్ ఎక్సర్ సైజ్ లో భాగంగా విపత్తులు సంభవించినప్పుడు అందుబాటులో ఉన్న వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయడం, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలింపు, పునరావాస కేంద్రాల ఏర్పాటు, లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల గుండా రాకపోకల నిషేదం, అంబులెన్స్, లైఫ్ బోట్లు, లైఫ్ జాకెట్లు, అందుబాటులో ఉండటం, రెస్క్యూ టీం, మెడికల్ టీం ఏర్పాటు చేయాలని అన్నారు. మైక్ సెట్ లతో వరదపై అనౌన్స్ మెంట్ చేయడం, డ్రోన్స్ ద్వారా పరిశీలన, సహాయక చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టేవిధంగా మాక్ డ్రిల్ ఉండాలని అన్నారు. విపత్తుల సమయంలో స్విమ్మర్స్ వినియోగం, వ ృద్ధులను, దివ్యాంగులను వాలంటీర్ల సహాయంతో తరలిస్తున్నట్లు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. మాక్ ఎక్సర్ సైజ్ లో భాగంగా 40 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, కొంత మంది ఎత్తైన బిల్డింగ్ లకు తరలింపు, మరికొంత మందిని పునరావాస కేంద్రం రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసి, అక్కడ ప్రజలకు ఆహారం, త్రాగునీరు, లాకర్స్, టాయిలెట్స్ వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. పశువుల తరలింపు గల అవకాశాలు పరిశీలించాలని అన్నారు. విపత్తుల సందరరేగా కమ్యూనికేషన్, సెల్ ఫోన్ సిగ్నల్ కట్ అవుతుందని, ప్రత్యామ్నాయ వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు మాక్ ఎక్సర్ సైజ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. మాకు ఎక్సర్సైజ్ నిర్వహించడం వల్ల విపత్తులను ఎదుర్కొనే విషయంలో ఏ మేరకు సన్నద్ధత కలిగి ఉన్నామని విషయం వెల్లడి అవుతుందని, ఎక్కడైనా లోటు పాట్లు ఉంటే వాటిని సరి చేసుకునేందుకు అవకాశం కలుగుతుందని, దీనిని ద ృష్టిలో పెట్టుకుని సంబంధిత శాఖ అధికారులు అందరూ సమర్థవంతంగా పనిచేసి మాక్ ఎక్సర్సైజ్ ను పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్ కుమార్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. డి. రామారావు, జిల్లా నీటిపారుదల అధికారి వెంకట్రాం, పోలీసు, వైద్య, ఆరోగ్య, పశు సంవర్థక శాఖ, విద్యుత్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్, డి.సి.ఎస్.ఓ, పి.డబ్ల్యు.డి., రవాణా, ఎస్డిఆర్ఎఫ్., రెవెన్యూ, డి.ఆర్.డి.ఓ., మునిసిపల్ శాఖలకు సంబంధించిన అధికారులు, మునిసిపల్ కమీషనర్, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్, వరంగల్ నగరాల్లో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఆరుగురు అరెస్టు..?



**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** కొత్త సంవత్సరం వస్తున్న నేపథ్యంలో తనిఖీలు చేపట్టిన పోలీసులు: 330 గ్రాముల గంజాయి, 3 గ్రాముల కొకైన్, 11.5 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం. వరంగల్, మియాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆరుగురి అరెస్టు. హైదరాబాద్ నగరంలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఆరుగురిని ఈగల్ టీమ్ పోలీసులు అరెస్టు చేశారు. నగరంలో ప్రతి సంవత్సరం కొత్త సంవత్సర వేడుకల సమయంలో పెద్ద ఎత్తున డ్రగ్స్ పట్టుబడుతుండటం ఆనవాయితీగా వస్తోంది. మత్తు పదార్థాల వ్యాపారంలో 80 నుంచి 90 శాతం డిసెంబర్ జనవరి మధ్య జరుగుతుందని అంచనా. ఈ నేపథ్యంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. రాష్ట్రంలో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఆరుగురు డ్రగ్ పెడ్లర్లను అరెస్టు చేసిన పోలీసులు, వారి నుంచి 330 గ్రాముల గంజాయి, 3 గ్రాముల కొకైన్, 11.5 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ జిల్లాలో ముగ్గురు గంజాయి సరఫరాదారులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 80 గ్రాములు, మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 250 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య గంజాయిని సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు.

# రంగారెడ్డి జిల్లా పురగిరి క్షత్రియ పెరికకుల సంఘం అధ్వర్యంలో నిర్వహించిన కుల సమగ్ర డిజిటల్ సర్వే కార్యక్రమం







**అక్షరవిజేత సికింద్రాబాద్ :** పురగిరి క్షత్రియ పెరికకుల సంఘం రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో కుల సమగ్ర డిజిటల్ సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొంగరి మనోహర్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు దాసరి జయప్రకాష్ మరియు రాష్ట్ర మహిళా విభాగం ఆర్గనైజింగ్ సెక్రెటరీ గోపతి వెంకటలక్ష్మీ పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు(%=ఎ%) మాట్లాడుతూ రాష్ట్ర సంఘం చేపట్టిన కుల సమగ్ర డిజిటల్ సర్వేలో రంగారెడ్డి జిల్లాలోని కుల బంధువులు అందరూ పాల్గొని దిగ్విజయం చేయాలని కోరారు. ఇది చాలా ఉపయోగకరమైనదిగా భావించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొంగరి మనోహర్ మాట్లాడుతూ... కోకపేట భవన నిర్మాణానికి పెద్ద ఎత్తున విరాళాలు ఇచ్చి సహకరించాలని కోరారు. రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు దాసరి జయప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు యువజన విభాగ కమిటీలను నియమిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర మహిళా విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపతి వెంకటలక్ష్మి మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లాలోని ఎల్బీనగర్ ఏరియాలో నిర్మించ తలపెట్టిన గర్ల్స్ హాస్టల్ ను వెంటనే పూర్తిచేసి మహిళలకు సౌకర్యం వంతంగా తీర్చిదిద్దాలని కోరారు. అదేవిధంగా కుల సంఘానికి ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర సంఘాన్ని కోరారు. గ్రేటర్ హైదరాబాద్ అసోషియేట్ అధ్యక్షులు రామినేని భూలోకరావు మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులను అభినందించారు.రంగారెడ్డి జిల్లా ముఖ్య సలహాదారులు గజవెల్లి రమేష్ మాట్లాడుతూ.. జిల్లా ముఖచిత్రాన్ని తయారు చేసుకొని జిల్లాలోని కుల సోదరులు ఉన్న ప్రాంతాలలో నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీలను నియమించాలని, జిల్లాలోని ప్రతి కుల బంధువుకు సభ్యత్వం ఇచ్చి కుల సంఘంలో భాగస్వామ్యం చేయాలని కోరారు. రంగారెడ్డి జిల్లా కమిటీ లోకి మునగనూరు తొర్రూరు ప్రాంతాల నుండి వివిధ హోదాలలో నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇండ్ల వాసుదేవరావు, అసోసియేట్ అధ్యక్షులు బాల్తు శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు గజవెల్లి రమేష్, కోశాధికారి బెక్కం వెంకట్, అధికారప్రతినిధి గోపతి రవికుమార్, ప్రచార కార్యదర్శి మేకల మహేష్, గ్రేటర్ హైదరాబాద్ అసోసియేట్ అధ్యక్షులు రామినేని భూలోకరావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు యగ్గడి జయరాజు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# నూతనంగా ఎనికైనా సర్పంచ్ వాడ్ సభ్యులకు ఘనంగా సన్మానించిన గ్రామస్తులు





**అక్షర విజేత బజార్ హత్నూర్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని మోర్కండి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులకు ఘనంగా గ్రామస్తులు సన్మానించారు. సర్పంచ్ మాట్లాడుతూ, మోర్కండి నుంచి ఆదిలాబాద్ రోడ్డు మరియు బిడ్జి, డ్రైనేజీ, నీటి సమస్యలు, బోరు, సిసి రోడ్లు, గ్రామ అభివృద్ధి, విద్య, వైద్యం, తదితర సమస్యల పై ఎల్లకాలం ఉంటానని, నడుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తొడసం నాందేవ్, ఉప సర్పంచ్ కానిండే సుదర్శన్, వార్డ్ సభ్యులు తొడసం దాము బాయి, ఆడే యశోద బాయి, మునేశ్వర్ శ్యామ్ రావ్, కోవా భారతి, అనక లక్ష్మణ్, పెద్దకి లక్ష్మి, మాజీ సర్పంచ్ తొడసం అనిత, ఇస్తారి, నక్క రాందాస్ స్థానిక కళ్ళేపెల్లి మల్లేష్, ప్రభు, జగదీశ్వర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# రామడుగు మండలంలో హత్య కేసు ఐదుగురు నిందితుల అరెస్ట్.?



**అక్షర విజేత, కరీంనగర్ ప్రతినిధి:** రామడుగు మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గాడె అంజయ్య అనుమానాస్పద మృతి కేసును పోలీసులు ఛేదించారు. అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడనే కారణంతో తండ్రి, భార్యే సుపారీ ఇచ్చి అంజయ్యను హత్య చేయించినట్లు విచారణలో తేలింది. ఈ దారుణానికి పాల్పడిన ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

**ఘటన వివరాలు:**

పోలీసుల కథనం ప్రకారం.. లక్ష్మీపూర్ నివాసి గాడె లచ్చయ్య తన కోడలు శిరీషతో అక్రమ సంబంధం కలిగి ఉన్నాడు. 2017లో ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లిన అంజయ్య, 2019లో తిరిగి వచ్చిన తర్వాత తండ్రి, భార్యల మధ్య ఉన్న సంబంధాన్ని చూసి వారిని మందలించాడు. దీంతో తమ సాన్నిహిత్యానికి అడ్డుగా ఉన్న అంజయ్యను వదిలించుకోవాలని తండ్రి, భార్య పథకం వేశారు.

**రూ. 3 లక్షల సుపారీ:**

నేరుగా చంపితే అనుమానం వస్తుందని భావించిన లచ్చయ్య, అదే గ్రామానికి చెందిన కొలిపాక రవి సహాయంతో సుపారీ గ్యాంగ్‌ను సంప్రదించారు. రవి తన బంధువైన ఉప్పరపల్లి కోటేశ్వర్, అతని స్నేహితుడు మహమ్మద్ అబ్రార్‌లకు అంజయ్యను చంపేందుకు రూ. 3 లక్షల ఒప్పందం కుదుర్చుకున్నారు. అంజయ్యతో స్నేహం పెంచుకున్న కోటేశ్వర్, అబ్రార్‌లు గత కొన్ని రోజులుగా అతనితో కలిసి మద్యం సేవించేవారు.

**పథకం ప్రకారం హత్య:**

ఈ నెల 2వ మద్యం తాగుదామని అంజయ్యను ఊరి చివర కెనాల్ సమీపంలోకి పిలిచారు. అక్కడ అతనికి అతిగా మద్యం తాగించి, మత్తులోకి జారుకున్న తర్వాత కోటేశ్వర్ గొంతు నులమగా, అబ్రార్ చేతులు పట్టుకుని అంజయ్యను హతమార్చారు. నిందితుడు రవి దగ్గరుండి ఈ విషయాన్ని లచ్చయ్యకు చేరవేశాడు. సాక్ష్యాలను మరుగుపరచడానికి చీకటి పడిన తర్వాత మృతదేహాన్ని డి-8 కెనాల్‌లో తోసేశారు.

**పోలీసుల దర్యాప్తు:**

5-12-2025న కాలువలో శవం దొరకడంతో, ప్రమాదవశాత్తు పడి చనిపోయాడని నమ్మించేందుకు నిందితులు ప్రయత్నించారు. అయితే, పోలీసుల లోతైన విచారణలో లచ్చయ్య, శిరీషల ప్రవర్తనపై అనుమానం రావడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు నిజం బయటపడింది.

**అరెస్టయిన నిందితులు:** గాడె లచ్చయ్య మృతుడి తండ్రి, గాడె శిరీష మృతుడి భార్య, ఉప్పరపల్లి కోటేశ్వర్ సుపారీ హంతకుడు, మహమ్మద్ అబ్రార్ సుపారీ హంతకుడు, కొలిపాక రవి మధ్యవర్తి.

**స్వాధీనం చేసుకున్న వస్తువులు:**

నేరానికి ఉపయోగించిన ఫోన్లు మరియు బైక్ TS02L1367,నిందితుల వద్ద నుండి సుమారు రూ. 40,000 నగదు మిగతా మొత్తం రికవరీ చేయాల్సి ఉంది. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీస్ అధికారులను ఉన్నతాధికారులు అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ధర్మపురి గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్.**





**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బజార్ హత్నూర్ మండలంలోని ధర్మపురి గ్రామ నూతన సర్పంచ్ అర్క యాదవ్ రావు, కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్, ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ధర్మపురి గ్రామ పంచాయతీని అన్నివిధాలుగా అభివృద్ధి చేసుకుందామని, ఆడే గజేందర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తూర్కవడగంలో ఘోర అగ్నిప్రమాదం

**పత్తిని తరలిస్తుండగా.. అకస్మాత్తుగా మంటలు**

**3 వేల క్వింటాళ్ల పత్తి దగ్ధం.. రూ.4 కోట్ల వరకు ఆస్తి నష్టం**





**అక్షర విజేత, కంగ్టి:** సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధి లోని తూర్కవడగం గ్రామంలో ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామంలోని శ్రీమహర్షి కోటెక్స్ ఫ్యాక్టరీ ( పత్తి కొనుగోళ్లు, జిన్నింగ్ %ఒ% (స్పిన్నింగ్ కేంద్రం) ప్రాంగణంలో మినీ ట్రాక్టర్ ద్వారా ఐచాక తెల్లవా రుజాము న పత్తి తరలిస్తున్న సమయంలో ట్రా క్టర్ లో అకస్మాత్తుగా మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ట్రాక్టర్లో ఉన్న పత్తికి మంటలు అంటుకోవడంతో క్షణాల్లోనే మంటలు చుట్టుపక్కల ఉన్న పత్తి నిల్వలకు వ్యాపించి భారీ అగ్ని ప్రమాదానికి దారి తీసింది. సమాచా రం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది మూడు ఫైర్ ఇంజిన్లతో ఘటనా స్థలానికి చేరుకుని 4 గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. మంటలు జిన్నింగ్ యూనిట్ మొత్తం వ్యాపించకుండా సకాలంలో చర్యలు చేపట్టారు. ఈ ఘటన పై సమాచారం అందుకున్న నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి, ఎస్ఐ దుర్గ రెడ్డి ఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. అగ్ని ప్రమాదం ఎలా సంభవించిందనే అంశంపై ఫ్యాక్టరీ నిర్వాహకులు, సిబ్బందిని విచారించారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు 3 వేల క్వింటాళ్ల పత్తి నిల్వలు, జిన్నింగ్ యంత్ర సామగ్రి పూర్తిగా దగ్ధమై సుమారు. రూ.4 కోట్ల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. ప్రమాదం జరిగిన సమయం లో ఫ్యాక్టరీలో కార్మికులు ఎవ్వరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరగలేదని అధికారులు స్పష్టం చేశారు. అగ్ని ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# ప్రమాణ స్వీకారానికి ముస్తాబైన గ్రామపంచాయతీలు

**నేడు గ్రామ పంచాయతీలకు కొత్త సర్పంచులు, వార్డ్ సభ్యులు**




**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :** వనపర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో గ్రామపంచాయతీలు సర్పంచ్ ప్రమాణ స్వీకారానికి ముస్తాబు అయినవని చెప్పవచ్చు వివరాల్లోకి వెళితే గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజల తీర్పుతో విజయం సాధించిన నూతన సర్పంచులు, వార్డ్ సభ్యులు నేడు జరిగే ప్రమాణ స్వీకారానికి సిద్ధమవుతున్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీలలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ప్రమాణస్వీకార కార్యక్రమాలపై దృష్టి సారించారు. సంబంధిత గ్రామపంచాయతీ కార్యాలయాలు, శుభ్రత పనులు చేపట్టారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు బాధ్యతలు స్వీకరించేలా అవసరమైన వసతులు, ధృవపత్రాలు పరిశీలన పూర్తి చేస్తున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు స్థానిక నాయకులు అలాగే గ్రామస్తులు హాజరు అయ్యే అవకాశం ఉండడంతో, గ్రామాలలో ఉత్సాహభరిత వాతావరణం నెలగొంది. అదేవిధంగా గ్రామస్తులు కూడా నూతన సర్పంచులు, వార్డు సభ్యులపై ఆశలు పెట్టుకున్నారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన పనులను వేగవంతం చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుగ్గా పనిచేయాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా ప్రమాణ స్వీకారం అనంతరం గ్రామపంచాయతీ పాలన అధికారికంగా ప్రారంభం కానుంది.

# కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం బిజెపి మాత్రమే

**తమ స్వంత గ్రామంలో సర్పంచ్ నీ గెలిపించుకోని అసమర్థ నాయకుడు మాజీ ఎమ్మెల్యే**

**మెతుకు ఆనంద్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి వెంటనే రాజీనామా చేయాలి**

**బిజెపి పార్టీ అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం బిజెపి పార్టీ మాత్రమేనని బిజెపి పార్టీ అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు అన్నారు. ఆదివారం చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి పార్టీ నాయకులతో కలిసి జిల్లా వ్యాప్తంగా గెలిచిన బిజెపి పార్టీ సర్పంచులకు, ఉప సర్పంచులకు, వార్డు మెంబర్లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వడ్ల నందు మీడియాతో మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా గెలిచిన సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తమ స్వంత గ్రామమైన కెరెల్లిలో ఒక్క వార్డ్ మెంబర్ ను గెలిపించుకోలేని అసమర్థ నాయకుడని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ జిల్లా అధ్యక్ష పదవికి పనికిరాడని, వెంటనే జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, వికారాబాద్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే ఆనంద్ వికారాబాద్ లో విలేకరుల సమావేశం నిర్వహించకుండా తెలంగాణ భవన్ లో పెట్టటడం సరి కాదని ఆయన అన్నారు. కార్యకర్తలకు భరోసా ఇవ్వని పరిస్థితిలో మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఉన్నారని అన్నారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా బిజెపి పార్టీ 22 మంది సర్పంచులను గెలిపించుకుందని, 30 కి పైగా ఉప సర్పంచులను, 60 కి పైగా వార్డు మెంబర్లు గెలిచారని అన్నారు. వచ్చే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ కలాన్ సర్పంచ్ వడ్డే మాధవి యాదయ్య, మాజీ సర్పంచ్ టీ పరమేష్, బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 28, 29తేదీలలో జరిగే రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయండి

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు 28, 29వ తేదీలలో జనగామ పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి ఏ రాములు తెలిపారు. ఈ సందర్భంగా వికారాబాద్ పట్టణంలో రాష్ట్ర విద్యా సదస్సు వాల్ పోస్టర్ ను మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్, ఆర్టిఏ నెంబర్ ఎర్రవల్లి జాఫర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తుందని ప్రభుత్వ విద్యారంగా బలోపేతం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థకు పెద్దపీట వేసిందని తెలంగాణ ప్రభుత్వ విద్య దేశానికే దిక్సూచిగా ఉండే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆర్టిఏ నెంబర్ ఎర్రవల్లి జాఫర్ మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సంస్థల్లో ప్రభుత్వ విద్యా రంగంపై విస్తృత చర్చ జరపాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ డిసెంబర్ 28 29 తేదీల్లో జరిగే విద్య సదస్సుకు జిల్లా నుండి ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ అక్కునూరు మురళి, మాజీ ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ నాగేశ్వర్ రైట్ టు ఇనార్మేషన్ యాక్ట్ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్చార్యులు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీతక్క కొండా సురేఖ మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ప్రజా ప్రతినిధులు విద్యాభిమానులు పాల్గొంటారని తెలిపారు ఈ



కార్యక్రమంలో జిల్లా కోశాధికారి మొయిజ్ ఖాన్ జిల్లా కార్యదర్శులు బాబురావు పవన్ కుమార్ వికారాబాద్, నవాబుపేట్ బంటారం, పెద్దములు, దారుర్, రవీందర్ ,వినోద్ రాములు, వెంకటేష్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు తీగలకుంటపల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణం శ్రీకారం చేయనున్న

**మ్యాకల స్వర?లత, సురేందర్ రెడ్డి**

**అక్షర విజేత, కోహెడ ప్రతినిధి:** తీగలకుంటపల్లి గ్రామ అభివృద్ధి పారదర్శక పాలన ప్రజల సమస్యల పరిష్కారం చేస్తానని సర్పంచ్ అన్నారు. ఆశయాలను అస్త్రాలుగా చేసుకుని ప్రజల ముందుకి వచ్చి సర్పంచ్ గా విజయం సాధించిన మ్యాకల స్వర?లత, సురేందర్ రెడ్డి సర్పంచ్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో చరిత్ర సృష్టించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన రోజు నుంచే గ్రామం మొత్తం ప్రజాస్వామ్య ఉత్సాహంతో మార్మోగింది. ఓటర్లలో కనిపించిన చైతన్యం, ప్రజలలో కనిపించిన మార్పు అభివృద్ధిపై ఉన్న నమ్మకం. సర్పంచిగా విజయం సాధించారు. సాధారణ ఎన్నికల విజయం కాకుండా ప్రజల తీర్పుతో వచ్చిన అభివృద్ధి ఉద్యమంగా నిలిపాయి. ఎన్నికల ప్రచారం మొదలైన రోజునుంచే మారుమూల వీధుల నుంచి గ్రామ ప్రజల దృష్టిలో నిలిచేలా సర్పంచ్ అభ్యర్థి మ్యాకల స్వర?లత, సురేందర్ రెడ్డి తన విధానాలను స్పష్టంగా వివరించారు. ప్రతి ఇంటికి నీరు, ప్రతి వీధికి వెలుగు, ప్రతి రైతుకు రక్షణ అనే నినాదంతో ప్రజల గుండెల్లో చోటు సంపాదించారు. ముఖ్యంగా చెరువు సుందరీ కరణ, నీటి సమస్య పరిష్కారం బోర్లు, రిపేర్ మరియు కొత్త బోర్లు వేయడం. ప్రమాదకర సీసీ రోడ్లు మరమ్మత్తు చేయడం కొత్త రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పరిశుభ్రత, యువత కోసం ప్రత్యేక అభివృద్ధి ఎన్నికల ప్రచారంలో మొదటి రోజు నుంచే సర్పంచ్ అభ్యర్థి ఒక్క ఇల్లును కూడా వదలకుండా, ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. వృద్ధులు కూర్చునే చెట్టు నీడలో ప్రజలు ఉన్న ప్రతిచోటా చేరి వారి సమస్యలు విని, వాటికి దీరెకాలిక పరిష్కారాలు చూపే మార్గాలను వివరించారు. గ్రామంలో నిలిచిపోయిన తాగునీటి సమస్య ప్రజలు ఎదుర్కొంటున్న అతిపెద్ద కష్టాలలో ఒకటి. బోర్లు ఎండిపోవడం, పాత పైపులైన్లు లీక్ అవడం, వేసవికాలంలో నీటి కొరత తీవ్రమవడం వంటి అంశాలలు ఈ పరిస్థితులను మార్చాలని సర్పంచ్ మ్యాకల స్వర?లత, సురేందర్ రెడ్డి ఇచ్చిన హామీ గ్రామ ప్రజలలో నమ్మకం కలిగించింది. నీటి



కోసం ఎవరు గ్రామంలో ఇబ్బంది పడకుండా గ్రామానికి శాశ్వత తాగునీరు తెస్తాం. అనే మాట ప్రజల్లో నమ్మకం కలిగించింది. గ్రామ అభివృద్ధిలో అత్యంత కీలకమైన సమస్యలను నమోదు చేసుకునే డిజిటల్ సిస్టమ్, ప్రతి సమస్య పరిష్కారానికి సమయం కేటాయింపు, గ్రామంలో పారదర్శక పాలన కొనసాగేందుకు తీసుకునే చర్యలు ప్రజలలో విశ్వాసాన్ని పెంచాయి. ప్రచారం సమయంలో కొన్ని సమస్యలను నమోదు చేసి వాటిని అధికారులకు చేరవేయడం ప్రజలను ఆకట్టుకుంది. తీగలకుంటపల్లి గ్రామంలో సీసీ రోడ్ల సమస్య కూడా పరిష్కారం చేస్తానని అన్నారు. కొన్ని వాడల్లో సిసి రోడ్లు గుంతలతో ఉన్న రోడ్లు బాగు చేస్తానని అన్నారు. సర్పంచ్ మ్యాకల స్వర?లత, సురేందర్ రెడ్డి మాట్లాడుతూ. ముఖ్యంగా రోడ్లను పూర్తిగా రిపేర్ చేసి, గ్రామంలో కొత్త సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతానని ప్రకటించారు. ఈ హామీ యువతతో పాటు గ్రామ ప్రజల్లో విశ్వాసం పెంచింది. ఎన్నికల రోజు ఉదయం నుంచే గ్రామంలో పండుగ వాతావరణం లా మారింది. మహిళలు, వృద్ధులు, యువత పెద్ద సంఖ్యలో ఓటు వేయడానికి ముందుకు వచ్చారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించు కోవడం ద్వారా గ్రామ భవిష్యత్తు తమ చేతుల్లోనే ఉందని నిరూపించారు. ఎన్నికల అధికారులు కూడా ఓటింగ్ అరుదుగా జరుగుతుందని చెప్పారు. సాయంత్రం లెక్కింపు ప్రారంభమైన వెంటనే ఆధిక్యం సాధించడం మ్యాకల స్వర?లత, సురేందర్ రెడ్డి సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలవడం. బలం ఏ స్థాయిలో ఉందో స్పష్టమైంది. చివరకి భారీ మెజారిటీతో సర్పంచ్ పదవి కైవసం కావడం మరియు వార్డ్ మెంబర్లు గెలవడం. గ్రామాన్ని సంబరాల్లో ముంచేసింది. సర్పంచ్గా మ్యాకల స్వర?లత, సురేందర్ రెడ్డి గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.ఈ విజయం నా విజయం కాదు..ఇది మన తీగలకుంటపల్లి ప్రజల విజయం. మీ ఓట్లతో ఇచ్చిన తీర్పు మీ విశ్వాసం ఎంత గొప్పదో ప్రపంచానికి చూపించింది. నేను గ్రామ ప్రజల పని చేయడానికి సిద్ధంగా ఉన్నాను మీరు నాతో నిలబడండి మన గ్రామం మొత్తం మార్చేద్దాం అని సర్పంచ్ మ్యాకల స్వర?లత, సురేందర్ రెడ్డి అన్నారు. నేడు ప్రమాణ స్వీకారానికి వార్డు మెంబర్లు, గ్రామస్తులందరూ గ్రామపంచాయతీకి రావాలని విజ్ఞప్తి చేశారు.

# వరాలు కురిపించే వరి పరిశోధన.!

**డీజే ఎఫ్ (డబ్ల్యూ) నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి హనుమంతు**

**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** అన్నం పరబ్రహ్మ స్వరూపం అని మన పెద్ద వాళ్లు ఎందుకన్నారో ఒక పూట అన్నం లేకుండా ఉంటే మనకు తెలిసి వస్తుంది. అన్నం అంటే ఈ ప్రపంచంలో సగం జనాభాకు వరి అన్నమే. గోదుమ, జొన్న, సజ్జల కన్నా వరిమీద ఆధారపడే వారి సంఖ్య ఎక్కువ. కాని భూగోళం మీద పెరిగిపోతున్న జనాభాకంతటికీ తిండి పెట్టేంత భూమిగానీ, నీరుగాని లేదు. అందువల్ల ఉన్న పరిమితమైన నీటినీ, నేలనూ ఉపయోగించుకుని జనాభాకంతటికీ తిండిపెట్టేంత పండించడం ఎలా? ఇప్పుడున్న జనాభాకే కాదు, భవిష్యత్తులో పెరిగే జనాభాకు కూడా ఆహారం అందించేంతగా తృణధాన్యాల ఉత్పత్తి ముఖ్యంగా వరి ఉత్పత్తి చేయడం ఎలా అనేది నేడు ప్రపంచ శాస్త్ర వేత్తల ముందున్న పెద్ద సవాలు. వరి విషయంలో ప్రపంచ మంతా, ముఖ్యంగా బియ్యాన్ని ప్రధాన ఆహారంగా స్వీకరించే ఆసియా ఖండ దేశాల్లో పెద్ద ఎత్తున శ్రద్ద పెట్టడానికి కారణం వరి పంటకు ఉన్న కొన్ని లక్షణాలే. ప్రపంచ వరిపంటలో 90 శాతం ఆసియా ఖండంలో పండుతుంది, వినియోగం అవుతుంది. ఈ ఖండంలోని 25 కోట్ల సన్న, చిన్న కారు రైతుకుటుంబాలకు వరి జీవనాధారంగా ఉంది. నగం మంది రైతులు పండించిన వరిపంటనంతా తమ అవసరాలకే వినియోగించుకుంటు న్నారు. వారు మార్కెట్లో అమ్మేంత పంట ఉండదు. ఆసియా ఖండంలో కోట్లాది మంది ప్రజలు కేవలం వరి అన్నం తిని బ్రతుకుతున్నారు. వీరి ఆదాయంలో సగం నుండి ముడొంతులు బియ్యం కొనుక్కోడానికి మాత్రమే సరిపోతోంది. రైతులు 1965 నుండి ఏటా 2.5 శాతం వరి ధాన్యాన్ని అదనంగా పండిస్తున్నారు. ప్రతి ఏటా పెరుగుతున్న 60 కోట్ల జనాభాకు ఇది సరిపోతోంది. ఆ విధంగా జనాభా పెరుగుదల, వరి దిగుబడి పెరుగుదల సమాన స్థాయిలో పెరుగుతోంది. ఈ సమతుల్యత ఏ మాత్రం దెబ్బతిన్నా ఆహార భద్రతకు ప్రమాదం ముంచుకొస్తుంది. కాని ప్రపంచీకరణ యుగంలో ప్రపంచ వాణిజ్య సంస్థ డబ్ల్యుటివో, ఇతర అంతర్జాతీయ సంస్థలూ వాణిజ్య పంటలను ప్రోత్సహించడం, మరోవైపు ఇళ్లు, పరిశ్రమల నిర్మాణం ఇతర అవసరాల కోసం సారవంతమైన వ్యవసాయ భూమిని మళ్లించడం వల్ల ఆహార భద్రతకు ప్రమాదం ముంచుకొస్తోంది. ఈ రోజు మన దేశంలోనూ, మన రాష్ట్రంలోనూ ఆహార పంటలు తగ్గిపోయి దిగుమతులపై ఆధారపడాల్సి వస్తోంది. ఈ సమస్యలన్నిటికీ పరిష్కారం సామాజిక, ఆర్థిక రంగంలో ఉన్నప్పటికీ శాస్త్ర పరిశోధనలు కూడా ఈ సమస్యను అదిగమించేందుకు మంచి సాధనాలే. ఈ దిశగా ఇటీవలి కాలంలో రెండు ముఖ్యమైన పరిణామాలు ఆశావహమైన భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నాయి. మొదటిది, హైబ్రిడ్ వరిపై జరుగుతున్న పరిశోధనలు, రెండవది, జన్యుశాస్త్రంలో జరుగుతున్న పరిశోధనలు. హైబ్రిడ్ వరి పరిశోధనల్లో చైనా, వియత్నాం, ఇండోనీషియా, భారత దేశాలు చేస్తున్న కృషి ఇప్పటికిప్పుడు ఆసియా వాసులందరికీ నాలుగు వేళ్లు నోటిలోకి వెళ్లడానికి తోడ్పడుతోంది. చైనాలో మొత్తం వరిసేద్యం చేసే భూమిలోని సగం భూమిలో హైబ్రిడ్ వరి సాగుచేస్తున్నారు. మొత్తం వరి దిగుబడిలో 57 శాతం పొట్టి మొక్కలు, అధిక దిగుబడి గల హైబ్రిడ్ వరినుండే



వస్తోంది. మమూలు వరి ఎకరాకు సగటున 29 బస్తాల దిగుబడినిస్తోంటే, హైబ్రిడ్ వరి 37 బస్తాలు ఇస్తోంది. 2000 సంవత్సరం నాటికి చైనా ఆహార ధాన్యాల ఉత్పత్తి 40 కోట్ల టన్నులకు చేరుకున్నదంటే ఇందులో హైబ్రిడ్ వరిపై ఆ దేశ శాస్త్రవేత్తలు జరిపిన పరిశోన పాత్ర గణనీయంగా ఉంది. మన దేశంలోని సాగుకు లాయకైన భూమిలో సగం భూమి మాత్రమే ఉన్న చైనా ఆ భూమిలోనే మన కన్నా రెండున్నర రెట్లు ఎక్కువ ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేస్తోంది. 2001 నాటికి చైనాలో ఏ27.1 కోట్ల హెక్టారుల్లో హైబ్రిడ్ వరి పండిస్తుండగా, వియత్నాంలో 4.8 లక్షల హెక్టారుల్లోనూ, భారత్లో 2.0 లక్షల హెక్టారుల్లోనే పండిస్తున్నారు. ఈ విషయంలో మిగతా దేశాలతో పోలిస్తే చేనా చాలా ముందున్న విషయం బోధపడుతుంది. ఫిలిప్పీన్స్ ప్రభుత్వం కూడా హైబ్రిడ్ సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోడానికి బాగా కృషి చేస్తోంది. ఇక వరి ఉత్పత్తిలో రానున్న కాలంలో విప్లవాత్మక మార్పులు తెచ్చే అవకాశమున్నది జన్యు పరిశోనా రంగంలో. నిజానికి శాస్త్ర వేత్తలు మూడేళ్ల క్రితమే వరికి సంబంధించిన జన్యు చిత్ర పటం తయారు చేశారు. మొక్కల్లో 'అరాబిడోప్సిస్ థాలియానా' అనే ఒక కలుపు మొక్క యొక్క పూర్తి జన్యుపటం తయారుచేసిన తరువాత శాస్త్రవేత్తలు పూర్తి జన్యుపటం తయారుచేసింది వరి మొక్కలకు మాత్రమే. వృక్షశాస్త్ర రీత్యా వరి యొక్క శాస్త్రీయ నామం ఒరైజా సటైవా. దీనిలో రెండు ఉప జాతులున్నాయి. ఒకటి జపానికా, రెండోది ఇండికా. ఈ రెండు ఉపజాతులకు సంబంధించిన వరి కణాల్లోని క్రోమోజోముల్లో ఉన్న జన్యు చిత్రపటాన్ని శాస్త్రవేత్తలు రూపొందించారు. నిజానికి ఆధునిక జన్యుశాస్త్ర పరిశోధనల్లో వరి జన్యు చిత్ర పటం తయారుచేయడం ఒక చారిత్రాత్మక విజయం. ఎందుకంటే వరిలో ఉన్న సుమారు 50,000 జన్యువుల్లో అనేక జన్యువులు జొన్న, ఇతర తృణ ధ్యాన్యాల్లో కూడా ఉన్నాయి. ఇప్పటివరకు శాస్త్రవేత్తలు వరి కణాల్లోని జన్యువుల్లో 40 కోట్ల డిఎన్ఎ అక్షరాలు కోడ్స్, ఎలా అమర్చబడి ఉన్నాయో కనుక్కోగలిగారు. ఈ డిఎన్ఎ కోడ్ అమరికను గనుక తెలుసుకోగలిగితే వాటిని బట్టి వరికి గల ఒక్కో లక్షణాన్ని ఏఏ జన్యువులు నిర?యించుతున్నాయో తెలుసుకోగలుగుతారు. అప్పుడు ఆ లక్షణం గల జన్యువుల్లో మార్పులు చేయడం ద్వారా మనకు కావలసిన వరి వంగడాలను రూపొందించవచ్చు. ఉదాహరణకు ఒక వరి విత్తనుండి ఎన్ని గింజలు ఉత్పత్తి కావాలో నిర?యించే జన్యువు ఒకటి ఉంటుంది. సాధారణంగా ఒక కిలోగ్రాము వరి ఉత్పత్తికి 5000 లీటర్ల నీరు కావాల్సి ఉంటుంది. ఎంత నీరు కావాలో నిర?యించేది కూడా మళ్లీ ఒక జన్యువే. ఈ జన్యువును గుర్తించి దాని ధర్మాన్ని మార్చగలిగితే అప్పుడు తక్కువ నీటితో, లేక కనీసమైన నీటితో వరి ఉత్పత్తి చేయడం వీలవుతుంది. అంతే కాదు ఇటీవల జన్యుమార్పిడి పద్దతిలోనే ఎ-విటమిన్ అధికంగా ఉండే బంగారు వరి ని సృష్టించారు. భవిష్యత్తులో అధిక పోషకాలు గల, మంచి సువాసన, రుచి గల వరి కూడా ఉత్పత్తి చేయగలుగుతారు. ఇటువంటి జన్యుమార్పిడి పద్ధతులు అమలు చేయాలంటే ముందుగా జన్యు చిత్రపటంలోని జన్యువుల లక్షణాలు అంటే అవి ఏ లక్షణాలను నిర్దేశిస్తాయి అన్న విషయాన్ని కనిపెట్టాల్సి ఉంటుంది. ప్రస్తుతం జన్యు శాస్త్రవేత్తలు వరి జన్యువుల లక్షణాలు కనిపెట్టి రికార్డు చేసే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఇది పూర్తయితే అప్పుడు జన్యుమార్పిడి ద్వారా వరి ఉత్పత్తిని ఇబ్బిడి ముబ్బిడి చేయవచ్చు. అయితే జన్యుమార్పిడి విత్తనాలు హైబ్రిడ్ విత్తనాల వంటివి కావు. వీటి పట్ల ప్రజల్లో అనేక అనుమానాలున్నాయి. వీటివల్ల అనేక ప్రమాదాలున్నాయని శాస్త్రవేత్తలు సైతం హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అందుకే చాలా మంది నిపుణులు ఇప్పుడు సూచిస్తోందేమంటే, వరి పరిశోధనలు, ముఖ్యంగా జన్యు పరిశోధనలు ప్రభుత్వ రంగంలో జరగాలే గాని లాభాపేక్ష మినహా ప్రజల ఆరోగ్యం పట్టని ప్రయివేటు కార్పొరేట్ సంస్థల వద్ద జరగకూడదని చెబుతున్నారు. కొత్త శాస్త్ర పరిశోధన ఏదైనా, దాన్ని ఉపయోగించు కునేదాన్నిబట్టే దాని నష్టం, లాభం ఆధారపడి ఉంటుంది. వరి పరిశోధనలు కూడా అంతిమంగా ప్రజలందరికీ ఉమ్మడిగా మేలు చేయాలంటే అది ప్రభుత్వ పరిశోధనా శాలల్లోనే జరగాలి. ప్రయివేటు వ్యక్తుల చేతుల్లోకి ఈ పరిశోధన పోయిందంటే లాభాపేక్ష వారిని ఎంతకైనా తెగించేట్లు చేస్తుంది. ఆహారం, నీరు, గాలి ప్రయివేటుపరం కావడమంటే ప్రజల జీవించే హక్కు ప్రయివేటు పరమైనట్టే. డబ్బుపెట్టి కొనగలవారు జీవిస్తాడు. లేకుంటే మరణమే వానికి శరణ్యం అవుతుంది. ఇటువంటి పరిస్థితి రాకుండా చూద్దామా.. డిజె ఎఫ్ (డబ్ల్యు) నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# గోపాల్పేట బీసీ స్మశాన వాటికలో గుర్తుతెలియని మగశవం

**గోపాల్పేట్ మండల కేంద్రంలో ఘటన**



**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి :** వనపర్తి జిల్లా గోపాల్పేటలోని బిసి స్మశాన వాటికలో గుర్తుతెలియని మగశవం చనిపోయి ఉన్నాడని స్థానికులు పోలీసుల సమాచారం ఇచ్చారు. స్థానిక ఎస్ఐ నరేష్ కుమార్ గోపాల్పేట బీసీ స్మశాన వాటిక వచ్చి మృతదేహాన్ని పరిశీలిస్తూ హర్ట్ స్టోక్, లేదా పిడిస వచ్చి చనిపోయినట్లు, ముఖం మీద కుక్కలు కరిచినట్లు ఆనవాళ్ళు కనిపిస్తున్నాయి. వయసు 35 నుంచి 45 ఏళ్ల మధ్యలో ఉండొచ్చు. ఎవరైనా గుర్తుపడితే గోపాల్పేట పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వగలరని ఎస్సై నరేష్ కుమార్ తెలియజేశారు.

# ఇరిగేషన్ రోడ్డుతో పాటే పంచాయతీ రోడ్డు వేయాలి

**నాగపూర్ గ్రామస్తుల డిమాండ్**







**అక్షరవిజేత,?రేవల్లి :** గ్రామంలో ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న రోడ్డు పనుల విషయంలో నాగపూర్ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రేవల్లి బ్రిడ్జి నుండి నాగపూర్ బిగ్ బావి వరకు ఇరిగేషన్ రోడ్డు పనులు చేపడుతుండగా, వాటితో పాటే నాగపూర్ గ్రామ పంచాయతీ మీదుగా వెళ్లే ప్రధాన రహదారిని కూడా తక్షణమే నిర్మించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలోనే గ్రామ పంచాయతీ మీదుగా బిటి రోడ్డు నిర్మిస్తామని అధికారులు హామీ ఇచ్చారని, కానీ నేటికీ ఆ ఊసే లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. అధికారులు ఇచ్చిన మాట తప్పడం వల్ల ఏళ్ల తరబడి రవాణా ఇబ్బందులు పడుతున్నామని, వర్షాకాలంలో రోడ్డు బురదమయంగా మారి నరకం చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఇరిగేషన్ రోడ్డు పనులు జరుగుతున్న తరుణంలోనే, గ్రామ పంచాయతీ రోడ్డును కూడా నిర్మిస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి వెంటనే నిధులు మంజూరు చేసి, రోడ్డు పనులు ప్రారంభించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పుట్టపల్లి గ్రామ సర్పంచ్ కు ఘనంగా సన్మానం

**మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వై శ్రీనివాస్ రెడ్డి**



**అక్షర విజేత దేవరకద్ర : -** పుట్టపల్లి గ్రామ సర్పంచ్ చెన్న కేశవ్ యాదవ్ ను కౌకుంట్ల మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సత్కరించారు. దేవరకద్ర నియోజకవర్గంలోని కౌకుంట్ల మండల పరిధిలోని పుట్టపల్లి గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన చెన్నకేశవ యాదవ్ ను ఆదివారం కౌకుంట్ల మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్ చెన్నకేశవులును శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కౌకుంట్ల మండల మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, వార్డ్ మెంబర్ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వై శ్రీనివాస్ రెడ్డి, కొండన్న, ప్రసాద్, కృషా?రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు అన్ని రంగాలల్లో రాణించాలి ఎంపి

**ఈటల రాజేందర్**

**అక్షరవిజేత సికింద్రాబాద్ :** విద్యార్థులందరూ చదువుతో పాటు అన్ని రంగాలల్లో ఉండాలని మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం మారేడపల్లి షెనాయ్ గ్రాండ్ లో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్, క్యారమ్ బోర్డ్, చెస్ కాంపిటీషన్ లో గెలుపొందిన వారికి బహుమతుల అందజేత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్, డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్ తదితరులున్నారు



## షారోను మందిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలు




**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోనీ పరకాల మున్సిపాలిటీ ఒకటో వార్డు లో గల షారోను మందిరంలో స్థానిక సంఘ కాపరి పాస్టర్ ఒంటేరు. రజిత ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించినారు. స్థానిక మాజీ కౌన్సిలర్ మడికొండ. సంపత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కేకు కట్ చేసి స్వీట్స్ పంచినారు. క్రీస్తు జన్మదిన శుభములు శుభాకాంక్షలు తెలిపినారు. పేదలకు, వ ృద్ధులకు, వితంతువులకు చీరలు పంపిణీ చేసినారు. మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ.. లోక రక్షకుని జన్మదినం ప్రపంచమంతా పండుగ దినమని, క్రీస్తు పుట్టిన రోజు ఎంతో పుణ్య దినం అని, లోక రక్షకుని జన్మదినం పవిత్ర దినమని, ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ, దయ, కరుణ, ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు బి. లలిత ఆనందం , జాషువా, ఎం. జీవరత్నం, ప్రమోద్, లూకా, రేచల్ శ్రీకాంత్ , సంఘ సభ్యులు, స్త్రీలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ పేరు - గాంధీ బాట, గాంధీ ఆశయం కొనసాగించేది కాంగ్రెస్ మాత్రమే

### దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్




**అక్షర విజేత దేవరకద్ర : -** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపునిచ్చిన నిరసన కార్యక్రమాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, దేవరకద్ర ఎమ్మెల్యే మాజీ డీసీసీ అధ్యక్షులు జిఎంఆర్ మహబూబ్నగర్ ఎమ్మెల్యే యున్నం శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ ప్రధానంగా పాల్గొనీ మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలున్అనే మహాత్మా గాంధీ ఆశయంతో, మాజీ ప్రధాని డా, మన్మోహన్ సింగ్ నేత ృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఏ ద్వారా గ్రామీణ ప్రజలకు100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందనీ. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం గాంధీ పేరును తొలగించి, దాని స్థానంలో కొత్త పథకాన్ని తీసుకురావడానికి యోచిస్తుందని, ఈ నేపథ్యంలో దీనికి వ్యతిరేకంగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ క్రమంలో పాలమూరు పట్టణ కేంద్రంలోని అశోక్ టాకీస్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. రైతులు, గ్రామీణ కూలీలకు అత్యంత కీలకమైన ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలని, అలాగే గ్రామీణ అభివ ృద్ధికి ఎలాంటి అడ్డంకులు స ృష్టించవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా ఆర్థిక చేయూత ఫౌండేషన్



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చేబర్తి గ్రామంలో వారం రోజుల క్రితం సిలిండర్ పేలి పూర్తిగా ఇళ్లు కాలిపోయిన దేశమైన మల్లయ్య కుటుంబానికి ఆదివారం రోజున ఆర్థిక చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000రూ,,ల నగదు తో పాటు 50%ఎస్త్రం% సన్నబియ్యం మరియు 15రకాల నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్థిక చేయూత ఫౌండేషన్ సభ్యులు , పోయిల రమేశ్, తుడుం సుదర్శన్, దుబ్బాసి రమేశ్, వార్డ్ మెంబర్ పోయిల లావణ్య అంజనేయులు, నర్ర ప్రశాంత్ లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే




**అక్షర విజేత బెల్లంపల్లి :** జూబ్లీహిల్స్‌లోని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయంపై చర్చ జరిగింది. ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ సుమారు 85 శాతం సర్పంచ్ స్థానాలను గెలుచుకోవడంపై ముఖ్యమంత్రి సంత ృప్తి వ్యక్తం చేశారు. గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందడం అభినందనీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ ఫలితాలు కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. ఇదే విధంగా ప్రజా సమస్యలపై ముందుకు సాగాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివ ృద్ధి పనులే ఈ విజయానికి కారణమని తెలిపారు. ప్రజల మద్దతుకు క ృతజ్ఞతలు తెలుపుతూ, గెలిచిన సర్పంచులతో కలిసి గ్రామాల అభివ ృద్ధికి నిరంతరం పని చేస్తామని చెప్పారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శిగా దాగం మల్లేష్ ఎన్నిక



**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోని గంగారం విజ్ఞాన్ భవన్ లో, బెల్లంపల్లి నియోజకవర్గ కమిటీని ఎన్నుకోవడం జరిగింది, ఈ సమావేశా నికి ముఖ్య అతిథులుగా భారత కమ్యూనిస్టు పార్టీ కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకట్ స్వామి , రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూరి?మ విచ్చేసినారు పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి ఈ సమావేశానికి అధ్యక్షత వహించినారు మిట్టపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలక భూమిక పోషించిన మహాత్మా గాంధీ పేరును దేశ చరిత్ర నుండి తీసివేసే వంచక కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ భుజాన ఎత్తుకున్నదని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దేశ స్వాతంత్ర పోరాటంలో కనుచూపుకైనా కనబడని బిజెపి ఆర్ఎస్ఎస్ ఈరోజు దేశభక్తి కోసం మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని వారన్నారు, బొల్లం పూరి?మ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైనటువంటి కమిటీ నియోజకవర్గ సమస్యలపై సంఘటిత అసంఘటిత కార్మికులను ఏకం చేసి నియోజకవర్గంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని వారి కోరినారు, నియోజకవర్గ కార్యదర్శిగా ఎన్నికైనటువంటి దాగం మల్లేష్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శిగా తనను ఎన్నుకున్నందుకు రాష్ట్ర పార్టీ జిల్లా పార్టీ మరియు పట్టణ, మండల, ప్రజా సంఘాల, ట్రేడ్ యూనియన్ల, నాయకత్వానికి హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలియజేస్తూ నియోజకవర్గంలో ఉన్నటువంటి సమస్యలపై పోరాటాలు నిర్మిస్తూ పార్టీని పూర్వవైభంలో తెచ్చేందుకు శక్తివంచన లేకుండా క ృషి చేస్తానని రాబోయే ఎన్నికల్లో పార్టీ శ్రేణులు పోటీలో ఉంటారని పార్టీ కార్యకర్తలు దానికి సన్నద్ధం కావాలని వారన్నారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, బికెఎంయు జాతీయ సమితి సభ్యులు అక్కపెల్లి బాపు, తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్, వేమనపల్లి మండల కార్యదర్శి అందె పురుషోత్తం, జిల్లా సమితి సభ్యులు గుండ చంద్ర మాణిక్యం, డిఆర్ శ్రీధర్, మేకల రాజేశం, బొల్లం తిలక్ అంబేద్కర్, కొంకుల రాజేష్, శాలిగామ సంతోష్, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా అధ్యక్షులు బొల్లం సోనీ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జాడిపోశం, శాంతి గాని మైన్ ఫిట్ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్ సహాయ కార్యదర్శి మంతెన రమేష్, కాసిపేట మైన్ ఫిట్ కార్యదర్శి మినుగు లక్ష్మీనారాయణ, గిరిజన సమాఖ్య హనుమంతు, మండల సహాయ కార్యదర్శులు సర్వేశం ప్రహ్లాద్ పట్టణ మండలాల కార్యవర్గ సభ్యులు సమితి సభ్యులు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామాభివృద్ధిలో సర్పంచ్ లు కీలకం

### ఏకగ్రీవంగా ఎన్నికైన ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి కీ సన్మానం.

**అక్షర విజేత గజ్వేల్ :** గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, అలాంటి గ్రామాభివ ృద్ధిలో సర్పంచ్ లు కీలకం అని జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిని నర్సింహులు పిలుపునిచ్చారు. ఎర్రవల్లి సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి నీ సన్మానించి మాట్లాడుతూ ఆదర్శ గ్రామం ఎర్రవల్లి గ్రామ ప్రజల ఐక్యతతో, అభివ ృద్ధి లక్ష్యంతో ఏకగ్రీవంగా సమాజాసేవకులు కవిత రామ్మోహన్ రెడ్డిని సర్పంచ్ గా ఎన్నుకోవడం అభినందనీయం అని ఈ నిర?యం గ్రామ సమగ్రాభివ ృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టి పారదర్శక పరిపాలనతో గ్రామాభివ ృద్ధికి సేవ చేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, రహదారులు,తాగు నీరు, విద్యా, ఆరోగ్య రంగాల్లో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించేందుకు సర్పంచ్లు కీలక పాత్ర పోషించాలన్నారు. ముఖ్యంగా రేపటి భవిష్యత్తు అయిన బాలల హక్కులను పరిరక్షించేందుకు గ్రామ బాలల రక్షణ కమిటీ చైర్మన్ గా బాలల హక్కుల పరిరక్షణ,బాల్యవివాహాలు,బల కార్మికులు లేని సమాజం, అందరికీ విద్యా వంటి అన్ని రంగాలలో గ్రామందివ ృధి కార్యక్రమాలతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సభిత కరుణాకర్,వార్డు మెంబర్లు శ్రీను,నగేష్, కరుణేష్, మాస్టర్ స్వామి, సత్యం,శ్రీశైలం, నారని శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రజెండా ముద్దుబిడ్డ నూకల రంగారెడ్డి కి సిపిఐ నేతల నివాళులు



**అక్షర విజేత గరిడేపల్లి సూర్యపేట డిస్ట్రిక్ :** గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ సిపిఐ నాయకుడు నూకల రంగారెడ్డి వయోభారంతో ఇటీవల మ ృతి చెందగా, ఆదివారం ఆయన పార్థివ దేహానికి సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు గన్నా చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూకల రంగారెడ్డి ఎర్రజెండా ముద్దుబిడ్డగా జీవితాంతం కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితమయ్యారని పేర్కొన్నారు. గరిడేపల్లి మండల కేంద్రంలో రైతాంగ ఉద్యమాలు, వ్యవసాయ కార్మిక సంఘ పోరాటాల్లో ముందుండి నడిపించిన వ్యక్తిగా నూకల రంగారెడ్డి నిలిచారని వారు గుర్తు చేశారు. కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం అలుపెరగని క ృషి చేశారని, ముఖ్యంగా దొడ్డ నరసయ్య, దొడ్డ నారాయణరావు, పాల్వాయి రాం కోటేశ్వరరావుల నాయకత్వంలో హుజూర్నగర్ పాత తాలూకాలో జరిగిన అనేక ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. నేటి దేశ పరిస్థితుల్లో పెరుగుతున్న మతోన్మాద శక్తుల నుంచి దేశాన్ని కాపాడటమే నూకల రంగారెడ్డికి ఇచ్చే నిజమైన ఘన నివాళి అని నాయకులు అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం కమ్యూనిస్టులను అంతం చేస్తామంటూ బీరాలు పలుకుతున్నా, ప్రపంచంలోగానీ దేశంలోగానీ కమ్యూనిజాన్ని అంతం చేయడం ఎవరి తరం కాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోల వెంకటేశ్వర్లు, మండల సిపిఐ కార్యదర్శి కడియాల అప్పయ్య, మఠంపల్లి మండల కార్యదర్శి పున్నయ్య, సిపిఐ నాయకులు త్రిపురం సుధాకర్ రెడ్డి, ఎడవల్లి అంజన్ రెడ్డి, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## రాంజీ బిల్లును వెంటనే ఉపసంహరించాలి : సిపిఎం డిమాండ్



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండలం అప్పన్నపేటలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉపాధి హామీ చట్టాన్ని సవరించుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రాంజీ బిల్లును వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎస్.కే. యాకూబ్ మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం గ్రామీణ పేదల కోసం తీసుకువచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. ఈ చట్టంలో మార్పులు చేస్తే పేదలు, వ్యవసాయ కూలీలకు తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. కొత్త చట్టంలో యంత్రాలు, మెటీరియల్‌కు 90 శాతం ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా కార్మికుల ఉపాధి అవకాశాలు తగ్గిపోతాయని అన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిస్తూ, కొత్త జీవోలు తెచ్చి పేద ప్రజల్లో భయభ్రాంతులు కలిగిస్తున్నారని ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడం బీజేపీ%--%ఆర్ఎస్ఎస్ కుట్ర అని పేర్కొన్న యాకూబ్, దీనికి వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్కే నాగుల్ మీరా, కమలమ్మ, ఆలం వాసు, మల్లేశ్వరి, ఎస్కే ఆలీ, సింగం రాములు, జాన్వి, సమ్మక్క, గోపి, శైలజ, కాసింబి పావని, సైదాబీ, భాస్కర్, సారమ్మ, ఇమాంబి లక్ష్మమ్మ, బాబు, వలి తదితరులు పాల్గొన్నారు. వికసిత్ భారత్ పేరుతో తీసుకొచ్చిన ఈ పథకం పేద ప్రజలకు మరింత కష్టాలు తెస్తుందని నాయకులు హెచ్చరించారు.

## నేడు కోహెడ గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానం

### సర్పంచ్ బందెల సుజాత, బాలకిషన్




**అక్షర విజేత, కోహెడ ప్రతినిధి :** నేడు కోహెడ గ్రామ సర్పంచ్ గా బందెల సుజాత, బాలకిషన్ ప్రమాణ స్వీకారానికి వార్డు మెంబర్లు మరియు గ్రామ పెద్దలు గ్రామస్తులు, యువజన సంఘాలు మహిళా అక్క చెల్లెలు అంగన్వాడి ఆశా వర్కర్స్, విద్యా కమిటీ, గ్రామ సిబ్బందికి తెలియజేయునది. ఏమనగా నేను కోహెడ గ్రామ నూతన సర్పంచ్ గా బందెల సుజాత, బాలకిషన్ నేడు ప్రమాణ స్వీకారం చేస్తున్నాను. మీరు ఇచ్చిన ఈ అవకాశాన్ని మీ తమ్ముడిగా, మీ అన్నగా మీ బిడ్డగా, మీ కుటుంబ సభ్యునిగా, ఎల్లప్పుడు మీకు అందుబాటులో ఉంటాను, గ్రామ పెద్దల సలహాలు సూచనలు, స్వీకరిస్తూ మన కోహెడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా క ృషి చేస్తా, కనుక నేడు అధికారుల సమక్షంలో ప్రమాణ స్వీకారోత్సవం చేయబోతున్నాను, మీరందరూ గ్రామపంచాయతీ దగ్గరకు వచ్చేసి నన్ను ఆశీర్వదించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని. సర్పంచ్ బందెల సుజాత, బాలకిషన్ కోహెడ గ్రామస్తులను కోరారు.

## ఉప్పల్ భగాయత్ లో వైన్ షాప్ కు వ్యతిరేక ధర్నాలో భగ్గుమన్న మహిళలు, కాలనీవాసులు

### హెచ్ఎండీఏ లే అవుట్ వాతావరణాన్ని దెబ్బ తీసిన కాలనీ ప్రెసిడెంట్..

### కాలనీలో నివాసమే లేని వ్యక్తి అసోసియేషన్ కు ఎలా అధ్యక్షుడు అవుతాడు..




**అక్షర విజేత, ఉప్పల్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ పరిధిలోని ప్రశాంతంగా ఉన్న ఉప్పల్ భగాయత్ లోని హెచ్ఎండీఏ లే అవుట్ లో వైన్ షాప్ ఏర్పాటుతో కలుషితం అయిందని కాలనీ వాసులు, మహిళలు ఆరోపించారు.కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల మధుసూదన్ రెడ్డి కారణంగానే గతంలో లేని వైన్ షాప్ ను కొత్తగా ఏర్పాటు చేశారని ఆరోపించారు.కాలనీ లో వైన్ షాప్ ఏర్పాటు ను నిరసిస్తూ ఆదివారం కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో ధర్నా చేపట్టారు.కాలనీ లో ఇల్లు లేని మేకల మధుసూదన్ రెడ్డి కాలనీ అసోసియేషన్ కు ఎలా అధ్యక్షుడు అవుతాడని పలువురు ప్రశ్నించారు. ఆయనకు ఆయనే అధ్యక్షుడిగా ప్రకటించుకొని అనేక అక్రమాలకు, అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపించారు.వైన్ షాప్ ను వెంటనే ఎత్తేసి కాలనీ వాతావరణాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.

## ధర్మ వాహిని పరిషత్ ఆధ్వర్యంలో పాదయాత్ర

### పదరా పోదాం శ్రీశ్రీశ్రీ మన్నెంకొండ దేవస్థానం




**అక్షర విజేత దేవరకద్ర : -** ధర్మవాహిని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పదరపోదాం పాదయాత్రతో శ్రీశ్రీశ్రీ మన్యంకొండ దేవస్థానం ఆదివారం తెల్లవారుజామున దేవరకద్ర భజన మండలి బ ృందం శ్రీశ్రీశ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి భజన మండలి బృందం, దేవరకద్ర హిందూ బంధువులు, దైవ భక్తులు గోవింద నామస్మరణతో పదరా పోదాం మన్యంకొండ పేదల తిరుపతికొండ అనే నినాదంతో హిందూ బంధువులతో కలిసి శ్రీశ్రీశ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవాలయం నుండి మన్యంకొండ దేవాలయము వరకు పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న కాటం అశోక్ గౌడ్, టి చంద్రశేఖర్ గౌడ్, కమ్మరి ఆంజనేయులు, కటికల క ృష?, రాములు, ఆకలి మైబు, ఊట్కూరు రాములు, వెంకటయ్య, వీరాచారి, నరేష్ చారి, భూషన్న, పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భగా ప్రజలందరికీ సుఖశాంతులు ప్రసాదించాలని మనసారా శ్రీశ్రీశ్రీ మన్నెంకొండ వెంకటేశ్వర స్వామి వారిని ప్రార్థించరు. ఈ పాదయాత్రలో హిందూ వాహిని,బజరంగ్ దళ్ సభ్యులతో పాటు ఇతర హిందూ సంఘాల ప్రతినిధులు, సంఘాల పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అక్షర విజేత...చింతలపాలెం :** చింతలపాలెం మండల కేంద్రంలో ఏపీ మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందరరేగా వైయస్ జగన్ అన్న అభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మోర్తాలనాగిరెడ్డి తన్నీరు శ్రీను మునగ నరసింహారావు రేటోజు శ్రీకాంత్, సోమవరపు శేఖర్ మోర్తాలనరసింహారెడ్డి,వెంకట్ రెడ్డి మళ్లీ,నాయుడు జగనన్న అభిమానులు పాల్గొన్నారు

# హనుమకొండలో నేషనల్ లోక్ అదాలత్...!




**అక్షర విజేత: హన్మకొండ :** హన్మకొండలో ఆదివారం రోజు నేషనల్ లోక్ అదాలత్ కోర్టు ప్రాంగణంలో నిర్వహించబడింది. రాజీ మార్గమే రాజ మార్గమని.. ఆదివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు వినియోగించుకున్నరని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నిర్మల గీతాంబా అన్నారు. ఈ సందరరేగా పలువురు మాట్లాడుతూ... లోక్ అదాలత్ అంటే 'ప్రజల న్యాయస్థానం', ఇది కోర్టులో పెండింగ్‌లో ఉన్న లేదా కోర్టుకు వెళ్లకుండానే ఉన్న వివాదాలను రాజీ లేదా మధ్యవర్తిత్వం ద్వారా సామరస్యంగా, త్వరగా పరిష్కరించే ఒక వేదిక అని అన్నారు. దీనిని ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగం (ఎ.డి.ఆర్)లో భాగంగా, న్యాయ సేవల చట్టం, 1987 ప్రకారం ఏర్పాటు చేశారు, దీని తీర్పు సివిల్ కోర్టు డిక్రీతో సమానం, దీనిపై అప్పీల్ ఉండదు అని అన్నారు.

**లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశాలు...**

కేసులను త్వరగా ఖర్చు లేకుండా పరిష్కరించడం. సామరస్య పరిష్కారం, పార్టీల మధ్య రాజీ కుదిర్చడం ద్వారా సమస్యను పరిష్కరించడం. దీని నిర?యాలు సివిల్ కోర్టు తీర్పులతో సమానం, అవి అంతిమమైనవి. మహాత్మా గాంధీ సిద్ధాంతాలపై ఆధారపడి ఉంటుంది. ఇందులో భాగంగా కుటుంబ వివాదాలు (వివాహ సమస్యలు). ఆర్థిక వివాదాలు, ఆస్తి సమస్యలు లాంటి కేసులు పరిష్కరిస్తారు. ట్రాఫిక్ చలాన్లు (కొన్ని సందరాల్లో). పెండింగ్‌లో ఉన్న ఇతర సివిల్ మరియు క్రిమినల్ కేసులు (రాజీకి వీలైనవి) కూడా పరిష్కరిస్తారు. జ్యుడీషియల్ అధికారులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలతో కూడిన బెంచ్ ఉంటుంది. కేసును విచారించి, పార్టీలు పరస్పరం అంగీకరించేలా పరిష్కారం చూపిస్తుంది అని అన్నారు. ఒకసారి రాజీ కుదిరితే, ఆ నిర?యం చట్టపరమైన తీర్పుగా మారుతుంది అని పలువురు న్యాయమూర్తులు అన్నారు.

# నేడు కొత్త సర్పంచుల ప్రమాణ స్వీకారం

కొత్త సర్పంచ్ లతో కొలువుదీరనున్న పంచాయతీలు

సర్పంచ్-ఉప సర్పంచ్-వార్డ్ సభ్యులుగా బాధ్యతల స్వీకరణ

మొదటి పంచాయతీ సమావేశం

నిర్వహణజి






**అక్షరవిజేత,పాపన్నపేట :** తెలంగాణ రాష్ట్రములో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు, వార్డ్ సభ్యులు నేడు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ డాక్టర్ జి సృజన గజిట్ విడుదల చేశారు. రాష్ట్రంలోని ఎన్నికలు జరిగిన 12,733 గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు, వార్డ్ సభ్యులతో ప్రమాణస్వీకారం, ప్రతిజ్ఞ లు చేయించి మొదటి పంచాయతీ సమావేశాలు నిర్వహించేలా జిల్లా కలెక్టర్ ల పర్యవేక్షణలో ఆయా ఎంపీడీఓ లు చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీచేశారు. అందుకనుగుణంగా అధికారులు పూర్తిస్థాయిలో ఏర్పాట్లను చేశారు. సోమవారం ఉదయం గ్రామ పంచాయతీలలో మొదటగా సర్పంచ్ ల చేత ప్రమాణస్వీకారం చేయించిన అనంతరం బాధ్యతలను స్వీకరింపజేసి, నూతన పంచాయతీ పాలకవర్గంతో మొదటి పంచాయతీ సమావేశాలను నిర్వహించనున్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డు సభ్యులు ప్రమాణం ఇలా విజేత పేరు... అను నేను శాసనం ద్వారా ఏర్పాటైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం విధేయత కలిగి ఉండి, నేను స్వీకరించబోతున్న విధిని నమ్మకంగా నిర్వహిస్తానని భగవంతుడి పేర, సత్యనిష'తో ప్రమాణం చేస్తున్నాను. అని సభ్యులు ప్రమాణం చేసి ప్రమాణ పత్రంపై సంతకం చేసిన అనంతరం వారు బాధ్యతలను చేపడతారు.

# వైసీపీ కార్యకర్తల వికృత చేష్టలకు గర్జించిన టీడీపీ శ్రేణులు







**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నగరం లో ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్ పుట్టినరోజు సందరరేగా వైసిపి పార్టీ అభిమానులు బైక్ ర్యాలీ చేస్తూ తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయానికి వచ్చి పార్టీ ఆఫీస్ ఆవరణలో జై జగన్ జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ వెకిలి చేష్టలు చేస్తూ అడ్డువచ్చిన వాచ్మెన్ ను అసభ్య పదజాలంతో దూషిస్తూ అతను ఇతర సిబ్బందికి ఫోన్ చేయబోగా సెలోనే లాక్కొని బూతులు తిడుతూ వెళ్లిపోయారు, దీనిలో భాగంగా ఇలాంటి దుర్మార్గపు చర్యకు టిడిపి శ్రేణులు నిరసనగా పార్టీ కార్యాలయం నుండి పాదయాత్రగా ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ధర్నాకు దిగారు అనంతరం రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి ఇలాంటి రాజకీయ పరిణామాలు రెచ్చగొట్టే దుర్మార్గులను కఠినంగా శిక్షించి పునరావృతం కాకుండా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కొండబాల కరా?కర్, వనమా వాసు, కేతినేని హరీష్, గుత్తా సీతయ్య, మందడపు సుధాకర్, వాసిరెడ్డి భాస్కరరావు, మందపల్లి కోటేశ్వరరావు, మల్లెపాటి అప్పారావు, రాజేశ్వరి, మందపల్లి రజిని, నున్నా నవీన్, నాగండ్ల లక్ష్మణ్, నల్లమల శ్రీనివాస్, కూచిపూడి జై, తదితరులు పాల్గొన్నారు.

# మారుతీ నగర్ కాలనీ అభివృద్ధిపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన కాలనీవాసులు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** చెలిమెల మహేష్ ఆధ్వర్యంలో 190వ డివిజన్ తుర్కపల్లి బొల్లారంలో ఉన్న మారుతీ నగర్ కాలనీవాసులు, కాలనీ అభివృద్ధి అంశంపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సందరరేగా సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీ సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కాలనీవాసుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జావిద్, డోలి రమేష్, ప్రశాంత్ రెడ్డి పాల్గొనగా, కాలనీవాసులుగా రెహ్మాన్, రాజేందర్ రెడ్డి, విజయ్, నారాయణ గౌడ్, సీతారాం, సక్కుబాయ్, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు ప్రజాసేవకు వారధులు.... నాయకులు అభివృద్ధి లక్ష్యం గా పనిచేయాలి!....పతికే రాజేందర్



**అక్షరవిజేత మామడ:** ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఆయా మండలాల్లోని గ్రామాలకు చెందిన చౌకధరల దుకాణాల రేషన్ డీలర్లు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులుగా గెలుపొందడం జరిగింది. రేషన్ డీలర్ల సంక్షేమసంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు పతికే రాజేందర్ కార్యవర్గ సభ్యులతో కలిసి స్థానిక ఫంక్షన్ హాల్ లో నాయకులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందరరేగా రాజేందర్ ఇతర కార్యవర్గ సభ్యులు నాయకులుగా ఎన్నికైన రేషన్ డీలర్లు,వారి కుటుంబసభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ...రాజకీయాల్లో లీడర్లు వస్తూ పోతూ ఉంటారు కానీ ప్రజాసేవకై డీలర్లు శాశ్వతంగా ఉండిపోతారని, ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలను అర్హులందరికీ సక్రమంగా అందేలా నూతనంగా ప్రజానాయకులుగా ఎన్నికైన డీలర్ మిత్రులు బాధ్యత వహించాలని వివరించారు. ఇంకా ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మౌలానా,జాదవ్ చంద్రకాంత్, అనంతుల రాజేందర్,దశరథ్,నారాయణరెడ్డి, గంద్రత్ ప్రవీణ్,పోల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# దమ్మైగూడ నందన ఎంక్లివ్ పక్కన వైన్ షాప్ కు వ్యతిరేక ధర్నాలో భగ్గుమన్న మహిళలు, కాలనీవాసులు

కాలనీ వాతావరణాన్ని దెబ్బ తీసే విధంగా వైన్ షాప్ ఏర్పాటు..






**అక్షర విజేత, దమ్మైగూడ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం పరిధిలోని ప్రశాంతంగా ఉన్న దమ్మైగూడ లోని నందన ఎంక్లేవ్ గేటెడ్ కమ్యూనిటీ కి అనుకోని వైన్ షాప్ ఏర్పాటుతో కలుషితం అవుతుందని కాలనీ వాసులు, మహిళలు ఆరోపించారు. గతంలో లేని వైన్ షాప్ ను కొత్తగా ఏర్పాటు చేశారని ఆరోపించారు. అంతేకాకుండా దగ్గరలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం మరియు హాస్పటల్ ఉన్నదని ఆరోపించారు. దీనిని ఏర్పాటు చేయడం ద్వారా మహిళలకు ఆడపిల్లలకు అందరికీ నష్టం కలిగే అవకాశం ఉన్నది.కాలనీ పక్కకు వైన్ షాప్ ఏర్పాటు ను నిరసిస్తూ ఆదివారం కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో ధర్నా చేపట్టారు.వైన్ షాప్ ను వెంటనే ఎత్తేసి కాలనీ వాతావరణాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.

# నూతన సర్పంచ్ వెంకటేశ్వర్ కు ప్రమాణ స్వీకారం మహొత్సవ శుభాకాంక్షలు తెలిపిన పిఎంజి యువసేన సభ్యులు!!






**అక్షర విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని శివంపేట గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం మహొత్సవ కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా నూతన సర్పంచ్ రాజపేట వెంకటేశ్వర్, మరియు ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేష్ నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ సందరరేగా సర్పంచ్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆశీర్వాదంతో గ్రామ ప్రజల ఆశీస్సులతో అఖండ మెజార్టీతో విజయాన్ని సాధించడానికి కృషిచేసిన గ్రామ ప్రజలకు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులకు అక్కాచెల్లెమ్మలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదములు అని నూతన సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ అన్నారు.

# మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ ఏకగ్రీవ ఎన్నిక



**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల సర్పంచ్ ల ఫోరం ఫోరం అధ్యక్షులుగా శివార్ వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఉప అధ్యక్షుడిగా అంగడి కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ కొండల్ రెడ్డి ని, పాతూరు గ్రామ సర్పంచ్ భారతి శ్రీనివాసు ను ఎన్నుకున్నారు. జనరల్ సెక్రటరీగా ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ నారన్న గారి కవిత రామ్మోహన్ రెడ్డిని, సెక్రెటరీగా మర్కుక్ గ్రామ సర్పంచ్ బుల్లె రాణి మల్లేష్ ను వివిధ గ్రామాల సర్పంచ్ లు కలిసి ఎన్నుకున్నారు. తదితర సర్పంచ్లు మెంబర్లుగా నియమింపబడ్డారు. ఈ సందరరేగా తుమ్మల కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ ఈ ఎన్నిక పట్ల నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో భవనందాపూర్ గ్రామ సర్పంచ్ నరిగె సత్తమ్మ, రమేష్, ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ కవితా రామ్మోహన్ రెడ్డి, అంగడికిష్టాపూర్ గ్రామ సర్పంచ్ కొండల్ రెడ్డి, నరసన్నపేట గ్రామ సర్పంచ్ బాల్ నరసయ్య, పాతూరు గ్రామ సర్పంచ్ భారతి శ్రీనివాస్, గణేష్ పల్లి గ్రామ సర్పంచ్ రామ్ రాజ్, గంగాపూర్ గ్రామ సర్పంచ్ శ్యామల ప్రవీణ్, మర్కుక్ గ్రామ సర్పంచ్ రాణి మల్లేష్, పాములపర్తి సర్పంచ్ భవాని, బాలకిషన్ ఉప సర్పంచ్లు సాయిని మహేష్ రామ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పథకంతో ఆపన్నహస్తం

దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



**అక్షర విజేత దేవరకద్ర : -** చేయూత పథకంతో అపన్న హస్తం పెన్షన్స్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించనున్నట్లు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అదనంగా లక్ష మందికి కొత్త చేయూత పథకంతో పెన్షన్లు14 వేల మంది ఎయిడ్స్ బాధితులకు, 4,021 మంది డయాలసిస్ రోగులకు కొత్తగా పెన్షన్లు అందించడం జరుగుతుందన్నారు.ఇది ఆర్థిక సాయం మాత్రమే కాదు. అన్నార్థులకు ఆత్మస్థైర్యం ఇచ్చే ఆపన్న హస్తం అందించే పథకమని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ పేర్కొన్నారు.

# విద్య' వైద్యాని కి పెద్ద పీట వేస్తా కోళ్ల పడకల్ సర్పంచ్ చేపంగి ప్రవీణ్

శిథిలావస్థలో ఉన్న అమ్మవారి గుడి పునర్నిర్మాణానికి 50,000 అందించిన గ్రామ సర్పంచ్





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం కోళ్లపడకల్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామ దేవత గుళ్ళకి మహర్దశ :కోళ్లపడకల్ సర్పంచ్ చేపంగి.ప్రవీణ్,ఎన్నికైన తరువాత మొదటగా పోచమ్మ అమ్మవారిని భక్తి శ్రద్దలతో దర్శించుకొని శిదిలావస్థలో ఉన్న గుడిని చూడగానే హృదయం చలించిపోయి గుడి పునరనిర్మాణం కోసం 50000/- అక్షరాలా యాభై వెయ్యిలా రూపాయలు ఇచ్చారు, భవిష్యత్తులో కూడా యుద్ధప్రాతిపదికన కోళ్లపడకల్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని గుళ్లకు తన వంతు సహాయం చేస్తూ గ్రామంలో ఉన్న అన్ని వర్గాలను కలుపుకొని పోయి గుళ్ల నిర్మాణం, విద్య %డ% వైద్యానికి పెద్దపిటా వేస్తామని తెలపడం జరిగింది.ఈ పోచమ్మ గుడి నిర్మాణంలో ఎర్ర పాండు 100 సిమెంట్ బస్తాలు, గుట్టకాడి భాస్కర్, పుల్లమోళ్ల ప్రమీల, ఇసుక, కట్టెల రాజశేఖర్, 5000/- రూపాయలు, ఆవుల శ్రీకాంత్, 5000/- కడిగాళ్ల రాజు, 5000/- రూపాయలు ఇచ్చారు,ఈ కార్యక్రమం లో గ్రామం పెద్దలు %డ% యువకులు పెద్ద ఎత్తున ఎంతో ఉత్సాహవంతంగా పాల్గొనరు. గ్రామ ప్రజలు కూడా మీ వంతు సహాయ సహకారాలు అందించి గ్రామని అభివృద్ధి వైపు నడిపించి నాకు అండలని తెలిపారు , గ్రామ సర్పంచ్ సర్పంచ్ చేపంగి.ప్రవీణ్

# ప్రమాణ స్వీకారం మహొత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.!

శివంపేట సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్!!



**అక్షర విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని శివంపేట గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం మహొత్సవ కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా నూతన సర్పంచ్ రాజపేట వెంకటేశ్వర్, మరియు ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేష్ నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ సందరరేగా సర్పంచ్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆశీర్వాదంతో గ్రామ ప్రజల ఆశీస్సులతో అఖండ మెజార్టీతో విజయాన్ని సాధించడానికి కృషిచేసిన గ్రామ ప్రజలకు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులకు అక్కాచెల్లెమ్మలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదములు అని నూతన సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ అన్నారు.

# బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని

# రవాణా శాఖ మంత్రికి, ఎంపీకి వినతి పత్రం

జగన్నాథ్ పల్లి చౌరస్తా వద్ద బస్సులు ఆపక ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు






**అక్షర విజేత బిచ్కుంద** : కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని జగన్నాథ్ పల్లి చౌరస్తా వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ కు శాంతాపూర్ నూతన సర్పంచ్ సంధ్యారెడ్డి, ఉప సర్పంచ్ ముత్యం రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ జగన్నాథ్ పల్లి చౌరస్తా వద్ద హైదరాబాద్ కు వెళ్లే బస్సులు ఆపడం లేదని, ఆపకపోవడంతో చాలా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బిచ్కుంద నుండి హైదరాబాద్ కు వెళ్లే బస్సులు జగన్నాథ్ పల్లి చౌరస్తా వద్ద నుండే వెలుతాయని కానీ అక్కడ బస్ స్టాప్ లేక ఆపడం లేదని పేర్కొన్నారు. అక్కడ బస్ స్టాప్ ఏర్పాటు చేస్తే జగనాథ్ పల్లి, శాంతాపూర్, సీతారాంపల్లి, మాన్యాపూర్, రాజాపూర్, ఎల్లారం మొదలవు గ్రామాల ప్రజలు హైదరాబాద్ వెళ్లడానికి సులువుగా ప్రయాణం సాగుతుందన్నారు. అక్కడ బస్సులు ఆపకపోవడంతో జుక్కల్ చౌరస్తాకు వివిధ గ్రామాల ప్రయాణికులు రావడం జరుగుతుందన్నారు. అక్కడ బస్ స్టాప్ ఏర్పాటు చేస్తే ప్రజలకు ఇబ్బందులు ఉండవని, కావున జగన్నాథ్ పల్లి చౌరస్తా వద్ద బస్టాప్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. బస్ స్టాప్ ఏర్పాటు చేయడం వలన చాలా గ్రామాల ప్రజలకు ప్రయాణం చేయడానికి ఉపయోగం జరుగుతుందని పేర్కొన్నారు.

# నూతన సర్పంచ్ వెంకటేశ్వర్ కు

# ప్రమాణ స్వీకారం మహొత్సవ శుభాకాంక్షలు!

పిఎంజి యువసేన సభ్యులు!!




**అక్షర విజేత,శివంపేట** : శివంపేట మండల కేంద్రంలోని శివంపేట గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం మహొత్సవ కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా నూతన సర్పంచ్ రాజపేట వెంకటేశ్వర్, మరియు ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేష్ నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ సందరరేగా సర్పంచ్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆశీర్వాదంతో గ్రామ ప్రజల ఆశీస్సులతో అఖండ మెజార్టీతో విజయాన్ని సాధించడానికి కృషిచేసిన గ్రామ ప్రజలకు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులకు అక్కాచెల్లెమ్మలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదములు అని నూతన సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ అన్నారు.

# నేడు పాపన్నపేట సర్పంచ్ గా పావణి-నరేందర్

# గౌడ్ ప్రమాణస్వీకారం-బాధ్యతల స్వీకరణ





**అక్షరవిజేత,పాపన్నపేట** : మండల కేంద్రమైన పాపన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా సోమవారం ఉదయం లింగంపేట పావణి నరేందర్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.బాధ్యతలు స్వీకరించనున్నారు. సోమవారం పాపన్నపేట పంచాయితీ నూతన పాలకవర్గం కొలువుదీరనుంది. సర్పంచ్ గా లింగంపేట పావణి నరేందర్ గౌడ్, ఉప సర్పంచ్ గా దూదేకుల సద్దాం హుస్సేన్, వార్డ్ సభ్యులుగా ఎర్రోళ్ల రాజు,నీరుడి భూమయ్య, ఏలూరి నాగమణి, కుంటిగారి పౌలు,గణపురం గీత, శ్రీరామ్ దుర్గయ్య, నాయికోటి శ్రీను, మహమ్మద్ అహమ్మద్ అలీ, వారే బాలమణి, బేస్త ఎల్లమ్మ, సీతానగరం రాజు,నీరుడి సునీత, నల్లోల్ల దుర్గమ్మ లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అనంతరం బాధ్యతలు స్వీకరించనున్నారు.

# ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు

# తొలగింపుకు కాంగ్రెస్ నాయకుల నిరసన



**అక్షర విజేత బిచ్కుంద** : ఉపాధి పథకంలో గాంధీ పేరు తొలగింపుకు కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో బిచ్కుందలోనీ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ అని అందులో నుండి మహాత్మ గాంధీ పేరును తొలగించడం సిగ్గుచేటన్నారు. గాంధీ లేనిదే భారతదేశం లేదని, ఉపాధి హామీ పథకం నుండి గాంధీ పేరు తొలగించి భారతీయ జనతా పార్టీ అవమాన పర్చిందని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీ పాటు పడుతుందన్నారు. కావున ఉపాధి పథకం నుండి గాంధీ పేరు తొలగించడం సరికాదన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు గంగాధర్, పిసిసి డెలికేట్ విట్టల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సాయిని అశోక్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు యోగేష్ సెట్, ప్రేమ్ సెట్ స్వామి, నౌషా నాయక్ స్వామి, మాజీ ఉపసర్పంచ్ నాగరాజు సెట్, సంజు పటేల్, గౌస్ సెట్, సాయిని బస్వరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో శాస్త్రీ ఆలోచన  పెంపొందించే విధంగా గడప గడపకు భారత రాజ్యాంగం పుస్తకం











పోచారం మున్సిపాలిటీమాజీ చైర్మన్ బోయపల్లి కొండ రెడ్డికి రాజ్యాంగ పుస్తకం బహుకరించిన కుంటోల యాదయ్య

76వ భారత రాజ్యాంగ దినోత్సవం సందరరేగా '

ప్రతి ఇంట్లో రాజ్యాంగ పుస్తకం ఉండాలి

సూర్తీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు కుంటోళ యాదయ్య

**అక్షర విజేత మహేశ్వరం** : ప్రజలలో శాస్త్రీయ ఆలోచన పెంపొందించే విధంగా సూర్తీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గడప గడపకు భారత రాజ్యాంగం కార్యక్రమం అభినందనీయమని పోచారం మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి,అన్నారు. పోచారం సర్కిల్ పరిధి అన్నోజిగూడలోని మాజీ ఛైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి వ్యక్తిగత కార్యలయంలో సూర్తీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య, భారత రాజ్యాంగం పుస్తకం ను బహుకరించారు. ఈ మేరకు కొండల్ రెడ్డి,మాట్లాడుతూ ప్రజలను మార్పు దిశగా 76వ భారత రాజ్యాంగ దినోత్సవం సందరరేగా ప్రతి ఇంటిలో భారత రాజ్యాంగం ఉండాలని, సూర్తీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గడప గడపకు భారత రాజ్యాంగం చేపట్టడం మంచి పరిణామం మని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగం పై ప్రజలలో విస్తృత మైన అవగాహన కల్పించే విధంగా యువజన సంఘాలు భాగస్వామ్యం కావాలని కోరారు. రాజ్యాంగం పుస్తకం అందుకున్న వారు మరి కొంత మందికి బహుకరించే విధంగా, ఇలా గొలుసు కట్టుగా ప్రతి ఇంటిలో భారత రాజ్యాంగం ఉండే విధంగా ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. ఈ మేరకు మాజీ ఛైర్మన్ కొండల్ రెడ్డి, తన చేతుల మీదుగా పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్ రెడ్డి, విక్రమ్, అంజత్ అనే యువజన సంఘం నాయకులకు మిని భారత రాజ్యాంగం బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు లంబ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన ఎస్సీ విభాగం సర్పంచ్ ఉప సర్పంచ్ లకు శాలువాలతో సన్మానం









**అక్షర విజేత ,గణపురం:** గణపురం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆరుముల్ల ఎల్ల స్వామి ఆధ్వర్యంలో అప్పయ్య పల్లి గ్రామ సర్పంచ్ ఎల్కపల్లి రమేష్,గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్, కర్కపల్లి సర్పంచ్ అంబాల లక్ష్మి సాంబయ్య ,బుర్రకాయల గూడెం ఉపసర్పంచ్ భోగం రమ సాయిలు,సీతారాంపురం ఉప సర్పంచ్ ఇనుముల మమత,బిసి కమ్యూనిటీకి చెందిన మొగిలి శంకర్ లక్ష్మారెడ్డి పల్లి ఉప సర్పంచ్ కు శాలువాతో సత్కరించిన మండల ప్రధాన కార్యదర్శి మొలుగూరి రాజు ఎస్సీ సెల్ మండల నాయకులు దూడపాక దుర్గయ్య, దూడపాక అఖిల్, ఎస్సీ సెల్ అప్పయ్యపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు శనిగరపు భద్రయ్య, వార్డు మెంబర్స్ తిక్క సంపత్, దూడపాక పున్నం, ఆర్మూల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం తల్లులను దర్శించుకున్న శెట్టి కుటుంబం





**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ రాష్ట్రం లోని అతి పెద్ద జాతర మన మేడారం జాతర. ఆదివాసీ ప్రాంతం ములుగు జిల్లాలో అతి పెద్ద గిరిజన పండుగ.. వనదేవతలు సమ్మక్క తల్లి-సారలమ్మలను దర్శించుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు మరియు అతని కుటుంబ సభ్యులు.. తల్లుల గద్దెల దగ్గరకు వెళ్లి దర్శించుకున్న తరువాత మ్నెక్కులు వున్నవారు వారంతా బంగారాన్ని తూకం వేసి సమర్పించుకుంటారు. ఇది అక్కడ తరతరాలుగా నడుస్తున్న ఆనవాయితీ.. దానిలో భాగంగా శెట్టి దంపతులు వెళ్లి తల్లులను దర్శించుకోవడం జరిగింది..అదే సమయంలో ఇల్లందు నియోజకవర్గం మాజీ ఎమ్ఎల్ఏ గుమ్మడి నర్సయ్య కలిశారు.. గుమ్మడి నర్సయ్య ప్రజల మనిషి తనకంటూ ఇల్లు కూడా లేని నిస్వార్ధ జీవి. ఐదు పర్యాయాలు గెలిచిన తన జీవిత ప్రయాణము బస్సు లోనే కొనసాగుతుంది.. తన బయోపిక్ సినిమాగా తీసే తరుణంలో గుమ్మడి నర్సయ్య కలవడం అదృష్టంగా వుంది అని శెట్టి ఫీలయ్యారు.

# పరకాల పట్టణంలో క్యారల్స్..!



**అక్షర విజేత: హనుమకొండ-పరకాల** : హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో కరుణాపురం క్రీస్తు జ్యోతి సహవాసంలోని గ్రామీణ పరిచర్యలో భాగంగా... డాక్టర్ సంఘాల పాల్సన్ రాజ్, డాక్టర్ జయప్రకాష్ గార్ల ఆదేశానుసారం... గెచ్చమనే ప్రార్థన మందిర సంఘ కాపరి సంఘ సభ్యులతో కలిసి ఆదివారం రాత్రి క్యారల్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్రిస్మస్ తాత వేషాధారణతో పిల్లలు ప్రతి ఇంటిలోకి వెళ్లి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సంఘ కాపరి సిస్టర్ రాహెల్ గృహాలను దర్శించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు సండే స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ మున్సిపాలిటీ 15వ వార్డు ఆర్లగడ్డ తాండలో ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పర్యటన



**అక్షర విజేత మరిపెడ:** మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు ఆర్లగడ్డ తాండలో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పర్యటించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే ఆర్లగడ్డ తాండ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. తాండలో తాగునీటి సమస్య ఉందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకురావడంతో, మిషన్ భగీరథ ట్యాంకును తక్షణమే రిపేర్ చేయించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.అదేవిధంగా ఆర్లగడ్డ తాండకు రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణం కోసం టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని, ఆయా పనులను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి , మాజీ సర్పంచ్ రామ్ లాల్ , మరిపెడ టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# తలుపునూరులో కుక్కల దాడిలో 25 గొర్లు మృతి

రైతుకు 1.50 లక్షల వరకు నష్టంలి



**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని తలుపునూరు గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం గొర్రె పిల్లల మందపై కుక్కల గుంపు దాడి చేయడంతో సుమారు 25 గొర్రె పిల్లలు మృతి చెందాయి. వివరాల్లోకి వెళ్తే.. తలుపునూరు గ్రామానికి చెందిన దొడ్డి మల్లేష్ అనే రైతు పొలంలో గొర్రె పిల్లలను ఉంచి పనుల్లో నిమగ్నమయ్యారు. అదే సమయంలో ఒక్కసారిగా వీధి కుక్కలు మందపై దాడికి దిగాయి. ఈ దాడిలో 25 గొర్రె పిల్లలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, రైతుకు సుమారు రూ.1.50 లక్షల వరకు నష్టం వాటిలింది. ఏడాది కాలంగా కష్టపడి పెంచుకుంటున్న గొర్రె పిల్లలు కళ్ళముందే విగతజీవులుగా పడి ఉండటంతో రైతు కుటుంబం కన్నీరుమున్నీరవుతున్నారు. జరిగిన నష్టాన్ని మండల పశువైద్యాధికారి ఆంజనేయులుకు తేల్పడంతో. నష్టంపై పూర్తి నివేదికను తహసిల్దార్, ఉన్నతాధికారులకు పంపిస్తామని, బాధిత రైతుకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అప్పులు తెచ్చి గొర్రెలను పెంచుతున్న రైతును, ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని గ్రామాసులు డిమాండ్ చేస్తున్నారు.

# పోస్టల్ ఉద్యోగుల సేవలు వెల కట్టలేనివి

న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం పరిష్కారం చేయాలి..

ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి..






**అక్షర విజేత,ఉప్పల్** : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్లో మందుల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ క్షేత్ర స్థాయి లో పని చేసే పోస్టల్ ఉద్యోగుల సేవలు వెల కట్టలేనివని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు.ఇంటికి తిరుగుతూ ఉత్తరాలను చేరవేస్తూ నిత్యం ప్రజల సేవకే అంకితమై పని చేస్తున్నారని కొనియాడారు.నేషనల్ అసోసియేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ -గ్రూపు సీ, నేషనల్ యూనియన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ ఆఫ్ పోస్ట్ మెన్ అండ్ ఎంటీఎస్, నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్ సంఘాల హైదరాబాద్ సౌత్ ఈస్ట్ డివిజన్ ద్వై వార్షిక డివిజనల్ మహా సభ ఆదివారం ఉప్పల్ లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడారు.కార్యక్రమంలో వాసిరెడ్డి శివాజీ అల్ ఇండియా జనరల్ సెక్రటరీ , ఎం కృష? తెలంగాణ సర్కిల్ సెక్రటరీ , ఎం వెంకన్న తెలంగాణ ప్రెసిడెంట్ , ఎన్.శ్రీకాంత్ డివిజనల్ సెక్రటరీ పోస్ట్ మాన్ , సిహెచ్ నరసింహ రెడ్డి డివిజనల్ సెక్రటరీ , ఆర్ శివ డివిజనల్ సెక్రటరీ మరియు వివిధ పోస్టల్ ఉద్జోగులు పాల్గొన్నారు.

# ప్రపంచ 2వ ధ్యాన దినోత్సవం సంబరాలు








**అక్షర విజేత ఖమ్మం:** ఖమ్మం నగరం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ నందు ఖమ్మం యోగ ధ్యాన సమాఖ్య కన్వీనర్ వంజాకులక్ష్మీనారాయణ రావు అడ్వకేట్ అధ్యక్షతన జరిగిన ధ్యాన సదస్సులో ప్రసంగిస్తూ ఐక్యరాజ్యసమితి ప్రకటించినటువంటి అంతర్జాతీయ యోగా మరియు ధ్యాన దినోత్సవం జరుపుటకు నిర?యించడం వలన ప్రపంచ శాంతి కోసం ఇలాంటి నిర?యాలు తోడ్పడుతాయని అన్నారు. రోగ నిరోధక శక్తిని, మనసు ఒత్తిడిని తగ్గించడంలో యోగా ధ్యానం కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. నగరంలోని 40 యోగా సంస్థలను ఒక తాటిపై వచ్చి ఈ సంబరాలు జరుపుకోవడం చాలా ఆనందకరమని ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గారు కొనియాడారు. జీవనశైలిలో వస్తున్న మార్పులు వలన జబ్బులు వస్తున్నాయని వారు పుట్టిన గ్రామంలో ఆ రోజుల్లో 100 సంవత్సరాలు జీవించిన వారి గురించి పెరటి కూరగాయలు పండ్లు తిని ఆరోగ్యంగా జీవించారని అన్నారు. మానసిక ఒత్తిడి జయించడంతోపాటు , శారీరక శ్రమ ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని అన్నారు. సభికులందరితో కో కన్వీనర్ కాశి న ఆనంద ప్రసాద్ గంటసేపు ధ్యానం చేయించినారు. ధ్యానం అంటే శ్వాసపై ధ్యాస ఎలా చేయాలో చెప్పారు. రిటైర్డ్ ఆయుష్ డిపార్ట్మెంట్ జిల్లా అధికారి ప్రముఖ హోమియో డాక్టర్ నరసింహారావు ప్రసంగిస్తూ ఏఏ జబ్బులకు ఎలాంటి యోగ ధ్యానం చేయాలో సవివరంగా సవివరంగా చెప్పారు. మరొక వక్త డాక్టర్ కనకలక్ష్మి ప్రసంగిస్తూ తిరుమలాయపాలెం నేచరపతి క్లినిక్ లో దీరికాలిక జబ్బులను యోగా థెరపీ ద్వారా నయం చేస్తున్నామని ఉదాహరణతో సహా ఇచ్చారు. బ్రహ్మకుమారి అక్కయ్య మరియుఖమ్మం నగరంలోని యోగా సెంటర్ నిర్వాహకులు గురువులు డాక్టర్ సురేష్, కోదండరాం, సీతారాములు, దామా స్వరూప, సంధ్య, వాకర్స్ శ్యామ్, క ృష?మూర్తి, ఆలస్యం సీతయ్య, జంజీరాల వెంకట రాములు,, కోడుమూరు సురేష్ తదితరులు ప్రసంగించారు. ఏదులాపురం గ్రామ యోగ సెంటర్ నిర్వాహకురాలు కల్పనా యోగా భంగిమలతో న ృత్య రూపకం ఆహుతులను ఆకట్టుకుంది చావా ఉమామహేశ్వరరావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# బీజేపీది గాడ్సే వారసత్వం

## గాంధీ పేరు అంటే అంత అయిష్టమా

## దేశం నుండి బిజేపిని బహిష్కరించాలి

## డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**అక్షర విజేత ఖమ్మం:-** బీజేపీది గాంధీని చంపిన గాడ్సే వారసత్వమని నేడు బిజెపి ప్రభుత్వం విధానాలతో తేటతెల్లం అవుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నిరసనగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు టిపిసిసి ఆదేశానుసారం ఖమ్మం నగరంలో గాంధీ చౌక్ నందు గాంధీ విగ్రహం దగ్గర నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మరియు శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ , నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు మాట్లాడుతూఈ దేశంలో బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం 11 ఏళ్ల పరిపాలల్లో ఎన్నో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ. పేదరికాన్ని నిర్మూలించాల్సిన ప్రభుత్వమే, పేదరికాన్ని పెంచి పోషిస్తుంది. ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ దేశంలో ప్రతి ఒక్కరికి మరియు ప్రతి పేదవాడికి ఉపాధి కల్పించి తద్వారా వారి జీవన శైలిని మార్చే విధంగా ఆకలి మరణాలు ఉండకూడదని ఓ బ ృహత్కర కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు ఉపాధిని కల్పించే ఒక చట్టాన్ని తీసుకొచ్చి ఆ పథకం పేరు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గా రూపొందించి ప్రజలకు అందిస్తే ఈనాడు ఆ చట్టాన్ని రద్దు చేసి రాక్షస ఆనందాన్ని పొందుతున్న ఈ బీజేపీ ప్రభుత్వం పనితీరును ఖచ్చితంగా ఎండగడతాం ప్రజల పక్షాన ప్రజా సంక్షేమ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని ఇలాంటి ద్వంద వైఖరిని మానుకోకపోతే తగిన గుణపాఠం చెప్తామని ఈ సందర్భంగా గాంధీ గారి విగ్రహం దగ్గర బిజెపి కేంద్ర ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు లు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు మార్పు పై మోదీపై మండిపడ్డారు, ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య,జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వరరావు,మలీదు వెంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్, గజ్జల లక్ష్మీ వెంకన్న,పల్లెబోయిన భారతి చంద్రం,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తల్లాడ రమేష్,జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్,




షేక్ రజి భాయ్, నున్నా మాధవరావు, బెదద సత్యనారాయణ,కిలారి అనిల్ కుమార్, నాళం సతీష్,షేక్ రషీద్, ఏలూరి రవికుమార్,వసీం,మహమూద్, బెజ్జం గంగాధర్, విప్లవ కుమార్,రాకేష్ , ఫజల్,వెంకట్రావు, ఫరీద్ ఖాద్రి, సందీప్, షఫీ,కే నారాయణ, బొమ్మ ఉదయ్, పందు, భూక్యా సురేష్ నాయక్, జాని,ఊరుకొండ చంద్రిక,మంగ,అన్నపూర?, సుకన్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం



జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి వెంపటి అపర?

**అక్షర విజేత ఖమ్మం:** లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా ప్రజలకు సత్వర న్యాయం దొరుకుతుందని జిల్లా ఇంచార్జ్ ప్రధాన న్యాయమూర్తి, రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి అపర? తెలిపారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం ఆదివారం న్యాయ సేవా సదన్ లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించారు.

**ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి వెంపటి అపర? మాట్లాడుతూ**

రాజీ పడదగిన అన్ని క్రిమినల్, చెక్ బౌన్స్, మోటార్ ప్రమాద బీమా కేసులను అధిక సంఖ్యలో లోక్ అదాలత్ నందు పరిష్కరించడం జరిగిందని అన్నారు. న్యాయ సేవాధికారి సంస్థ ద్వారా ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించడం జరిగిందని, లోక్ అదాలత్ తో రాజీ చేసుకోవడం ద్వారా కక్షిదారులకు విలువైన సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. కక్షిదారులు రాజీ పడడం ద్వారా ఇరు పక్షాలు గెలుపొందే అవకాశం ఉందన్నారు. ఇరుపక్షాలు గెలవడం ద్వారా ఇద్దరి మధ్య మంచి వాతావరణం నెలకొంటుందన్నారు. ఖమ్మం అడ్వకేట్ల సంఘం అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారానికి క ృషి చేసినట్లు తెలిపారు. ప్రత్యేక లోక్ అదాలత్ సహకరించిన భీమా కంపెనీలు, పోలీసులను అభినందించారు. వీఈ సందర్భంగా లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమైన ఓ రోడ్డు ప్రమాద కేసులో బాధితుడు తేళ్ల నరేంద్ర సాయి యాక్సిడెంట్ వల్ల చేయి కోల్పోవడంతో శాశ్వత అంగవైకల్యం ఏర్పడడంతో పరిహారం కోసం జిల్లా కోర్టులో కేసు దాఖలు చేయడంతో పిటిషనర్ న్యాయవాది,ఇన్సూరెన్స్ కంపెనీ న్యాయవాది హరేందర్ రెడ్డి తో మాట్లాడి కేసు రాజీ చేయగా బాధితునికి నష్ట పరిహారంగా 39 లక్షల 50 వేలు ఇవ్వడానికి ఇన్సూరెన్స్ కంపెనీ అంగీకరించడంతో లోకదాలత్ అవార్డు బహుకరించి పూల మొక్క బహుకరించారు. మరో రోడ్డు ప్రమాద కేసులో బాధితునికి 8 లక్షల రూపాయలు ఇవ్వడానికి ఇన్సూరెన్స్ కంపెనీ అంగీకరించడంతో న్యాయవాది బండారుపల్లి గంగాధర్, పిటిషనర్ న్యాయవాది దొబ్బల సురేష్ సమక్షంలో న్యాయమూర్తి అవార్డు బహుకరించారు. ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి గోడిసెల అఖిల 81 కేసు పరిష్కరించారు. న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో కక్షిదారులకు భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు రాం ప్రసాదరావు, సీనయ్య, మురళీమోహన్, శివరంజని, దీప, రజిని, బిందుప్రియ, మాధవి, అఖిల, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్, ఇన్సూరెన్స్ ప్రతినిధులు, పోలీస్, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడే సర్పంచ్ వార్డ్ మెంబర్ల ప్రమాణస్వీకార మహోత్సవం




## ముస్తాబయిన గ్రామ పంచాయతీ

## భవనాలు, ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు

**అక్షర విజేత బిచ్కుంద :** నూతనంగా గెలిచిన సర్పంచ్ ల, వార్డ్ మెంబర్ల ప్రమాణస్వీకారం నేడే జరగనుంది. ఆయా గ్రామాలలో, ఆయా పార్టీలలో గెలిచిన సర్పంచ్, వార్డు మెంబర్ల ప్రమాణ స్వీకార మహోత్సవానికి గ్రామాలలో పూర్తిస్థాయి ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ భవనాలను అందంగా రంగులతో ముస్తాబు చేశారు. ప్రమాణ స్వీకారం జరిగిన నాటి నుంచి ఐదేళ్ల కాలపరిమితితో నూతన పాలకవర్గాలు కొనసాగనున్నాయి. కొత్త పాలకవర్గాల ప్రమాణస్వీకారానికి మండల స్థాయి అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. నూతన గ్రామ పంచాయతీల పాలక వర్గంతో గ్రామాలలో సందడి నెలకొననుంది. ప్రమాణ స్వీకార మహోత్సవానికి గ్రామాలలో భారీ సంఖ్యలో ప్రజలు, ఆయా పార్టీ నాయకులు హాజరుకానున్నారు.

# బాణాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు




**అక్షర విజేత ఖమ్మం:-** సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్,46 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాణాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో 46 వ డివిజన్ లో ఉన్న ఏకైక చర్చి లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఫాస్టర్ రాము ఆధ్వర్యంలో లో ఏసునామా కీర్తనలు,భజనలతో ప్రాంగణమంతా మార్మోగిపోయింది. అక్కడకు విచ్చేసిన భక్తులనుద్దేశించి బాణాల లక్ష్మణ్ మాట్లాడుతూ క్రైస్తవుల ఆరాధ్య దైవం ఏసు ప్రభు మీ అందరికీ మంచి ఆరోగ్యం,ఐశ్వర్యం ఇవ్వాలని ఏడు ను నమ్ముకున్న భక్తులకు ఎల్లవేళలా మేలు జరుగుతుందని, అందరినీ ఆ ప్రభువు కాపాడుకుంటారని అన్నారు. ఈ సమస్త మానవాళికి ఆ ఏసు కృప,కరుణ ప్రసరించాలని ప్రార్థనలు చేయవలసిందిగా భక్తులకు విజ్ఞప్తి చేశారు. పాస్టర్ రాము మాట్లాడుతూ బాణాల లక్ష్మణ్ ప్రతి సంవత్సరం ఈ చర్చ్ లో జరిగే వేడుకలకు క్రమం తప్పకుండా వస్తారని, తాము అడగకపోయినా తెలుసుకుని మరి సెమీ క్రిస్మస్ వేడుకలు తను నిర్వహిస్తానని చెప్పి ఏర్పాటు చేయించారని వారికి ఆ ఏసు ప్రభువు మంచి రాజకీయ భవిష్యత్తును ఇవ్వాలని ఆ ప్రభువును వేడుకున్నారు. అనంతరం అక్కడకు విచ్చేసిన భక్తులందరికీ భోజనం వడ్డించి సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు మరాటి బీరేష్, డాక్టర్ వట్టికూటి ఉమా ప్రసాద్, యువ నాయకుడు ఆరూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎవరైనా కాంగ్రెస్ నాయకులు జోలికి వస్తే ఊరుకునేది లేదు వత్తుల రఘుపతి

## 306 లో భూములు కోల్పోయిన రైతులకు అన్యాయం చేసిన ఎమ్మెల్యే సబిత ఇంద్ర రెడ్డి

## సబితా ఇంద్రారెడ్డి మా కాంగ్రెస్ నాయకుల జోలికి వస్తే ఊరుకునేది లేదు : కాకి ఈశ్వర్ ముదిరాజ్



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలోని కాకి ఈశ్వర్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రఘుపతి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నటువంటి అభివ ృద్ధి పనులు చూసి ఓర్వలేక అలాగే మా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, హయంలో మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కేఎల్ఆర్, తీసుకొస్తున్నటువంటి అభివ ృద్ధి పనులు చూసి ఓర్వలేక మహేశ్వరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ కి పోటీ చేసిన కాకి ఈశ్వర్ ముదిరాజ్,ను కక్ష పూర్వకంగా బి ఆర్ ఎస్ నాయకులు అందరూ ఏకమై కాకి ఈశ్వర్,పై కొన్ని తప్పుడు ప్రచారం చేసి గ్రామస్తులకు మబ్బు పెట్టి ఓట్లు వేయించుకున్నారు కాకి ఈశ్వర్, గెలిస్తే బి ఆర్ ఎస్ నాయకులు చేస్తున్న అక్రమాలు భూ కబ్జాలు ఇలాంటివి ఇంకా ఎన్నెన్నో అక్రమాలనుబయటపెడతాడని కక్ష పూర్వకంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ,తో పని చేసిన కాకి ఈశ్వర్ సర్పంచి అయ్యి ఆమె పక్కన కూర్చోవాల్సి వస్తుందని. ఆమె దగ్గర ఉన్న ఏ ఒక్కరు ఎదగడానికి ఉండదు . గతంలో నేను కూడా సర్పంచిగ పోటీ చేస్తే నన్ను కూడా ఇలాగే చేశారు, సబితా ఇంద్రారెడ్డి, నీవు కాంగ్రెస్ పార్టీలో నుంచి గెలిచి టీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లలేదా మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటే మీకు అంత చులకనగా ఉందా ఇప్పటికైనా తెలుసుకో సబితా ఇంద్రారెడ్డి, మా పై చేస్తున్న అరాచకాలు మీ నాయకులు చేస్తున్న అక్రమాలను బయటపెడతాం మీలాగా ఓటర్లకు డబ్బులు పంచి మద్యం పంచి వాళ్లను భయభ్రాంతులకు గురిచేసి ఓటు వేయించుకుని సర్పంచ్ గెలుచుకున్నది ముఖ్యం కాదు గెలిచింది కాదు మీరు కూడా మీ ఎమ్మెల్యే పదవి కోసం గతంలో కుల సంఘాలకు అలాగే రోడ్డుపై దుకాణాలు కోల్పోయిన వారికి ప్లాట్లు ఇస్తానని చెప్పి ఎమ్మెల్యేగా గెలిచా వు గెలిచిన తర్వాత ఏమైంది ప్లాట్లు ఇవ్వలేదు వాళ్లకేదో పట్టా సర్టిఫికెట్ ఇచ్చారు కబ్జా చూపించలేదు ఇప్పటివరకు ఏమైంది మీ టిఆర్ఎస్ వాళ్ళు చేస్తున్న రాజకీయం ఇది ప్రజలను మోసం చేసి మీరు పదవులు చేస్తున్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాదు చెప్పిన మాట చేసి చూపిస్తుంది అని సబితా ఇంద్రారెడ్డి,కి తెలియజేశారు. కాకి ఈశ్వర మాట్లాడుతూ నాపై బి ఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి నవీన్ ఓడిపోతాడని తెలిసి వాళ్లు అన్ని సర్వేలు చేయించుకుని సర్వ ప్రకారం కాకి ఈశ్వర్,గెలుస్తాడని తెలుసుకొని కాకి ఈశ్వర్, సర్పంచిగా గెలిస్త మేము చేస్తున్న అక్రమాలు అరాచకాలు బయటికి తీస్తాడని ప్రజలకు రాత్రికి రాత్రి డబ్బులు పంచి మాపై విమర్శమైన తప్పుడు ప్రచారం చేసి ఓటు వేయించుకున్నారు కానీ నేను ఓడిపోయినా గ్రామానికి సేవ చేస్తా మేము అధికారంలో ఉన్నాం కాబట్టి గ్రామానికి అభివ ృద్ధి పనులు తీసుకొస్తాను కానీ టిఆర్ఎస్ నాయకులను ఏ ఒక్కరిని నాపై తప్పుడు సర్వే గానీ తప్పుడు ప్రచారం చేసిన వాళ్లను వదిలిపెట్టే ప్రసక్తే లేదని అవసరమైతే ఎన్నికల అధికారి దగ్గరికి వెళ్లి నాపై తప్పుడు ప్రచారం చేసిన బి ఆర్ఎస్ నాయకులపై కఠినమైన చర్య తీసుకుంటానని కాకి ఈశ్వర్, మీడియా ముఖ్యంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కున యాదయ్య. వత్తుల రఘుపతి. కాకి ఈశ్వర్ ముదిరాజ్. శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్. జావీద్. బంగారు గళ్ళ లాజర్. వార్డు మెంబర్ మక్కాజి. దోమ శ్రీనివాస్ రెడ్డి , జంగయ్య, సుభాష్, చందు, దేవేందర్, చందు ముదిరాజ్, సేవాదళ్ అధ్యక్షుడు హరిక ృష? ముదిరాజ్. మహేశ్వరం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాస్ ముంచుకుని తింటున్నారా?

# అయితే ఈ 7 వ్యాధుల బారిన పడటం ఖాయం!




పిజ్జా, బర్గర్, నూడుల్స్.. ఇలా ఏదైనా సరే పక్కన కెచప్ ఉండాల్సిందే. కానీ మనం ఎంతో ఇష్టంగా తినే ఈ సాస్‌లో అసలు పోషకాలే ఉండవని మీకు తెలుసా? రుచి కోసం వాడే ఈ కెచప్ ఆరోగ్యాన్ని ఎలా దెబ్బతీస్తుందో ఇక్కడ చూడండి. టొమాటో ఆరోగ్యానికి మంచిదే కదా అని కెచప్‌ను ఇష్టమొచ్చినట్లు వాడుతుంటారు. కానీ పారిశ్రామికంగా తయారయ్యే కెచప్‌లలో చక్కెర, ఉప్పు, ప్రిజర్వేటివ్స్ మోతాదుకు మించి ఉంటాయి. దీనివల్ల కలిగే తీవ్రమైన పరిణామాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రతి వంటకంలోనూ టొమాటో కెచప్ వాడటం ఇప్పుడు ఫ్యాషన్‌గా మారింది. అయితే, నిపుణుల హెచ్చరికల ప్రకారం ఈ సాస్ ఆరోగ్యానికి ఏమాత్రం మేలు చేయదు. ఇందులో ప్రొటీన్ లేదా ఫైబర్ వంటి అవసరమైన పోషకాలు సున్నా. పదుల సంఖ్యలో ఆరోగ్య సమస్యలు తెచ్చిపెట్టే ఈ కెచప్ వల్ల కలిగే 7 ప్రధాన దుష్ప్రభావాలు ఇవే..

1. పోషకాల లేమి కెచప్‌లో శరీరానికి కావాల్సిన మైక్రోన్యూట్రియెంట్స్ ఉండవు. ఇది కేవలం రుచి కోసం మాత్రమే పనికొస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు ఇందులో అస్సలు కనిపించవు.
2. గుండె సంబంధిత సమస్యలు దీని తయారీలో వాడే 'ఫ్రక్టోజ్ కార్న్ సిరప్' శరీరంలో ట్రైగ్లిజరైడ్స్ పెరిగేలా చేస్తుంది. దీనివల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది.
3. ఊబకాయం ఇన్సులిన్ నిరోధకత అధిక చక్కెర మోతాదు వల్ల శరీర బరువు వేగంగా పెరుగుతుంది. ఫలితంగా ఊబకాయం రావడమే కాకుండా, ఇన్సులిన్ నిరోధకత ఏర్పడి డయాబెటిస్ బారిన పడే ప్రమాదం ఉంది.
4. ఎసిడిటీ %-% మంట టొమాటో కెచప్‌లో సిట్రిక్ యాసిడ్, మాలిక్ యాసిడ్ వంటి ఆమ్లాలు ఉంటాయి. ఇవి కడుపులో మంటను, ఎసిడిటీని పెంచుతాయి. జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారు కెచప్‌నకు దూరంగా ఉండటం శ్రేయస్కరం.
5. కీళ్ల నొప్పులు ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు శరీరంలో ఇన్ఫ్లమేషన్ (వాపు) కలిగిస్తాయి. కెచప్‌ను రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పులు వచ్చే ప్రమాదం పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు.
6. కిడ్నీలో రాళ్లు కెచప్‌లో సోడియం (ఉప్పు) శాతం చాలా ఎక్కువ. ఇది మూత్రంలో క్యాల్షియం స్థాయిని పెంచుతుంది. దీనివల్ల మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే అవకాశం ఉంటుంది.
7. అలర్జీలు టొమాటోలలో ఉండే హిస్టమైన్ల వల్ల కొందరికి అలర్జీలు వచ్చే ఛాన్స్ ఉంది. కెచప్ తిన్న తర్వాత తుమ్ములు రావడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే జాగ్రత్త పడాలి.

అమ్మ చేసే టొమాటో పచ్చడి లేదా ఇంట్లో తయారు చేసుకున్న తాజా సాస్ ఎప్పుడూ మేలే. కానీ బయట దొరికే రసాయనాలతో కూడిన కెచప్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండటం అవసరం.

## కింగ్‌ఫిషర్ టవర్స్‌లో కోట్లు ఖరీదైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన ఇన్ఫీ నారాయణమూర్తి



ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి లగ్జరీ అపార్ట్‌మెంట్ ను కొనుగోలు చేసినట్లు తెలిసింది. బెంగళూరు లోని ప్రఖ్యాత కింగ్‌ఫిషర్ టవర్స్ లో రూ.50 కోట్లు వెచ్చించి విలాసవంతమైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసినట్లు సమాచారం. నివేదికల ప్రకారం.. నాలుగు బెడ్‌రూమ్‌ల ఈ ఫ్లాట్ 8,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో 16వ అంతస్తులో ఉంది. మొత్తం ఐదు విలాసవంతమైన కార్లను పార్క్ చేసుకోవచ్చు. ముంబైకి చెందిన ఓ వ్యాపారవేత్త నుంచి ఈ ఫ్లాట్‌ను మూర్తి కొనుగోలు చేశారు. కాగా, నాలుగేళ్ల క్రితం నారాయణమూర్తి భార్య సుధామూర్తి అదే కాంప్లెక్స్‌లోని 23వ అంతస్తులో రూ.29 కోట్లతో ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. కింగ్‌ఫిషర్ టవర్స్ బెంగళూరు నడిబొడ్డున యూబీ సిటీలో ఉంది. ఇది కింగ్ ఫిషర్ అధినేత విజయ్ మాల్యా పూర్వీకుల ఇళ్లు ఉన్న స్థలం. దాదాపు 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలాన్ని విజయ్ మాల్యా- ప్రెస్టీజ్ గ్రూప్ రెండు కలిసి అభివృద్ధి చేశాయి. 34 అంతస్తుల కింగ్‌ఫిషర్ టవర్స్‌లో మూడు బ్లాక్‌లు ఉన్నాయి. వీటిలో 81 అల్ట్రా-లగ్జరీ అపార్ట్‌మెంట్‌లు ఒక్కొక్కటి 8,000 చదరపు అడుగుల విస్తీర్ణం కంటే ఎక్కువ స్థలంలో ఉన్నాయి. 2010లో ప్రాజెక్ట్ మొదటిసారి ప్రారంభించబడినప్పుడు, ఫ్లాట్‌లు చదరపు అడుగులకు రూ.22,000 చొప్పున అమ్ముడయ్యాయి. ప్రస్తుతం మూర్తి చదరపు అడుగు రూ.59,500తో కొనుగోలు చేసినట్లు తెలిసింది.

## మారుతి కార్ల ధరలు మరింత పైకి

4 శాతం వరకు పెంచబోతున్న సంస్థ




కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ కూడా కొనుగోలుదారులకు షాకిచ్చింది. నూతన సంవత్సరంలో వాహనాలు కొనుగోలు చేసేవారి జేబులకు మరిన్ని చిల్లులు పడనున్నాయి. జనవరి నుంచి కార్ల ధరలను 4 శాతం వరకు పెంచుతుండటమే ఇందుకు కార ణం. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు నిర్వహణ ఖర్చులు అధికమవడం వల్లనే కార్ల ధరలు పెంచాల్సి వస్తున్నదని కంపెనీ బీఎస్ఈకి సమాచారం అందించింది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో ఆయా మాడళ్లు నాలుగు శాతం వరకు పెరగనున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో కరెన్సీ హెచ్చుతగ్గుదలకారణంగా సంస్థపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా కొంతమేర ధరలు పెంచినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం సంస్థ ఆల్టో నుంచి మల్టీ-యుటిలిటీ వాహనమైన ఇన్విక్టో మాడల్‌ను దేశీయంగా విక్రయిస్తున్నది. ఇప్పటికే హ్యుందాయ్ మోటర్ రూ.25 వేల వరకు ధరలు పెంచగా, లగ్జరీ కార్ల తయారీ సంస్థయైన మెర్సిడెజ్-బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడీలు తమ వాహన ధరలు పెంచుతున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి కూడా.

### మహీంద్రా, ఎంజీ కూడా..

మహీంద్రా, ఎంజీ మోటర్ కూడా వాహన ధరలను పెంచబోతున్నట్లు ప్రకటించాయి. జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు తెలిపింది. రవాణ ఖర్చులతోపాటు ఇతర ఖర్చులు పెరగడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని పేర్కొంది.

## బంగారం కడ్డీలపై హాల్‌మార్కింగ్!




బంగారం కడ్డీలపై కూడా హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే తెలిపారు. భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ఏర్పాటు చేసిన రత్నాలు-ఆభరణాల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. బంగారు ఆభరణాలపై 2021 నుంచి హాల్‌మార్కింగ్ తప్పనిసరిగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే. వినియోగదారుల ప్రయోజనాలు కాపాడటానికి, ముఖ్యంగా కొనుగోలుదారులకు నాణ్యమైనవి అందించాలనే ఉద్దేశంతో ఈ హాల్‌మార్క్‌ను తప్పనిసరి చేస్తున్నట్లు చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జెమ్స్ అండ్ జ్యూవెల్లరీ రంగం లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. నాలుగేండ్ల క్రితం అమలులోకి వచ్చిన హాల్‌మార్కింగ్ విధానంతో 40 కోట్లకు పైగా బంగారు ఆభరణాలు హాల్‌మార్కింగ్ వేసుకున్నట్లు తెలిపారు. 2023లో 44 బిలియన్ డాలర్లుగా ఉన్న దేశీయ బంగారు, ఆభరణాల మార్కెట్ 2030 నాటికి 134 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందన్న విశ్వాసాన్ని ఆమె వ్యక్తంచేశారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద బంగారం ఎగుమతి కలిగిన భారత్..మొత్తం ఎగుమతుల్లో వీటి వాటా 3.5 శాతంగా ఉన్నదన్నారు. ఇప్పటి వరకు 1.95 లక్షల రిజిస్ట్రర్డ్ జ్యూవెల్లర్లు హాల్‌మార్కింగ్ ఆభరణాలను విక్రయిస్తున్నారు.

## త్వరలో ఐపీఓకు ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా




దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ మేజర్ ఎల్‌జీ అనుబంధ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా త్వరలో ఐపీఓకు రానున్నది. ఇందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ'కి ముసాయిదా పత్రాలు సమర్పించింది. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) రూపంలో ఈ ఐపీఓ జరుగబోతున్నది. రూ.15,237 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళుతోంది. ఈ ఐపీఓలో ఎల్‌జీ ప్రమోటర్ సంస్థ 'ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఐఎన్సీ 10.18 కోట్ల షేర్లు విక్రయిస్తుంది. మోర్గాన్ స్టాన్లీ, యాక్సిస్ క్యాపిటల్, బోఫా సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ బుక్, జేపీ మోర్గాన్ సంస్థలు ఐపీఓ మేనేజర్లుగా వ్యవహరిస్తాయి. దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా ఐపీఓ ద్వారా రూ.27 వేల కోట్ల నిధులు సేకరించిన కొన్ని రోజులకే ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళ్లడం ఆసక్తికర పరిణామం. దేశంలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా.. వాషింగ్ మిషన్లు, టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు విక్రయిస్తున్నది.

# 7.2 కాదు.. 6.6 శాతమే!



### జీడీపీ వృద్ధి అంచనాలకు ఆర్బీఐ కోత
### దేశ ఆర్థిక వ్యవస్థలో మందగమనం ఛాయలు
### ద్రవ్యోల్బణం 4.8 శాతానికి పెరగొచ్చు
### తాజా ద్రవ్యసమీక్షలో రిజర్వ్ బ్యాంక్ కీలక వడ్డీరేట్లు ఈసారీ యథాతథం
### సీఆర్ఆర్ అర శాతం తగ్గింపు

దేశ ఆర్థిక వ్యవస్థలో మందగమనం ఛాయలు.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తాజా ద్రవ్యసమీక్షలో ప్రస్ఫుటంగా కనిపించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను ఆర్బీఐ తగ్గించిన జీడీపీ వృద్ధిరేటు అంచనాలే ఇందుకు నిదర్శనం. ఈసారి 6.6 శాతానికే వృద్ధిరేటు పరిమితం కావచ్చని ఆర్బీఐ పేర్కొన్నది మరి. గతంలో 7.2 శాతంగా ఈ అంచనా ఉండటం గమనార్హం. ఇప్పటికే ఈ జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో దేశ జీడీపీ అధికారిక గణాంకాలు 7 త్రైమాసికాల కనిష్ఠాన్ని తాకుతూ 5.4 శాతంగానే నమోదైన విషయం తెలిసిందే. దీనిపై కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు (సీఈఏ) కూడా ఒకింత ఆందోళన వెలిబుచ్చిన సంగతి విదితమే. కాగా, అకాల వర్షాలు ఆగిపోతే, కేంద్ర ప్రభుత్వం మౌలిక రంగాభివృద్ధికి పెట్టుబడులను పెడుతూపోతే వృద్ధిరేటు తిరిగి పుంజుకోవచ్చన్న ఆశాభావాన్ని శుక్రవారం ద్రవ్యసమీక్ష అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఆయా రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలతో పంటలు దెబ్బతింటున్నాయని, ఇది ద్రవ్యోల్బణాన్ని మరింత ఎగదోయవచ్చన్న ఆందోళననూ కనబర్చారు. ఇదిలావుంటే ఊహించినట్టుగానే తాజా ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలోనూ రెపో రేటు జోలికి ఆర్బీఐ వెళ్లలేదు. ఆరుగురు సభ్యుల ద్రవ్యవిధాన కమిటీలో నలుగురు కీలక వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచేందుకు మొగ్గుచూపారు.

### ధరలు తగ్గవ్

ధరలు ఇప్పట్లో తగ్గేలా లేవని ఆర్బీఐ తేల్చేసింది. ఈ క్రమంలోనే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను రిటైల్ ద్రవ్యోల్బణం అంచనాను పావు శాతానికిపైగా పెంచేసింది. 4.8 శాతంగా ప్రకటించింది. మునుపు ఇది 4.5 శాతంగానే ఉండటం గమనార్హం. ఇక ఆహారోత్పత్తుల ధరలు అదుపులోకి రావడం లేదని, దీంతో ఈ అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలోనూ రిటైల్ ద్రవ్యోల్బణం పెరిగేందుకే అవకాశాలున్నాయని ఆర్బీఐ గవర్నర్ దాస్ చెప్తున్నారు. 5.7 శాతంగా నమోదు కావచ్చన్నారు. అయితే జనవరి-మార్చిలో 4.5 శాతానికి దిగిరావచ్చన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ ఏడాది అక్టోబర్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 6.2 శాతానికి చేరిన సంగతి విదితమే. గత ఏడాది సెప్టెంబర్ తర్వాత ఈ స్థాయికి వెళ్లడం ఇదే తొలిసారి. కూరగాయలు, వంటనూనెలు, పప్పుధాన్యాల రేట్లకు రెక్కలు తొడగడమే ఇందుకు కారణం.

### మ్యూల్‌హంటర్.ఏఐ

ఆర్థిక మోసాలకు తావిస్తున్న మ్యూల్ అకౌంట్లకు అడ్డుకట్ట వేసేందుకు 'మ్యూల్‌హంటర్.ఏఐ'కి శ్రీకారం చుట్టామని, ఇందులో భాగస్వామ్యం కావాలని బ్యాంకులను ఆర్బీఐ కోరింది. డబ్బును ఎరగా చూపి అమాయకుల చేత బ్యాంకుల్లో నేరగాళ్లు తెరిపించే ఖాతాలనే మ్యూల్ అకౌంట్స్ అంటారు. అయితే క్రిమినల్స్ తమ అక్రమార్జనను ఈ ఖాతాల్లో భద్రపర్చుకొని తప్పించుకు తిరుగుతుండటాన్ని ఆర్బీఐ గుర్తించింది. ఈ ఖాతాలను కనిపెట్టి చెక్ పెట్టడంపై దృష్టి పెట్టిన రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్.. మ్యూల్‌హంటర్.ఏఐని అభివృద్ధిపర్చింది. రెండు భారీ ప్రభుత్వ రంగ బ్యాంకులతో కలిసి చేపట్టిన మ్యూల్‌హంటర్.ఏఐ పైలట్ ప్రాజెక్ట్‌లో ఉత్సాహవంతమైన ఫలితాలు వచ్చాయనీ దాస్ చెప్పారు. కాబట్టి బ్యాంకులన్నీ సహకరిస్తే ఈ అక్రమ కార్యకలాపాలకు ఇట్టే చెక్ పెట్టవచ్చన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సైతం మ్యూల్‌హంటర్.ఏఐని వినియోగించుకోవాలని బ్యాంకులకు సూచించింది.

### 4 శాతానికి సీఆర్ఆర్ తగ్గింపు

ద్రవ్యోల్బణం ఒత్తిళ్ల నడుమ కీలక వడ్డీరేట్ల తగ్గింపుల జోలికి వెళ్లలేకపోతున్న ఆర్బీఐ.. ఆర్థిక మందగమనం సంకేతాల మధ్య ఈసారి ద్రవ్యసమీక్షలో నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్)ని తగ్గించింది. తద్వారా మార్కెట్‌లో రుణ లభ్యతను పెంచింది. అర శాతం కోత పెడుతూ 4.5 శాతం నుంచి 4 శాతానికి సీఆర్ఆర్‌ను పరిమితం చేసింది. ఈ నిర్ణయం రెండు విడుతల్లో అమల్లోకి రానుండగా, డిసెంబర్ 14, 28 తేదీల్లో బ్యాంకులకు సీఆర్ఆర్ మిగులు నిధులు అందుబాటులోకి వస్తాయని ఆర్బీఐ గవర్నర్ దాస్ స్పష్టం చేశారు. దీంతో బ్యాంకుల్లోకి అదనంగా రూ.1.16 లక్షల కోట్ల నగదు నిల్వలు రానున్నాయి. 2022 మే 4న సీఆర్ఆర్‌ను 4 శాతం నుంచి 4.5 శాతానికి ఆర్బీఐ పెంచింది. మే 21 నుంచే ఆ నిర్ణయం అమల్లోకి వచ్చింది. అప్పట్నుంచి అది అలాగే ఉన్నది. కాగా, వాణిజ్య బ్యాంకులు తాము కస్టమర్ల నుంచి సేకరించిన డిపాజిట్లలో కొంతమేర బ్యాంక్ వాల్ట్స్‌లో లేదా ఆర్బీఐ వద్ద పెట్టాల్సి ఉంటుంది. ఆ మొత్తాలకు సంబంధించిన నిష్పత్తే సీఆర్ఆర్. ఇప్పుడు బ్యాంకులు తమ డిపాజిట్లలో 4 శాతం పక్కకు పెట్టాల్సి ఉంటుంది. వీటిపైన బ్యాంకులకు ఎలాంటి ఆదాయం ఉండదు. ఖాతాదారుల ప్రయోజనార్థం ఆర్బీఐ సీఆర్ఆర్‌ను అమలుపరుస్తూ ఉంటుంది. కీలక వడ్డీరేట్లు యథాతథం. వరుసగా 11వ ద్రవ్యసమీక్షలోనూ 6.5 శాతం వద్దే రెపో రేటు. ప్రవాసుల విదేశీ కరెన్సీ డిపాజిట్లను ఆకర్షించేందుకు ఆర్బీఐ వాటిపై వడ్డీరేట్లను పెంచింది. ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనమవుతున్న నేపథ్యంలో ఇది ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. వివిధ కాలపరిమితి డిపాజిట్లపై తక్షణమే పెరిగిన వడ్డీరేట్లు అమల్లోకి వచ్చాయి. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా ప్రీ-సాంక్షన్డ్ రుణాలకు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులకూ ఆర్బీఐ అనుమతిచ్చింది. దీంతో రుణాల లభ్యత మరింత సులభతరమైనైట్టెంది. కాగా, త్వరలోనే ఈ నిర్ణయానికి సంబంధించిన మార్గదర్శకాలను రిజర్వ్ బ్యాంక్ విడుదల చేయనున్నది. డాలర్ ముందు రూపీ వెలవెలబోతున్న తరుణంలో విదేశీ వాణిజ్య లావాదేవీల్లో డాలర్ చలామణిని తగ్గించేలా ఏ చర్యల్నీ తీసుకోవడం లేదని ఆర్బీఐ స్పష్టం చేసింది. అయితే డాలర్ పెరుగుదల ప్రభావం వాణిజ్యంపై పడకుండా ఇతర మార్గాల్లో ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నది. కొన్ని దేశాలతో స్థానిక కరెన్సీల్లోనే పరస్పర వాణిజ్య లావాదేవీలకు ఆర్బీఐ కృషి చేస్తున్నది తెలిసిందే.

### తదుపరి ద్రవ్యసమీక్ష వచ్చే ఏడాది ఫిబ్రవరి 5-7 తేదీల్లో.

ధరల గుర్రానికి కళ్లెం వేయాలి: దాస్ వరుసగా 11వ ద్రవ్యసమీక్షలోనూ కీలక వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచిన నేపథ్యంలో వృద్ధిరేటుకు ఊతమిచ్చేలా ఇకనైనా వడ్డీరేట్లను తగ్గించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. దీంతో ద్రవ్యోల్బణం కట్టడే తమ లక్ష్యమని, ధరల గుర్రానికి కళ్లెం వేయడంపైనే ప్రధానంగా దృష్టి పెడుతాంటూ ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ స్పష్టం చేశారు. ఇక ఈ జూలై-సెప్టెంబర్‌లో దేశ జీడీపీ 5.4 శాతానికి పడిపోవడం, అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 6 శాతాన్ని దాటేయడంతో వృద్ధిరేటును పెంచేందుకు, ద్రవ్యోల్బణాన్ని దించేందుకు అవసరమైన అన్ని సాధనాలనూ ఉపయోగిస్తున్నామని దాస్ చెప్పారు.

### మీకు నేను హెడ్‌లైన్ కాను

పదవీకాలం పొడిగింపుపై విలేకరులు అడిగిన ప్రశ్నకు 'ఈ విషయంలో నేను మీకు ఏ హెడ్‌లైన్ ఇవ్వను' అంటూ దాస్ సమాధానాన్ని తోసిపుచ్చారు. ఈ నెల 10తో ఆర్బీఐ గవర్నర్‌గా దాస్ పదవీకాలం ముగియనున్నది. ఇప్పటికే దాస్ టెన్యూర్‌ను కేంద్ర ప్రభుత్వం మూడేండ్లు పెంచిన విషయం తెలిసిందే. 2021లో పదవీకాలం నెల రోజుల్లో ముగుస్తుందనగా పొడిగించారు. ఆర్బీఐ గవర్నర్‌గా ఉర్జిత్ పటేల్ రాజీనామాతో దాస్ వచ్చిన సంగతి విదితమే. ఇక ఆర్బీఐ చరిత్రలో అత్యధిక కాలం గవర్నర్‌గా పనిచేసినవారి జాబితాలో బెనగల్ రామారావు తర్వాత దాస్‌దే స్థానం. ఆర్బీఐ తదుపరి గవర్నర్ ఎవరన్నది ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలతో కూడిన కమిటీ నిర్ణయిస్తుంది.

### ఎవరేమన్నారు?

ఈసారి ద్రవ్యసమీక్షలో దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థకు కలిసొచ్చే నిర్ణయాలనే ఆర్బీఐ ప్రకటించింది. సీఆర్ఆర్ తగ్గింపు, విదేశీ కరెన్సీ డిపాజిట్లపై వడ్డీరేట్ల పెంపు, పూచీకత్తులేని వ్యవసాయ రుణాల పరిమితిని పెంచడం బాగుంది.

# మార్కెట్లోకి హోండా థర్డ్ జనరేషన్ అమేజ్ రూ.7.99 లక్షల నుంచి ప్రారంభం




ప్రముఖ కార్ల తయారీ సంస్థ హోండా ఇండియా తన థర్డ్ జనరేషన్ సబ్ కంపాక్ట్ అమేజ్ కారు దేశీయ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.7.99 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమై రూ.10.89 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ పలుకుతుంది. ఇవీ ఇంట్రడ్యూసరీ ధరలు అని, 45 రోజుల వరకూ బుకింగ్ చేసుకునే వారికి ఈ ధరలు వర్తిస్తాయి. వీ, వీఎక్స్, జడ్ఎక్స్ వేరియంట్లలో న్యూ అమేజ్ లభిస్తుంది. న్యూ మారుతి సుజుకి డిజైర్, హ్యుండాయ్ ఔరా, టాటా టైగోర్ వంటి పాపులర్ కంపాక్ట్ సెడాన్‌లతో పోటీ పడుతుంది. సెకండ్ లెవల్ అడాస్ షూట్ తో వస్తున్న హోండా అమేజ్ అత్యంత పాపులర్ కారు. కొల్లిషన్ మిటిగేషన్ బ్రేకింగ్, ఆటో హై బీం, అడ్వాన్స్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ కీపింగ్ అసిస్ట్, రోడ్ డిపార్చర్ మిటిగేషన్ తదితర ఫీచర్లు ఉన్నాయి. ఆసక్తి గల కస్టమర్లు ఆన్‌లైన్‌లో గానీ, సమీప డీలర్ల వద్ద గానీ బుక్ చేసుకోవచ్చు. 2025 జనవరి నుంచి డెలివరీలు ప్రారంభిస్తారు. హోండా న్యూ అమేజ్ కారు 1.2 లీటర్ల, ఫోర్ సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ తదితర ఫీచర్లు ఉంటాయి. హోండా లేన్ వాచ్ కెమెరా ఉంటుంది. ఇది బ్లైండ్ స్పాట్ మానిటర్ మాదిరిగా పని చేస్తుంది.

### హోండా అమేజ్ వీ వేరియంట్ ఇలా

హోండా అమేజ్ వీ వేరియంట్ ఎంట్రీ లెవెల్ కారు. పవర్ అడ్జస్టబుల్, బాడీ కలర్డ్ ఓఆర్వీఎంస్ విత్ ఎల్ఈడీ టర్న్ ఇండికేటర్స్, 8-అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ విత్ వైర్ లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే, సెమీ డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్, 7- అంగుళాల ఎంఐడీ ఉంటాయి. వాయిస్ కమాండ్స్, 4-స్పీకర్ సౌండ్ సిస్టమ్, మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్, స్టీరింగ్ మౌంటెడ్ కంట్రోల్స్, 4-స్పీకర్ సౌండ్ సిస్టమ్, టిల్ట్ స్టీరింగ్ అడ్జస్ట్, 14 అంగుళాల స్టీల్ వీల్స్ విత్ కవర్స్, ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్ లైట్స్ విత్ ఎల్ఈడీ డీఆర్ఎల్స్, ఎల్ఈడీ టెయిల్ లైట్స్, షార్క్ ఫిన్ యాంటినా ఉంటాయి. హోండా అమేజ్ వీ వేరియంట్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ రూ.8 లక్షలు (ఎక్స్ షోరూమ్), సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ రూ.9.20 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఫ్యాబ్రిక్ అప్ హోల్‌స్టరీ, రేర్ ఆర్మ్ రెస్ట్ విత్ కప్ హోల్డర్స్, పెడల్ షిఫ్టర్స్ (సీవీటీ), కీ లెస్ ఎంట్రీ, ఎలక్ట్రికల్ ట్రంక్ లాక్ విత్ కీలెస్ రిలీజ్, ఆల్ ఫోర్ పవర్ విండోస్, 6 ఎయిర్ బ్యాగ్స్, ఏబీఎస్ విత్ ఈబీడీ, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ (ఈఎస్సీ), ట్రాక్షన్ కంట్రోల్, డే / నైట్ ఇన్ సైడ్ రేర్ వ్యూ మిర్రర్, 3- పాయింట్ సీట్ బెల్ట్స్, హెడ్ రీస్ట్రెయింట్స్ ఫర్ ఆల్ సీట్స్, హిల్ స్టార్ట్ అసిస్ట్, ఐసోఫిక్స్ చైల్డ్ సీట్ మౌంట్స్, రేర్ పార్కింగ్ సెన్సర్లు అండ్ కెమెరాలు ఉంటాయి.

### హోండా అమేజ్ వీఎక్స్ ఇలా

హోండా అమేజ్ మిడ్ స్పెషిఫికేసన్ వీఎక్స్ ట్రిమ్ కారు మాన్యువల్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ రూ.9.10 లక్షలు (ఎక్స్ షోరూమ్), సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ రూ.10 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. అదనంగా ఎల్ఈడీ ప్రొజెక్టర్ ఫాగ్ లాంప్స్, 15-అంగుళాల అల్లాయ్ వీల్స్, పవర్ ఫోల్డింగ్ వింగ్ మిర్రర్స్ తోపాటు సాటిన్ మెటాలిక్ గార్నిష్ ఆన్ డాష్ బోర్డ్, పుష్ స్టార్ట్ అండ్ స్టాప్ బటన్, ఆటో హెడ్ ల్యాంప్స్, వైపర్స్, రేర్ డీఫాగర్, రిమోట్ ఇంజిన్ స్టార్ట్ (సీవీటీ), ఆటో క్లైమేట్ కంట్రోల్ విత్ మ్యాక్స్ కూల్ మోడ్, రేర్ ఏసీ వెంట్స్, వైర్ లెస్ చార్జర్, కనెక్టెడ్ కార్ టెక్ విత్ అలెక్సా కంపాటిబిలిటీ, టూ అడిషనల్ ట్వీటర్లు, రేర్ వ్యూ కెమెరా, లేన్ వాచ్ కెమెరా ఉంటాయి.

### రూ.9.70 లక్షల నుంచి అమేజ్ జడ్ఎక్స్

టాప్ స్పెక్ జడ్ఎక్స్ ట్రిమ్ కారు డ్యుయల్ టోన్ 15-అంగుళాల వీల్స్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్ వంటి హోండా సెన్స్ అడాస్ ఫీచర్లు, ఆటోమేటిక్ ఎమర్జెన్సీ బ్రేకింగ్ సిస్టమ్, లేన్ కీపింగ్ అసిస్ట్, ఆటో హై బీం తదితర ఫీచర్లు ఉంటాయి. రేడియంట్ రెడ్ మెటాలిక్, ఒబ్సిడియాన్ బ్లూ పెరల్, గోల్డెన్ బ్రౌన్ మెటాలిక్, మీటరాయిడ్ గ్రే మెటాలిక్, లునార్ సిల్వర్ మెటాలిక్, ప్లాటినం వైట్ పెరల్ రంగుల్లో అమేజ్ కారు లభిస్తుంది. 1.2 లీటర్ల 4-సిలిండర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ విత్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ వేరియంట్లలో లభిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 90 హెచ్పీ విద్యుత్ %-% 110 ఎన్ఎం టార్చ్ వెలువరిస్తుంది. సీవీటీ మోడల్ కారు లీటర్ పెట్రోల్ పై 19.46 కి.మీ, 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్ 18.65 కి.మీ మైలేజీ ఇస్తుంది. మూడేండ్లు స్టాండర్డ్ వారంటీతోపాటు దాన్ని అపరిమిత దూరంతోపాటు ఏడేండ్ల వరకూ పొడిగించుకునే అవకాశం ఉంటుంది. అప్ రైట్ గ్రిల్లె, ట్విన్ పాడ్ ప్రొజెక్టర్ హెడ్ లైట్స్, సింపుల్ అండ్ నీట్ బంపర్ డిజైన్ విత్ ప్రొజెక్టర్ ఫాగ్ ల్యాంప్స్ తదితర ఫీచర్లు ఉంటాయి.

## కొత్త కలర్ ఆప్షన్‌లో మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా మోటరోలా ఎడ్జ్ 50 నియో



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్లు కొత్త కలర్ ఆప్షన్ లో తీసుకొస్తున్నది. పాంటోన్ కలర్ మొచ్చా మౌజ్ రంగులో వచ్చే ఏడాది వస్తాయని తెలిపింది. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ 6.9 అంగుళాల ఫుల్ హెచ్డీం ఎల్టీపీఓ పోలెడ్ మెయిన్ డిస్ ప్లే, 4-అంగుళాల కవర్ స్క్రీన్, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్ 6.4 అంగుళాల ఫ్లాట్ ఎల్టీపీఓ పోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటాయి. మొచ్చా మౌజ్ కలర్ ఆప్షన్ లో వస్తున్న మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్లు సెలెక్టెడ్ గ్లోబల్ మార్కెట్లలో మాత్రమే లభిస్తాయి. భారత్ మార్కెట్లో లభిస్తుందా? లేదా? అన్న సంగతి వెల్లడి కాలేదు. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ మిడ్ నైట్ బ్లూ, స్ప్రింగ్ గ్రీన్, పీచ్ ఫజ్ కలర్ ఆప్షన్లు, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్ నాటికల్ బ్లూ, పయోంకియా, లాట్టే, గ్రిసైల్లె షేడ్స్ లో ఆవిష్కరించారు. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.99,999లకు లభిస్తుంది. 6.9 అంగుళాల ఫుల్ హెచ్డీం మెయిన్ స్క్రీన్, 4 అంగుళాల ఔటర్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ ఎస్వోసీ, 45 వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 4000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. డ్యుయల్ 50-మెగా పిక్సెల్ రేర్ కెమెరాలు, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32-మెగా పిక్సెల్ కెమెరా ఉంటాయి.

# ఆపరేషన్ దుర్గం చెరువు



సైకో ఇచ్చిన వన్ మినిట్ టాస్క్‌ను సక్సెస్‌ఫుల్‌గా కంప్లీట్ చేశాడు ఇన్‌స్పెక్టర్ రుద్ర.ఇంతలో దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి మీద ఓ పిల్లాడు వేలాడుతున్నట్టు రుద్రకు సమాచారం వచ్చింది. దీంతో టీమ్‌తో అక్కడికి ప్రయాణమయ్యాడు. దారిలో వెళ్తున్న రుద్రకు 'ఆ పిల్లాడిని మామూలుగా వదిలేస్తే కిక్ ఏముంది చెప్పు??' అన్న సైకో మాటలే మెదడులో గిర్రున తిరుగుతున్నాయ్. అంటే, నెక్స్ట్ విడిచిపెట్టే పిల్లాడిని అంత ఈజీగా సైకో వదిలిపెట్టడని అర్థమైపోయింది. పది నిమిషాల్లో దుర్గం చెరువు వచ్చింది. కేబుల్ బ్రిడ్జి మీదినుంచి ఓ పెద్ద సంచిలో ఓ పిల్లాడిని ఎవరో వేలాడదీశారు. అయితే, సంచిలో ఎలాంటి కదలికలూ కనిపించలేదు. బ్రిడ్జి మీదినుంచి వేలాడుతున్న పిల్లాడిని ఎందుకు పైకి లాగలేదని రుద్ర అక్కడ ఉన్న సిబ్బందిని గద్దించాడు. దీంతో సంచికి కట్టిన తాడు మొదట్లో ఓ లెటర్ అతికించి ఉందన్న విషయాన్ని రుద్రకు చెప్పారు అక్కడి కానిస్టేబుల్స్. బ్రిడ్జ్ మీదికి ఏ వాహనాలూ రాకుండా ట్రాఫిక్‌ను మళ్లించి ఆ లెటర్ చదవడం ప్రారంభించాడు.

'హలో రుద్రా.. పిల్లల్లో ఒకడిని ఈ సంచిలో పెట్టి వేలాడదీసింది నేనే. సీసీటీవీ ఫుటేజీ వగైరా అంటూ టైమ్ వేస్ట్ చేసుకోకుండా నేను ఇచ్చే రెండు పజిల్స్‌ను నిమిషంలో సాల్వ్ చెయ్యి. ఒకవేళ జవాబు తప్పుగా చెప్పినా లేక, ఇన్‌టైమ్‌లో ఆన్సర్ చేయలేకపోయినా.. పిల్లాడికి కట్టిన తాడు దానంతట అదే ఊడిపోతుంది. పిల్లాడు అంతెత్తు నుంచి నీటిలో పడిపోతాడు. పాపం.. మత్తులో ఉన్నాడు కదా.. ఈత కొట్టే అవకాశం కూడా ఉండదు. మరో విషయం.. నీ పోలీసు బుద్ధితో ఇప్పుడే పిల్లాడిని విడిపించుకోవాలని చూస్తావేమో! ఆ ప్రయత్నం చేస్తే.. అబ్బాయే కాదు.. మొత్తం బ్రిడ్జి పేలిపోతుంది. మరి ఈ 'ఆపరేషన్ దుర్గం చెరువు'ను సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేస్తావా?' అంటూ లెటర్ ముగించాడు సైకో. ఇంతలో ఆకాశం నుంచి ఓ డ్రోన్ ద్వారా ఓ లెటర్ రుద్ర ముందు పడింది. దాన్ని తెరిచి చదవడం ప్రారంభించాడు రుద్ర. 'మిస్టర్ రుద్రా.. ఇప్పుడు టైమ్ రాత్రి 10.20 గంటలు. 10.30 గంటల నుంచి 10.31 గంటల వరకూ అంటే ఒక్క నిమిషంలో నేను అడిగే పజిల్‌కు నువ్వు ఆన్సర్ చేయాలి. క్వశ్చన్లు సరిగ్గా 10.30 గంటలకు ఈ డ్రోన్ నుంచి ఓ లెటర్ రూపంలో కింద పడతాయి. నువ్వు ఆన్సర్స్‌ను డ్రోన్‌లోని వాయిస్ రికార్డర్‌కు వినిపించేంత గట్టిగా ఒక్క నిమిషంలో చెప్పాలి. సమాధానం కరెక్ట్ అయితే.. పిల్లాడు, బ్రిడ్జి రెండూ సేఫ్.. లేదంటే.. పిల్లాడు, బ్రిడ్జ్ రెండూ ఫినిష్! వెయిట్ ఫర్ మై క్వశ్చన్స్' అని రాసి ఉంది. దీంతో రుద్ర హార్ట్‌బీట్ మరింతగా పెరిగింది. సమయం.. రాత్రి 10.30 గంటలు. డ్రోన్ నుంచి ఓ లెటర్ కిందపడింది. అందులో ఇలా ఉంది.. 'రుద్రా.. మొదటి ప్రశ్న.. సునందకు నలుగురు కూతుళ్లు. ప్రతీ కూతురికి ఒక బ్రదర్ ఉన్నాడు. ఇప్పుడు సునందకు ఎంతమంది పిల్లలు ఉన్నారో.. సంచిలో ఉన్న ఈ అబ్బాయి ఇంట్లో కూడా అంతమంది ఉంటారు. ఈ అబ్బాయి ఎవరి కొడుకు? రెండో ప్రశ్న.. కుడి చెయ్యి చేసే ప్రతీ పనిని.. ఎడమ చెయ్యి కూడా చేయగలదు. అయితే ఒక్కపని తప్ప. అదేంటో గట్టిగా అరిచి చెప్పు' అని ఉంది. ప్రశ్నలు చదవడానికే అర నిమిషం పూర్తయింది. దీంతో అప్రమత్తమైన రుద్ర.. ఐదుగురి పిల్లల పేరెంట్స్‌ను వెంటనే పిలిచి.. ఎవరింట్లో ఎంతమంది ఉంటారో అడిగాడు. మొదటి వ్యక్తి 8, రెండో వ్యక్తి 9, మూడోవ్యక్తి 5, నాలుగో వ్యక్తి 6, ఐదో వ్యక్తి ఏడుగురు అని సమాధానం చెప్పారు. దీంతో సంచిలో ఉన్న పిల్లాడు ఎవరి కొడుకో రుద్ర గట్టిగా అరిచి చెప్పాడు. ఇంకో పది సెకండ్ల టైమ్ మాత్రమే మిగిలి ఉంది. కుడి చెయ్యి-ఎడమ చెయ్యి పజిల్‌కు ఆన్సర్ ఏంటో రుద్రకు స్ఫురించట్లేదు. ఏమైతుందోనని అంతా ఒకటే టెన్షన్. ఇంతలో ఏదైతే అదైందని తాను అప్పటికప్పుడు అనుకొన్న ఆన్సర్‌ను గట్టిగా అరిచి చెప్పాడు రుద్ర. అయితే, గాలి గట్టిగా వీయడంతో వాయిస్ రికార్డర్‌కు ఆ శబ్దం వినబడలేదు. దీంతో మరో మూడు సెకండ్లు ఉందనగా.. రుద్ర మళ్లీ గట్టిగా అరిచి రెండో పజిల్ ఆన్సర్ చెప్పాడు. టైమ్ పూర్తయ్యింది. తాను చెప్పిన ఆన్సర్లు కరెక్ట్.. అవునా? కాదా? అని రుద్రతో పాటు అందరూ టెన్షన్‌తో ఎదురు చూస్తున్నారు.

రెండు నిమిషాల తర్వాత మరో డ్రోన్ అక్కడికి వచ్చి ఓ లెటర్‌ను కిందకు విసిరేసింది. 'బ్రిలియంట్ రుద్ర. నా రెండు పజిల్స్‌కు నువ్వు కరెక్ట్‌గా ఆన్సర్ చేశావ్. సో.. ఆపరేషన్ దుర్గం చెరువు సక్సెస్. ఇక ఈ పిల్లాడిని నువ్వు తీసుకెళ్లొచ్చు. అయితే, ఈ పిల్లాడిని నువ్వు వాళ్ల ఇంటికి తీసుకెళ్తావా? లేక శ్మశానానికా? మరిన్ని వివరాల కోసం.. నీ మొబైల్‌లో మెసేజ్ చూడు' అని ఆ లెటర్‌లో ఉంది. అది చదవగానే రుద్ర కాళ్లకింద భూకంపం వచ్చినంత పనైంది. అంతలోనే ఓ ఇంటర్నెట్ స్పామ్ నంబర్ నుంచి అప్పుడే రుద్ర ఫోన్‌కు మెసేజీ డెలివరీ అయ్యింది. కంగారుగా ఓపెన్ చేశాడు రుద్ర 'హాయ్ రుద్రా.. టెన్షన్ అంటే ఏంటో మొదటిసారి చూస్తున్నావా? ఇది జస్ట్ ఫస్ట్ రౌండ్ మాత్రమే. అసలు ఆట ముందు ఉంది. ఈ పిల్లాడికి నేను ఓ ఇంజెక్షన్ ఇచ్చా. అయితే, ఎలాంటి విషాన్ని, మందును, కనీసం నీళ్లను కూడా నేను ఆ బాబు ఒంట్లోకి ఎక్కించలేదు. అయినప్పటికీ కొద్దిసేపట్లో అతను చనిపోతాడు. అసలేం జరిగిందో టెస్టులు చేసి డాక్టర్లు తెలుసుకొనే లోపే పిల్లాడి ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి. అందుకే, ఈ బాబును డైరెక్టుగా శ్మశానానికి తీసుకుపో.. లేదు. కాపాడతా అంటావా? అయితే, నా ఇన్ఫర్మేషన్‌లోనే ఆన్సర్ ఉంది. దమ్ముంటే కాపాడుకో' అని ఆ మెసేజీలో ఉంది. దీంతో కంగారు పడిపోయిన రుద్ర.. హుటాహుటిన పిల్లాడిని హాస్పిటల్‌కు తీసుకెళ్లాడు. టెస్టులకు సమయం పడితే, పిల్లాడి ప్రాణాలకే ప్రమాదం అని గ్రహించిన రుద్ర.. సైకో ఇచ్చిన ఇన్ఫర్మేషన్‌ను డీకోడ్ చేసి అసలు సమస్యేంటో డాక్టర్స్‌కు చెప్పాడు. దీంతో ఆ డైరెక్షన్‌లోనే టెస్టులు చేసిన వైద్యులు సమస్య అదే అని కనిపెట్టారు. సకాలంలో వైద్యం చేయడంతో పిల్లాడు ప్రాణాలతో బతికి బయటపడ్డాడు. ఇంతకీ, సైకో అడిగిన రెండు పజిల్స్‌కు సమాధానమేంటి? పిల్లాడికి సైకో ఏ ఇంజెక్షన్ ఇచ్చినట్టు? దాన్ని రుద్ర ఎలా కనిపెట్టినట్టు??

**సమాధానం:** మొదటి పజిల్‌లో సునందకు నలుగురు కూతుళ్లు అని సైకో చెప్పాడు. ప్రతీ కూతురికి ఒక బ్రదర్ అని కూడా చెప్పాడు. అంటే ఈ లెక్కన సునందకు నలుగురు కూతుళ్లు, ఒక కొడుకు. అంటే సునందకు మొత్తం ఐదుగురు సంతానం. మూడో వ్యక్తి ఐదుగురు అన్నాడు. అంటే అతనే పిల్లాడి తండ్రి. ఇక, రెండో పజిల్‌లో కుడి చెయ్యి చేసే ప్రతీ పనిని.. ఎడమ చెయ్యి కూడా చేయగలదు. అయితే ఒక్కపని తప్ప అని సైకో అడిగాడు. ఎడమ చెయ్యి తన మోచేతిని తాకలేదు. అయితే, కుడి చెయ్యి ఎడమ చెయ్యి మోచేతిని తాకగలదు. ఇదే ఆన్సర్. దీన్ని రుద్ర కరెక్ట్‌గా చెప్పాడు. ఇక, ఎలాంటి విషాన్ని, మందును, కనీసం నీళ్లను కూడా లేని ఇంజెక్షన్‌ను పిల్లాడికి ఇచ్చానని సైకో చెప్పాడు. అంటే పిల్లాడికి సైకో ఎయిర్ ఎంబ్లాయిజమ్ (రక్త నాళాల్లోకి గాలిని ఎక్కించడం) చేశాడని రుద్ర కనిపెట్టాడు. డాక్టర్లకు ఆ విషయాన్ని చెప్పడంతో సకాలంలో చికిత్స అంది పిల్లాడు బతికి బయటపడ్డాడు.

# బంజారాలకు పదవేది?

ఇరవై ఏండ్ల పోరాట ఫలితంగా బంజారాలకు 1976లో విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు దక్కాయి. నాటి నుంచి కాంగ్రెస్ పాలనలో మంత్రిమండలికి బంజారా జాతి ప్రాతినిధ్యం వహించింది తొమ్మిదేండ్ల ఐదు నెలలు మాత్రమే. టీడీపీ పదిహేడు ఏండ్ల పాలనలో 1989లో ఎన్టీ రామారావు మంత్రివర్గంలో అజ్మీరా చందులాల్‌కు మంత్రిగా అవకాశం దక్కింది. ఆ తర్వాత 1995-2004 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఏనాడూ బంజారా జాతికి తన మంత్రిమండలిలో అవకాశం ఇవ్వలేదు. ఇప్పుడు ఆయన దారిలోనే తన శిష్యుడు రేవంత్‌రెడ్డి కూడా నడుస్తుండటం గమనార్హం. తెలంగాణలో సుమారు ఏడు శాతం జనాభా ఉన్న బంజారాలకు మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం లేని సందర్భాలు రెండే రెండు. ఒకటి, చంద్రబాబు హయాంలో, రెండు ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రజాపాలనలో. బంజారా ఓట్లను వాడుకొని అధికారం చేపట్టిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు బంజారాల గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తున్నారు. తన మంత్రిమండలిలో బంజారాలకు అవకాశం ఇవ్వకపోవడమే అందుకు నిదర్శనం. పద్నాలుగేండ్ల పాటు తెలంగాణ ఉద్యమంలో బంజారా జాతి కేసీఆర్ వెన్నంటే నిలిచింది. ఆ తర్వాత కూడా పదేండ్ల పాటు గిరిజన బిడ్డలు గులాబీ జెండాకు అండగా నిలబడ్డారు. ఈ విషయాన్ని గ్రహించిన కేసీఆర్ రెండు పర్యాయాలు తన మంత్రివర్గంలో బంజారాలకు అవకాశం కల్పించారు. మొదటి పర్యాయం అజ్మీరా చందులాల్, బీఆర్ఎస్ రెండోసారి అధికారం చేపట్టాక సత్యవతి రాథోడ్ మంత్రులుగా బంజారా జాతికి ప్రాతినిధ్యం వహించారు. ఇద్దరు కలిసి ఏడేండ్ల 9 నెలల పాటు మంత్రులుగా సేవలందించారు.

బీఆర్ఎస్ పాలనలో బంజారాల అభ్యున్నతికి కేసీఆర్ ఎంతో కృషి చేశారు. ప్రభుత్వం తరఫున నిధులు కేటాయించి బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని నిర్వహించారు. బంజారాహిల్స్‌లో సేవాలాల్ పేరిట ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించారు. 'మా తండాలో మా రాజ్యం' కలను సాకారం చేస్తూ తండాలు, గూడేలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి స్వయం పాలనకు పునాది వేశారు. ఎస్టీ రిజర్వేషన్లను 10 శాతానికి పెంచారు. ఢిల్లీలో ప్రభుత్వ అధికార ప్రతినిధిగా రిటైర్డ్ ఐఏఎస్ రామచంద్ర తేజావత్‌ను నియమించారు. గవర్నర్ కోటాలో రాములు నాయక్‌కు ఎమ్మెల్సీగా అవకాశమి చ్చారు. నాతోపాటు గాంధీ నాయక్, వాలియా నాయక్‌లకు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లుగా అవకాశం కల్పించారు. టీఎస్‌పీఎస్సీ సభ్యులుగా డాక్టర్ చంద్రావతి



రమావత్ ధన్‌సింగ్ నాయక్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులుగా రాంబల్ నాయక్, రాంబాబు నాయక్, సమాచార కమిషనర్‌గా గుగులోతు శంకర్ నాయక్‌లకు అవకాశం ఇచ్చి బంజారా జాతిని గౌరవించారు. అంతేకాదు, 70 ఏండ్ల స్వతంత్ర భారత్‌లో ఎన్నడూ వెలుగులకు నోచుకోని తండాల్లో 24 గంటల కరెంట్‌ను సరఫరా చేశారు. రాష్ట్రంలోని 58 నియోజకవర్గాల్లో బంజారా ఆత్మగౌరవ భవనాలను నిర్మించారు. గురుకుల పాఠశాలలు, కళాశాలలు నిర్మించి గిరిజన జాతి ఉన్నతికి తోడ్పడ్డారు. నాలుగు లక్షల ఎకరాల పోడు పట్టాలు పంచిపెట్టిన కేసీఆర్‌ను బంజారా జాతి ఎప్పటికీ మర్చిపోదు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మాయమాటలను నమ్మి, ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై అందరిలాగానే గిరిజన జాతి కూడా మోసపోయింది. రేవంత్ ప్రభుత్వం ఏర్పడటంలో 30-45 నియోజకవర్గాల్లోని గిరిజనుల ఓట్లు కీలకపాత్ర పోషించాయి. కానీ, రేవంత్‌రెడ్డి మాత్రం నేడు తన మంత్రిమండలిలో బంజారాల గళం లేకుండా చేశారు. కేసీఆర్ సర్కారు అమలు చేసిన సంక్షేమ పథకాలను నిలిపివేసి, గిరిజనులను నమ్మించి మోసం చేశారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్‌ను బొందపెట్టేందుకు యావత్ బంజారా జాతి సిద్ధంగా ఉన్నది.

# నోటి క్యాన్సర్ హెచ్చరికలు



ప్రపంచవ్యాప్తంగా నోటి క్యాన్సర్ కేసుల సంఖ్య పెరుగుతున్నది. నోరు, పెదవులు, నాలుక, గొంతు భాగాల్లో నోటి క్యాన్సర్ ప్రభావం చూపుతుంది. ఏటా వేలాది మంది ఉసురు తీస్తున్నది. తొలి దశలో వ్యాధిని గుర్తించడమే చికిత్సకు, రోగి త్వరగా కోలుకోవడానికి కీలకంగా నిలుస్తుంది. లక్షణాలు గుర్తించకపోతే క్యాన్సర్ నిర్ధారణ ఆలస్యమైపోతుంది. కాబట్టి, నోటి క్యాన్సర్ ముప్పు తగ్గించుకోవడానికి కొన్ని హెచ్చరికలు కనిపిస్తాయి. వాటినినిర్లక్ష్యం చేయకూడదు.

**నోట్లో పుండ్లు :** నోట్లో ఏర్పడిన పుండ్లు రెండు వారాల్లోగా తగ్గకపోతే అనుమానించాల్సిందే. అయితే, కొన్నిసార్లు పుండ్లు త్వరగా తగ్గిపోయినప్పటికీ, క్యాన్సర్ మాత్రం అలాగే ఉండిపోతుంది. ఈ పుండ్లు పెదవులు, చిగుళ్లు, బుగ్గల లోపలి భాగంలో కనిపిస్తాయి. వీటినుంచి రక్తం కారొచ్చు. లేదంటే ఇబ్బందికరంగా అనిపించవచ్చు. దంత వైద్యుణ్ని కలిసి పరీక్ష చేయించుకోవడం వ్యాధిని తొలిదశలో గుర్తించడానికి వీలు కనిపిస్తుంది.

**మొద్దుబారడం, నొప్పి :** నోట్లో ఎడతెగకుండా నొప్పి, మొద్దుబారినట్టు ఉండటం, నోరు, గొంతు, పెదవుల భాగాల్లో మంటగా అనిపించడం నోటి క్యాన్సర్‌కు సంకేతం కావొచ్చు. వీటిని సాధారణంగా దంత సమస్యలుగానో, నరాల సమస్యలుగానో పొరబడుతుంటారు.

**మింగడంలో ఇబ్బంది :** మింగడం, నమలడం, నాలుక, దవడ కదపడంలో ఇబ్బందిగా ఉంటే తేలిగ్గా తీసుకోకూడదు. ఇది నోటి క్యాన్సర్ తొలిదశ సంకేతం కావొచ్చు. గొంతులో గడ్డలా అనిపిస్తుంది. దీంతో ఆహారం లోపలికి వెళ్లడం ఇబ్బందిగా ఉంటుంది. యాసిడ్ రిఫ్లక్స్, ఇతర ఇన్ఫెక్షన్ల వల్ల కూడా ఇలా జరుగుతుంది. కానీ, ఎక్కువ రోజులు సమస్య కొనసాగితే నిర్లక్ష్యం చేయకూడదు.

**నోటి దుర్వాసన :** నోటి దుర్వాసనను చాలామంది మామూలు విషయంగా భావిస్తారు. అయితే, ఇది ఎక్కువ కాలంపాటు కొనసాగితే జాగ్రత్త వహించాలి. నోటి దుర్వాసన నోటి క్యాన్సర్‌కు తొలిదశ సంకేతం కూడా అవ్వొచ్చు.

**గడ్డలు, వాపులు :** నోరు, మెడ, దవడల్లో గడ్డలు, మందపాటి ప్యాచెస్, వాపు లాంటివాటిని అంతగా పట్టించుకోరు. తెలుపు, ఎరుపు ప్యాచ్‌ల రూపంలో నోటి క్యాన్సర్ లక్షణాలు బయల్పడతాయి. గడ్డల రూపంలోనూ ఉంటాయి. కాబట్టి, క్రమం తప్పకుండా నిపుణులను సంప్రదిస్తే నోటి క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించవచ్చు.

**తగ్గించుకోవడం ఎలా :** ఒక లక్ష మందిలో 11 మందికి వారి జీవితకాలంలో నోటి క్యాన్సర్ అభివృద్ధి చెందే ముప్పు ఉంటుంది. పురుషుల్లో ఈ రిస్క్ ఎక్కువ. దీనికి కొన్ని కారణాలు ఉన్నాయి.

**ధూమపానం:** పొగాకు ఏ రూపంలో తీసుకున్నా నోటి క్యాన్సర్ రావొచ్చు. కాబట్టి, పొగతాగడం, జర్దాలాంటివి తినడం పూర్తిగా మానేయాలి.

**మద్యపానం:** నోటి క్యాన్సర్ సహా అన్ని రకాల క్యాన్సర్లు ఆల్కహాల్ సేవనం ద్వారా వస్తాయి. కాబట్టి పరిమితికి మించిన మద్యపానం మంచిది కాదు.

పెదవులకు సన్‌బ్లాక్: సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల (యూవీ రేస్) బారినుంచి కాపాడుకునేందుకు పెదవులకు సన్‌బ్లాక్ అప్లయి చేయడం ద్వారా నోటి క్యాన్సర్ ముప్పు తగ్గించుకోవచ్చు.

**హెచ్‌పీవీ నుంచి రక్షణ:** హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) కూడా నోటి క్యాన్సర్‌కు ఓ కారణం. టీకాలు, ఇతర జాగ్రత్తల ద్వారా హెచ్‌పీవీ బారినపడకుండా చూసుకోవాలి.

**ఆరోగ్యమే మహాభాగ్యం :** క్రమం తప్పకుండా దంతాల పరీక్ష చేయించుకోవాలి. దంత వైద్యులు నోటి క్యాన్సర్ తొలిదశ సంకేతాలను గుర్తించగలుగుతారు. తొలిదశలో గుర్తించడమే చికిత్సలో కీలకం. కాబట్టి, లక్షణాలను గమనించిన వెంటనే వైద్య సహాయం పొందాలి. తరచుగా స్క్రీనింగ్ చేయించుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలి. నోటి ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకోవాలి. పండ్లు, కూరగాయలను భోజనంలో చేర్చుకోవాలి.

## ఆధునాతన పంట విధానాలతో అధిక దిగుబడులు : వ్యవసాయ శాస్త్రవేత్తలు



ఆధునాతన పంట విధానాలతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రియా, సుధీర్, శ్రీకృష్ణ, దిలీప్ అన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడ గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం, కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధనా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్‌పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ప్రధానంగా రైతులలో అభివృద్ధి చెందిన వ్యవసాయ సాంకేతికత, స్థిరమైన వ్యవసాయ విధానాల ద్వారా దిగుబడిని, ఆదాయాన్ని పెంచవచ్చని వివరించారు. అధిక దిగుబడి, అధిక లాభం కలిగించే తోటల సాంకేతికతలు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు, ఆటోమేషన్ వంటి ఆధునిక సాంకేతికత ప్రయోగాలపై రైతులకు వివరించారు. వ్యవసాయం, వనరుల సమర్థ వినియోగం, పంట ఆరోగ్యంపై నిఘా, ఆటోమేటెడ్ నీటి పారుదల వ్యవస్థలు, మెరుగైన వ్యవసాయ విధానాల గురించి నిపుణులు వివరించారు. ఇందులో ముఖ్యంగా రైతుల పొలాల నుంచి మట్టి నమూనాలను శాస్త్రీయంగా సేకరించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటేశం, ఏఈవో గీత, ఉద్యానవన శాఖ అధికారి కీర్తికృష్ణ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పాలకూర జ్యూస్‌ను తాగుతున్నారా..? అయితే ఈ జాగ్రత్తలను పాటించాల్సిందే..!



పాలకూర మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటుంది. పాలకూరతో చేసే వంటలను అందరూ ఎంతో ఇష్టంగా తింటారు. దీంతో అనేక కూరలు, ఇతర వంటకాలను చేయవచ్చు. ఆరోగ్యంగా ఉండాలంటే పాలకూరను తరచూ తినాలని పోషకాహార నిపుణులు కూడా చెబుతుంటారు. పాలకూరలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. దీన్ని పోషకాలకు నెలవుగా అభివర్ణిస్తుంటారు. పాలకూరను రోజూ తినడం కన్నా జ్యూస్ చేసి తాగితే మేలు అని చాలా మంది బావిస్తుంటారు. ఉదయం పరగడుపునే దీని జ్యూస్‌ను తాగుతుంటారు కూడా. అయితే పాలకూర జ్యూస్‌ను రోజూ తాగే వారు కొన్ని జాగ్రత్తలను తప్పక పాటించాలని, లేకపోతే లాభం కలగకపోగా నష్టం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇక ఆ జాగ్రత్తలు ఏమిటంటే..

### రోజుకు ఎంత తాగాలి..?

పాలకూర జ్యూస్‌ను రోజుకు 120 నుంచి 240 ఎంఎల్ మోతాదులోనే తాగాలని, అంతకు మించి తాగకూడదని పోషకాహార నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాలకూర జ్యూస్‌ను వారంలో 3 లేదా 4 సార్లు తాగితే చాలు, రోజూ తాగాల్సిన పనిలేదని వారు అంటున్నారు. కేవలం పాలకూర జ్యూస్‌ను మాత్రమే కాకుండా దాంతోపాటు ఇతర పండ్లు, కూరగాయలు, ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను తీసుకుంటే సమతుల ఆహారం లభిస్తుందని వారు అంటున్నారు. అయితే పాలకూర జ్యూస్‌ను ఎప్పుడూ ఒక పోషక పదార్థంగా భావించాలి తప్ప తినే ఆహారానికి బదులుగా కేవలం ఈ జ్యూస్‌ను మాత్రమే తాగి ఉండకూడదని అంటున్నారు. ఇతర ఆహారాలను కూడా తినాలని వారు సూచిస్తున్నారు.

### విటమిన్ సి అందేలా..

పాలకూర జ్యూస్‌తోపాటు విటమిన్ సి లభించేలా చూసుకోవాలి. దీంతో పాలకూరలో ఉండే ఐరన్‌ను శరీరం ఎక్కువగా శోషించుకుంటుంది. అందుకు గాను పాలకూర జ్యూస్‌లో కొద్దిగా నిమ్మ లేదా నారింజ రసం కలిపి తాగాల్సి ఉంటుంది. దీంతో ఐరన్ సమృద్ధిగా లభించి రక్తం అధికంగా తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. ఎర్ర రక్త కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. పాలకూర జ్యూస్‌ను నేరుగా తాగితే జీర్ణ వ్యవస్థపై భారం పడే అవకాశం ఉంటుంది. కనుక అందులో కొద్దిగా ఏదైనా ఇతర పండ్ల రసం లేదా నీరు కలిపి తాగితే మంచిది. పాలకూర జ్యూస్‌ను తాగడం కొత్తగా మొదలు పెట్టేవారు ముందు చిన్న మొత్తంలో తాగడం మంచిది. తరువాత ఎక్కువ పరిమాణం పెంచవచ్చు. లేదంటే జీర్ణ వ్యవస్థపై భారం పడే అవకాశం ఉంటుంది.

### వీరు తాగకూడదు..

కిడ్నీ స్టోన్లు ఉన్నవారు లేదా మూత్రాశయం, కిడ్నీ సమస్యలు ఉన్నవారు పాలకూర జ్యూస్‌ను తాగకూడదు, పాలకూరను కూడా తినకూడదు. రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడేవారు కూడా ఈ జ్యూస్‌ను తాగకూడదు. కొందరికి ఫుడ్ అలర్జీలు ఉంటాయి. అలాంటి వారు డాక్టర్ సూచన మేరకు పాలకూర జ్యూస్‌ను తాగాల్సి ఉంటుంది. పాలకూర జ్యూస్‌ను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది, క్యాన్సర్ కణాల పెరుగుదల ఆగిపోతుంది. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

## క్యాబేజీ మామిడికాయ పచ్చడి

### కావలసిన పదార్థాలు



**క్యాబేజీ తురుము:** కప్పు
**మామిడి తురుము:** రెండు మూడు టేబుల్ స్పూన్లు
**నూనె:** మూడు టీస్పూన్లు
**ఆవాలు:** టీస్పూను
**ధనియాలు:** టీస్పూను
**మెంతులు:** అర టీస్పూను
ఎండు మిరపకాయలు: రెండు
**ఇంగువ:** చిటికెడు
**పసుపు:** చిటికెడు
**కొత్తిమీర:** నాలుగు రెబ్బలు
**పచ్చిమిరపకాయలు:** రెండు (ఇష్టాన్ని బట్టి)
**ఉప్పు:** తగినంత

### తయారీ విధానం

కాస్త మీడియం సైజు క్యాబేజీ ముక్కను తీసుకుని ఒక కప్పు అయ్యేంత తురిమి పక్కకు పెట్టుకోవాలి. అలాగే పచ్చి మామిడి ముక్కను తీసుకుని రెండు మూడు స్పూన్ల తురుముగా చేసుకొని పక్కకు పెట్టాలి. పొయ్యి మీద బాణలి పెట్టి అందులో ఆవాలు, ధనియాలు, మెంతులు, ఎండు మిరపకాయలు వేసి వేగాక కాస్త ఇంగువ కూడా జోడించి దినుసులన్నిటినీ ఒక ప్లేట్‌లోకి తీసి ఆరబెట్టాలి. తర్వాత అదే నూనెలో ఇందాక పక్కన ఉంచిన క్యాబేజీ, మామిడి తురుమును వేసి, ఉప్పు, పసుపు కూడా జోడించి కాస్త మగ్గనిచ్చి పొయ్యి ఆపేయాలి. ఈ లోపు ఇందాక చేసి పెట్టుకున్న పోపుని మిక్సీలో వేసి కాస్త బరకగా పొడిబట్టి, ఈ తురుములో వేయాలి. కావాలనుకుంటే పచ్చిమిరపకాయ ముక్కలు కూడా కలిపి, చివర్లో తరిగిన కొత్తిమీరను చల్లుకుంటే ఎండకాలపు ప్రత్యేకమైన మామిడి, క్యాబేజీ పచ్చడిని పుల్లపుల్లగా లాగించేయొచ్చు!

# రాబోయే మహీంద్రా XUV 7XOపై టాప్ 5 అద్భుతమైన అప్‌గ్రేడ్‌లు



మహీంద్రా XUV 700 త్వరలో మిడ్-లైఫ్ ఫేస్‌లిఫ్ట్‌ను పొందబోతోంది. అలాగే ఈ అప్‌డేట్‌తో దీనిని 'మహీంద్రా %శఖ౦ 7శూ%' గా పేరు మార్చనున్నారు. కొత్త మోడల్ స్టైలింగ్, సౌకర్యం, సౌలభ్యం, కనెక్టివిటీ, భద్రతతో సహా అనేక అంశాలలో అప్‌గ్రేడ్‌లను కలిగి ఉంటుంది.. మహీంద్రా 700 త్వరలో మిడ్-లైఫ్ ఫేస్‌లిఫ్ట్‌ను పొందబోతోంది. అలాగే ఈ అప్‌డేట్‌తో దీనిని 'మహీంద్రా గా పేరు మార్చనున్నారు. కొత్త మోడల్ స్టైలింగ్, సౌకర్యం, సౌలభ్యం, కనెక్టివిటీ, భద్రతతో సహా అనేక అంశాలలో అప్‌గ్రేడ్‌లను కలిగి ఉంటుంది. మహీంద్రా %శఖ౦ 7శూ% కోసం బుకింగ్‌లను ప్రారంభించింది. మీరు ఈ కారును కొనుగోలు చేయడానికి ఆసక్తి కలిగి ఉంటే మీరు కేవలం రూ.21,000 బుకింగ్ రుసుము చెల్లించి మీది రిజర్వ్ చేసుకోవచ్చు. ఈ రాబోయే %ూఖ౦% గురించి తెలుసుకుందాం.

**కొత్త ఫ్రంట్:** మహీంద్రా మునుపటి కంటే మరింత అద్భుతమైన, శక్తివంతమైన ఫ్రంట్ ఫాసియాను కలిగి ఉంటుంది. ఇందులో పదునైన హెడ్‌లైట్లు, ఆరు-స్లాట్ అప్పర్ గ్రిల్, పెద్ద దిగువ గ్రిల్, పదునైన బంపర్ వంటి అప్‌డేట్‌లు ఉన్నాయి.

**బిగ్ వీల్స్:** మహీంద్రా ను వివిధ రకాల వీల్ సైజులతో 19 అంగుళాల వరకు అందిస్తుందని ధృవీకరించింది. 19-అంగుళాల అల్లాయ్ వీల్స్ రెండు-టోన్ ఫినిషింగ్ కలిగి ఉంటాయి. అలాగే %జమ్ఫ్ ూజూశీతీణతీఱజవ 235/55 =%19 టైర్లతో ఉంటాయి. ఇది కొత్త మోడల్‌కు మరింత కఠినమైన రూపాన్ని ఇస్తుంది. ఈ టైర్లు రహదారికి మరింత భద్రతను కల్పిస్తాయి.

**కొత్త టెయిల్ ల్యాంప్‌లు:** మహీంద్రా %శఖ౦ 7శూ% కొత్త టెయిల్ ల్యాంప్‌లను కలిగి ఉంటుంది. పాక్షికంగా పారదర్శకంగా దిగువ భాగం, తేనెగూడు నమూనా ఉంటుంది. ఈ డిజైన్ దాని ఎలక్ట్రిక్ వేరియంట్, %శజు౦ 9ూ% మాదిరిగానే ఉంటుంది. ఎలక్ట్రిక్ మోడల్ లాగా, టెయిల్ ల్యాంప్‌లు వాటి మధ్య సాంప్రదాయ లైట్ స్ట్రిప్‌కు బదులుగా టెయిల్‌గేట్ అప్లిక్యూను కలిగి ఉంటాయి.

**స్టీరింగ్ వీల్:** మహీంద్రా పై ప్రకాశవంతమైన బ్రాండ్ లోగోతో రెండు-స్పోక్ స్టీరింగ్ వీల్‌ను ప్రవేశపెట్టవచ్చు. కొత్త మోడల్‌కు మరింత విలాసవంతమైన, హై-టెక్ లుక్ డిజైన్ చేశారు. అయితే ఈ కొత్త డిజైన్ ప్రామాణికమైన స్టైలింగ్‌ను ఇష్టపడే కస్టమర్‌లను ఆకర్షించకపోవచ్చు. ట్రిపుల్ డాష్‌బోర్డ్ డిస్‌ప్లే: మహీంద్రా ప్యాసింజర్ టచ్‌స్క్రీన్‌తో సహా మూడు 12.3-అంగుళాల హై-డెఫినిషన్ డిస్‌ప్లే కలిగి ఉండే డ్యాష్‌బోర్డు ఉంటుంది. ప్యాసింజర్ టచ్‌స్క్రీన్‌లో సాధారణ ఆటలు ఆడటం, టీవీ సిరీస్‌లు, సినిమాలను ప్రసారం చేయడం, ఆన్‌లైన్‌లో షాపింగ్ చేయడం కోసం ఇంటర్నరల్‌గా డౌన్‌లోడ్ చేయగల యాప్‌లు ఉంటాయని భావిస్తున్నారు. కంపెనీ కొత్త మోడల్ ధరలను జనవరి 5, 2026న ప్రకటిస్తుంది. ఆ నెలలో డెలివరీలు ప్రారంభమవుతాయి.

# ఒక ATMలో ఎన్ని లక్షల రూపాయలు ఉంటాయి.. తెలిస్తే ఆశ్చర్యపోతారు!





బయటి నుండి ఏటీఎంలు చాలా సాధారణంగా కనిపిస్తాయి. మీరు మీ ఏటీఎం కార్, పిన్ కోడ్‌ను చొప్పించిన తర్వాత మీకు వెంటనే నగదు నోట్లు వస్తాయి. కానీ ను ఆపరేట్ చేయడానికి ఒక ప్రత్యేక యంత్రాంగం పనిచేస్తుంది. మీరు ఏటీఎంలో..

మనకు నగదు అవసరమైనప్పుడు బ్యాంకుకు వెళ్లే బదులు మొదట ATM కి వెళ్తాము. %ూుూవీ% అంటే మనం %ూుూవీ% కార్డుతో డబ్బులను విత్‌డ్రా చేసుకోవచ్చు. కానీ తరచుగా ఏటీఎంలో డబ్బు ఉండదు. అందుకే మనం చాలా ఇబ్బంది పడతాము. ఈలోగా ఒక బ్యాంకు ATM లో ఎంత డబ్బు పెట్టవచ్చో, దానికి ఒక నియమం గురించి తెలుసుకుందాం..



**1 / 5**

బయటి నుండి ఏటీఎంలు చాలా సరళంగా కనిపిస్తాయి. మీరు మీ ఏటీఎం కార్, పిన్ కోడ్‌ను చొప్పించిన తర్వాత మీకు వెంటనే నగదు నోట్లు వస్తాయి. కానీ ATMను ఆపరేట్ చేయడానికి ఒక ప్రత్యేక యంత్రాంగం పనిచేస్తుంది. మీరు ఏటీఎంలో ఎంటర్ చేసినంత డబ్బు మీకు లభిస్తుంది.

**2 / 5**

ఏటీఎం మెషీన్ లో డబ్బు అయిపోగానే బ్యాంకు ఉద్యోగులు మళ్ళీ అందులో డబ్బు జమ చేస్తారు. ఏటీఎం లో ఒక క్యాష్ బాక్స్ ఉంటుంది. ఈ క్యాష్ బాక్స్ లో నోట్లు వేస్తారు. ఒకేసారి దాదాపు ఎనిమిది వేల నుంచి పది వేల నోట్లను ఏటీఎం మెషీన్‌లో వేయవచ్చు.

**3 / 5**

అంటే ATMలో పెట్టే అన్ని నోట్లు 500 రూపాయల విలువ కలిగినవని మనం అనుకుంటే, ఒకేసారి 40 నుండి 50 లక్షల రూపాయల వరకు ATM లో పెట్టవచ్చు. అయితే ATM ఉన్న ప్రదేశం, ఆ ATM వాడకం ఆధారంగా సంబంధిత ATMలో ఎన్ని





రూపాయలు వేయాలో బ్యాంకు నిర్ణయిస్తుంది.

**4 / 5**

దీని ప్రకారం.. కొన్ని %ూుూవీ%లలో తక్కువ డబ్బు జమ చేస్తారు. కొన్ని యంత్రాలలో ఎక్కువ ఉంటాయి. మరో విషయం ఏమిటంటే ఏటీఎంలలో 500 రూపాయల నోట్లు మాత్రమే ఉండవు. 100, 200, 500 రూపాయల నోట్లు ఉంటాయి. అంటే ఒక ఏటీఎం యంత్రంలో దాదాపు 20 నుండి 30 లక్షల రూపాయల నగదు ఉంటుంది.

# వారంలో వెండి ధర భారీగా తగ్గుతుందా? కారణాలు ఏంటి? ఆర్థిక నిపుణుల అభిప్రాయం ఇదే!

గత వారం భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు సంవత్సరాంతంలో మందగించవచ్చు. %ఖూ% ఆర్థిక డేటా విడుదల, క్రిస్మస్-నూతన సంవత్సర సెలవుల కారణంగా ట్రేడింగ్ వాల్యూమ్స్ తగ్గడం దీనికి ప్రధాన కారణం. నిపుణులు స్వల్ప తగ్గుదల లేదా స్థిరీకరణను అంచనా వేస్తున్నారు. గత కొన్ని వారాలుగా బంగారం, వెండి ధరలు బాగా పెరిగాయి, కానీ ఈ సంవత్సరం చివరి రోజుల్లో ఈ వేగం మందగించవచ్చు. వచ్చే వారం బులియన్ మార్కెట్ విరామం లేదా స్వల్ప తగ్గుదల చూడవచ్చని నిపుణులు భావిస్తున్నారు. యుఎస్ నుండి త్వరలో విడుదల కానున్న కీలక ఆర్థిక డేటా, క్రిస్మస్, నూతన సంవత్సర సెలవుల కారణంగా తగ్గిన ట్రేడింగ్ పరిమాణం దీనికి ప్రధాన కారణం. పెట్టుబడిదారులు వచ్చే వారం %ఖూ +ఐూ%, గృహాల డేటా, ప్రధాన మన్నికైన వస్తువులు, వినియోగదారుల విశ్వాసం వంటి డేటాను నిశితంగా పరిశీలిస్తారు. ఈ గణాంకాలు ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యాన్ని ప్రతిబింబిస్తాయి, డాలర్ దిశను, వడ్డీ రేట్లను నిర్ణయిస్తాయి. ఈ గణాంకాలు విడుదలయ్యే వరకు, పెట్టుబడిదారులు పెద్ద పందాలు వేయకుండా ఉండవచ్చు, ఇది బంగారం, వెండి ధరలను ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తుంది. క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకల కారణంగా ప్రపంచ మార్కెట్లలో ట్రేడింగ్ వాల్యూమ్‌లు గణనీయంగా తగ్గుతాయని భావిస్తున్నారు. ఈ సమయంలో ప్రధాన ఆటగాళ్ళు, సంస్థాగత పెట్టుబడిదారులు మార్కెట్‌కు దూరంగా ఉంటారని నిపుణులు అంటున్నారు. అందువల్ల, ధరలు గణనీయమైన హెచ్చుతగ్గులను అనుభవించడానికి బదులుగా పరిమిత పరిధిలో హెచ్చుతగ్గులకు లోనవుతాయి. అయితే తక్కువ వాల్యూమ్ కారణంగా, ఆకస్మిక పదునైన కదలికలు వచ్చే ప్రమాదం ఉంది.

**బూమ్ తర్వాత పెరిగిన ప్రమాదం**

ఈ సంవత్సరం వెండి బంగారం కంటే మెరుగైన ప్రదర్శన ఇచ్చింది. గత వారం వెండి ధరలు బాగా పెరిగి ఆల్ టైమ్ గరిష్ఠ



స్థాయికి చేరుకున్నాయి. అయితే నిపుణులు ఇప్పుడు జాగ్రత్తగా ఉండాలని సలహా ఇస్తున్నారు. వెండి పెరుగుదల చాలా వేగంగా ఉందని, ప్రస్తుత స్థాయిలలో ప్రమాదం ఎక్కువగా ఉందని వారు అంటున్నారు. కాబట్టి ఎప్పుడైనా దిద్దుబాటు జరగవచ్చు.

# రైల్వే ట్రాక్‌లో లూప్‌లైన్ అంటే ఏమిటి..? దీన్ని ఎందుకు ఏర్పాటు చేస్తారు? ఇంట్రెస్టింగ్ స్టోరీ!

ఇతర రైళ్లకు మార్గం ఇచ్చేందుకు కీలక పాత్ర పోషించే ఈ లూప్‌లైన్‌లు సుమారు 750 మీటర్ల పొడవు ఉంటాయి. వీటిపై రెండు ఇంజన్లతో పాటు మొత్తం రైలును నిలిపే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం 1500 మీటర్ల పొడవు ఉండే.. రైల్వేలో చాలా ఆసక్తికరమైన విషయాలు ఉంటాయి. గత ఏడాది కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదంలో 288 మంది మృతి చెందగా, వెయ్యి మందికిపైగా గాయపడ్డ విషయం తెలిసిందే. ఈ ప్రమాదానికి కొన్ని నిమిషాల ముందు చెన్నైకు వెళ్తున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ప్రధాన రైల్వే లైన్‌కు బదులు లూప్‌లైన్ మీదకు వెళ్లిందని రైల్వే శాఖ నివేదికలో పేర్కొంది. అయితే ఈ లూప్‌లైన్ అంటే ఏమిటో చాలా మందికి తెలియకపోవచ్చు. మరి లూప్‌లైన్ అంటే ఏమిటో తెలుసుకుందాం..

**లూప్‌లైన్ అంటే ఏమిటి..? దానిని ఎందుకు ఏర్పాటు చేస్తారు..?**

లూప్‌లైన్ అంటే ఏమిటనేది చాలా మందికి తెలియకపోవచ్చు. రైల్వే స్టేషన్ సమీపంలో ప్రధాన రైల్వే లైన్‌లను కలుపుతూ కొన్ని ఇతర ట్రాక్‌లు ఏర్పాటు చేస్తుంది రైల్వే. ఈ లైన్‌ల వల్ల స్టేషన్‌లో ఎక్కువ రైళ్లను నిలిపి ఉంచేందుకు ఉపయోగపడతాయి. అంతేకాకుండా వేరే రైళ్లకు దారి ఇచ్చేందుకు ఈ లూప్‌లైన్‌లు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ లూప్‌లైన్‌ను కొంత దూరం వెళ్లిన తర్వాత మళ్లీ ప్రధాన లైన్‌కు కలుపుతారు.



**లూప్‌లైన్ ఎంత పొడవు ఉంటుంది?**

ఇతర రైళ్లకు మార్గం ఇచ్చేందుకు కీలక పాత్ర పోషించే ఈ లూప్‌లైన్‌లు సుమారు 750 మీటర్ల పొడవు ఉంటాయి. వీటిపై రెండు ఇంజన్లతో పాటు మొత్తం రైలును నిలిపే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం 1500 మీటర్ల పొడవు ఉండే లూప్‌లైన్‌ను ఏర్పాటు చేసేందుకు రైల్వే చర్యలు చేపడుతోంది. అంటే ఈ లూప్‌లైన్ పొడవు రెండింతలుగా ఉండేలా ఏర్పాటు చేస్తోంది.

# వచ్చే ఏడాది కూడా బంగారం ధర భారీగా పెరగబోతోందా? ఇదిగో డీటేల్స్..



వచ్చే ఏడాది కూడా బంగారం ధర భారీగా పెరగబోతోందా?.. 2025లో రూ.1.37లక్షలు దాటిన గోల్డ్ రేట్... వచ్చే ఏడాది.. లక్షన్నర దాటడం గ్యారెంటీనా?.. 2026 పసిడి ధరలపై గోల్డ్‌మన్ శాక్స్ ఏం చెప్తోంది?... పూర్తి వివరాలు ఈ కథనంలో ... .. బంగారం ధర రోజురోజుకీ భయపెడుతోంది. గోల్డ్ రేట్ అడ్డూ అదుపూ లేకుండా పెరుగుతోంది. ప్రధానంగా.. 2025లో బంగారం ధరలు భగభగ మండిపోయాయి. కాస్త హెచ్చుతగ్గులు ఉన్నా ఏడాది మొత్తంలో పసిడి రేటు పైపైకి దూసుకుపోతూనే ఉంది. ఈ ఏడాది ఒకనొకదశలో లక్షా 37వేల రూపాయలు దాటేసింది. ఈ లెక్కన వచ్చే ఏడాది కూడా పసిడి ధరలు ప్రస్తుతం ఉన్న రేట్ల కంటే 15-30శాతం వరకు పెరగొచ్చని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ అంచనా వేస్తోంది. 2026 చివరికి 10 గ్రాముల బంగారం ధర లక్షన్నరకు చేరుతుందని.. లక్షా 60వేలు కూడా దాటే చాన్స్ ఉందని గోల్డ్‌మన్ శాక్స్ సంస్థ చెప్తోంది. అంతర్జాతీయ అనిశ్చితులు, అమెరికా టారిఫ్‌లు, గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడుల పెరుగుదల లాంటి కారణాలతో బంగారం ధరలు పెరగనున్నాయి. వాస్తవానికి.. గోల్డ్ రేట్ ఈ ఏడాది 70శాతం పైగానే పెరిగింది. ఈ రేంజ్‌లో 1979లో 120 శాతం పెరిగినట్లు రికార్డులు చెప్తున్నాయి. 2024 డిసెంబర్ 31న పది గ్రాముల బంగారం 78వేల 950రూపాయలు ఉంటే 2025 ఏప్రిల్ 22న లక్ష రూపాయలు దాటి రికార్డ్‌లు సృష్టించింది. ప్రస్తుతం 10గ్రాముల బంగారం ధర లక్షా 36వేల రూపాయల పైనే ఉంది. అలాగే.. 2013లో దాదాపు 30వేలు ఉంటే.. 2024 జనవరిలో 60వేలకు చేరింది. అంటే బంగారం ధర రెండింతలు కావడానికి 11ఏళ్లు పట్టింది. కానీ.. 2024 తర్వాత మాత్రం గోల్డ్ రేట్ ఓ రేంజ్‌లో పెరుగుతూ వస్తోంది. 2024 జనవరి తర్వాత 22నెలలకే బంగారం ధర డబుల్ అవడం షాకిచ్చింది. ఈ ఏడాది సెప్టెంబర్‌కే లక్షా 20వేలను క్రాస్ చేసి రికార్డ్‌లు బద్దలు కొట్టింది. ఈ క్రమంలోనే.. వచ్చే ఏడాది కూడా బంగారం ధరల భగభగలు తప్పవంటోంది వరల్డ్ గోల్డ్ కౌన్సిల్.

# తక్కువ పెట్టుబడితో భారీ ఆదాయం పొందాలా? అయితే ఈ బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్ గురించి తెలుసుకోండి!




పోస్టాఫీసుపథకం సురక్షితమైన పెట్టుబడికి చక్కటి మార్గం. మార్కెట్ రిస్క్ లేకుండా 7.7 శాతం వార్షిక వడ్డీని అందిస్తుంది. రూ.10 లక్షలు పెట్టుబడి పెడితే 5 ఏళ్లలో రూ.14.49 లక్షలు పొందవచ్చు. సెక్షన్ 80% కింద పన్ను మినహాయింపుతో పాటు, అధిక రాబడినిస్తుంది. మీరు ఎటువంటి రిస్క్ తీసుకోకుండా సురక్షితంగా పెట్టుబడి పెట్టాలనుకుంటే, పోస్టాఫీసు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ పథకం మంచి పథకం. దీనిలో మీ డబ్బు పూర్తిగా సురక్షితంగా ఉంటుంది. మార్కెట్ హెచ్చు తగ్గుల నుండి కూడా రక్షణ ఉంటుంది. ఈ పథకం ప్రస్తుతం వార్షిక వడ్డీ రేటు 7.7 శాతం అందిస్తోంది. దీనిలో రూ.10 లక్షలు పెట్టుబడి పెడితే, 5 సంవత్సరాల తర్వాత మీకు రూ.14.49 లక్షలు లభిస్తాయి. అంటే వడ్డీ ద్వారానే రూ.4.5 లక్షలు సంపాదించవచ్చు. మెచ్యూరిటీ వ్యవధి 5 ??సంవత్సరాలు. మీరు కనీసం రూ.1,000 తో దీనిలో పెట్టుబడి పెట్టడం ప్రారంభించవచ్చు. పెట్టుబడికి లిమిట్ అంటూ ఏమీ లేదు. ఎంతైనా పెట్టుబడి పెట్టుకోవచ్చు. పైగా ఇందులో పన్ను మినహాయింపు కూడా పొందుతారు. ఆదాయపు పన్ను సెక్షన్ 80% కింద మీరు సంవత్సరానికి రూ.1.5 లక్షల పన్ను మినహాయింపు కూడా పొందవచ్చు. ప్రతి సంవత్సరం జోడించిన వడ్డీని కూడా తిరిగి పెట్టుబడిగా పరిగణిస్తారు. ఈ ఖాతాను నివాసి భారతీయుడు మాత్రమే తెరవగలరు. మీరు వ్యక్తిగత లేదా ఉమ్మడి ఖాతాను తెరవవచ్చు. 10 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలు వారి స్వంత పేరుతో %చీూజ% ఖాతాను కూడా తెరవవచ్చు. అయితే, 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల పేరుతో తల్లిదండ్రులు ఖాతాను తెరవవచ్చు.

# న్యూఇయర్‌కు అంబానీ గిఫ్ట్.. ఉచితంగా గూగుల్ జెమిని ప్రోతో సరికొత్త ప్లాన్స్!




మీరు మై జియో యాప్‌కి వెళ్లి మీకు నచ్చిన ప్లాన్‌ను రీఛార్జ్ చేసిన వెంటనే , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆఫర్‌లు యాక్టివేట్ అవుతాయి. 18 ఏళ్లు పైబడిన కస్టమర్లు మాత్రమే జెమినిని ఉపయోగించవచ్చు. నిపుణుల.. రిలయన్స్ జియో నూతన సంవత్సరంలో ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తోంది. నూతన సంవత్సరానికి కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉండగా టెలికాం కంపెనీ ఈ ఆఫర్‌ను ప్రకటించింది. మూడు ప్రత్యేక 'హ్యాపీ న్యూ ఇయర్' ప్రీపెయిడ్ ప్లాన్‌లను ప్రవేశపెట్టినట్లు కంపెనీ తెలిపింది. అతిపెద్ద ఆకర్షణ గూగుల్ జెమిని ప్రో. వార్షిక రీఛార్జ్: వార్షిక ప్లాన్ ధర రూ.3,599, రోజుకు 2.5% డేటాను అందిస్తుంది. కానీ నిజమైన ఆశ్చర్యం ఏమిటంటే రూ.35,100 జెమిని ప్రో సబ్‌స్క్రిప్షన్. అంటే 18 నెలల పాటు ఉచిత యాక్సెస్, 2% క్లౌడ్ స్టోరేజ్ లభిస్తుంది. సూపర్ సెలబ్రేషన్ మంత్లీ: ఈ రీఛార్జ్ ప్లాన్ ధర కేవలం రూ. కానీ మీరు ఈ ధరకు వినోదాన్ని కోరుకుంటున్నారా? ఈ ప్లాన్ ప్రీమియం, అమెజాన్ ప్రైమ్, హెూయిచోయ్ వంటి ప్లాట్‌ఫామ్‌లతో పాటు రోజుకు 2% డేటాను అందిస్తుంది. ఇక్కడ కూడా మీరు 18 నెలల పాటు పూర్తిగా ఉచిత జెమిని ప్రోని పొందుతారు. జియో ఫ్లెక్సీ ప్యాక్: చౌకైన డేటా, వినోదాన్ని కోరుకునే వారికి రూ.103 ప్లాన్ ఉత్తమమైనదిగా పరిగణించబడుతుంది. ఈ ప్లాన్ 28 రోజుల పాటు మొత్తం 5% డేటాను అందిస్తుంది. ఇది మూడు వేర్వేరు ప్లాట్‌ఫామ్‌లలో దేనినైనా ఎంచుకునే అవకాశాన్ని కూడా మీకు అందిస్తుంది. చాలా సులభం. మీరు మై జియో యాప్‌కి వెళ్లి మీకు నచ్చిన ప్లాన్‌ను రీఛార్జ్ చేసిన వెంటనే %ూఱ%, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆఫర్‌లు యాక్టివేట్ అవుతాయి. 18 ఏళ్లు పైబడిన కస్టమర్లు మాత్రమే జెమినిని ఉపయోగించవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కొత్త సంవత్సరంలో జేబు ఒత్తిడిని తగ్గించి వినోద సౌకర్యాలను కల్పించడానికి అంబానీ తీసుకున్న చర్య టెలికాం మార్కెట్లో పెద్ద సంచలనాన్ని సృష్టించవచ్చు.



# బాక్సాఫీస్.. ఈ రెండు సినిమాల లెక్క ఏ లెవెల్లో ఉందంటే..

ఇప్పుడు వీకెండ్ లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచాయి.

బాక్సాఫీస్ వద్ద రెండు చిత్రాలు కూడా భారీ వసూళ్లను అందుకుని దూసుకుపోతున్నాయి.

థియేటర్స్ కు వెళ్తాం.. కంటెంట్ ఉంటే కచ్చితంగా వెళ్తాం.. అని ఇప్పటికే పలుమార్లు నిరూపించిన సినీ ప్రియులు.. మరోసారి ప్రూవ్ చేశారు. కంటెంట్ బాగుంటే జై కొడతామని ఇంకోసారి చేసి చూపించారు. ఇప్పుడు సైయారా.. మహావతార్ నరసింహా చిత్రాలు అదే కోవలోకి వస్తాయి. రెండు సినిమాలూ మంచి రెస్పాన్స్ అందుకుంటున్నాయి. ఇప్పుడు వీకెండ్ లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచాయి. బాక్సాఫీస్ వద్ద రెండు చిత్రాలు కూడా భారీ వసూళ్లను అందుకుని దూసుకుపోతున్నాయి. బాలీవుడ్ ఫిల్మ్ సైయారా గత వారం రిలీజ్ అయినా.. ఇప్పటికే అదే జోష్ తో సందడి చేస్తోంది. పాన్ ఇండియా ఫిల్మ్ మహావతార్ నరసింహ 4రోజుల క్రితమే వచ్చి అందరినీ మెప్పిస్తోంది.

**పిక్‌టాక్ :** ఈ అందం వయసు లెక్కించడం అసాధ్యం కొత్త హీరో, హీరోయిన్లు అహాన్ పాండే, అనీత్ పద్దా జంటగా నటించిన సైయారా.. బాక్సాఫీస్ వద్ద రూ.200 కోట్లు వసూలు చేసి రూ.300 కోట్ల క్లబ్ వైపు పరుగులు పెడుతోంది. 2025లో చావా తర్వాత బాక్సాఫీస్ వద్ద అతిపెద్ద హిట్ గా నిలిచింది. క్యాస్టింగ్ యాక్టింగ్, మ్యూజిక్, స్టోరీ టెల్లింగ్, టేకింగ్.. ఇలా ప్రతిదీ చర్చనీయాంశంగా మారాయి. మొదటి వారం అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిన సైయారా ఇప్పుడు అదే స్పీడ్ లో ఉంది. నార్త్ లో ఇంకా ఆడియన్స్ ను రప్పిస్తూనే ఉంది. శని, ఆదివారాల్లో భారీ వసూళ్లను రాబట్టింది. నార్త్ మూవీ లవర్స్ కు సైయారా మొదటి ఎంపికగా మారింది. దేశవ్యాప్తంగా మెట్రో నగరాల్లో కూడా సక్సెస్ ఫుల్ గా ప్రదర్శితమవుతోంది. మహావతార.. ఒక్కటి కాదు చాలా మరోవైపు, ప్రముఖ హోంబలే ఫిల్మ్స్ నిర్మించిన యానిమేషన్ మహావతార్ నరసింహ చిన్న సినిమాగా విడుదలవ్వగా.. మౌత్ టాక్ మూవీని విజేతగా నిలిపింది. భక్త ప్రహ్లాదుడి కథతో వచ్చిన సినిమా వీఎఫ్ ఎక్స్ వర్క్ కు అంతా ఫిదా అవుతున్నారు. థియేటర్స్ కు ప్రజలు క్యూ కడుతున్నారు. దీంతో స్క్రీన్ల సంఖ్య రెట్టింపు అయింది. శుక్రవారం నుంచి ఆదివారం వరకు మహావతార్ నరసింహ ప్రేక్షకుల సంఖ్య, బాక్సాఫీస్ సంఖ్యల్లో 400 శాతం పెరుగుదల కనిపించిందని ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. ఇది చాలా పెద్ద విజయంగా చెబుతున్నాయి. నార్త్ లో కూడా మల్టీప్లెక్స్ లు షోస్ కౌంట్ ను పెంచాయి. నిన్న ఒక్క రోజే రూ.11.25 కోట్లు వసూలు చేసినట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. అలా సైయారా, మహావతార్ నరసింహ



# అవతార్ 3.. ఓపెనింగ్స్ సంగతేంటి?



ప్రపంచంలోనే దిగ్గజ దర్శకుడు జేమ్స్ కామెరూన్ డైరెక్షన్ లో రూపొందిన అవతార్: ఫైర్ అండ్ యాష్ థియేటర్స్ లో రిలీజ్ అయిన విషయం తెలిసిందే. అవతార్ ఫ్రాంచైజీలో మూడో చిత్రంగా తెరకెక్కిన ఆ సినిమా సందడి నిన్న ప్రీమియర్స్ తో మొదలైంది. భారీ బడ్జెట్ తో రూపొందిన ఆ చిత్రం.. నేడు వరల్డ్ వైడ్ గా విడుదలైంది. దాదాపు 400 మిలియన్ డాలర్లు అంటే భారతీయ కరెన్సీలో 3600 కోట్ల రూపాయల బడ్జెట్ తో నిర్మితమైన అవతార్ 3 ఓపెనింగ్స్ ఎలా ఉండనున్నాయోనని ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. అయితే తొలి రోజు వసూళ్లు 340 మిలియన్ డాలర్ల నుంచి 380 మిలియన్ డాలర్ల మధ్య ఉండే అవకాశం ఉందని అంచనా వెలువడుతున్నాయి. కొత్త అమ్మాయిలకు బిగ్ బాస్ బ్యూటీ సలహాలు.. ఆదమరిచారో అంతే! అమెరికా డొమెస్టిక్ మార్కెట్ నుంచి దాదాపు 90 మిలియన్ డాలర్లు రాబట్టే ఛాన్స్ ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. అంతర్జాతీయ మార్కెట్ నుంచి 250 మిలియన్ డాలర్లకు పైగా వసూలు అయ్యే అవకాశం ఉందని వెల్లడించాయి. అయితే 340 మిలియన్ డాలర్ల ఓపెనింగ్ సాధించడం దాదాపు ఖాయమని కూడా అంచనా వేస్తున్నాయి. అయితే ట్రేడ్ వర్గాలు చేస్తున్న అంచనాలు.. మార్వెల్, డీసీ వంటి సూపర్‌హీరో సినిమాలతో పోలిస్తే తక్కువనే చెప్పాలి. కానీ అవతార్ ఫ్రాంచైజీకి ఇది మాత్రం మంచి ఆరంభమనుకోవాలి. కానీ ఇప్పుడు అవతార్-3 మూవీకి రివ్యూస్ మిక్స్ డ్ గా వస్తున్నాయి. యాక్షన్ ఘట్టాలు, విజువల్స్ అదిరిపోయాయని సినీ ప్రియులు చెబుతున్నారు. సారా టెండూల్కర్ ఆదాయం స్కైలోకి కానీ సినిమా స్టోరీలో కొత్తదనం మిస్ అయిందని, ఎమోషన్స్ లో డెప్త్ తక్కువైందని అంటున్నారు. అయితే జేమ్స్ కామెరూన్ సినిమాలకు ఉండే ప్రత్యేకత, విజువల్ ఎక్స్పీరియన్స్, అవతార్ ఫ్రాంచైజీకి ఉన్న క్రేజ్ బట్టి.. భారీ కలెక్షన్లు సాధించే అవకాశాలు లేవని చెప్పలేమని కూడా ఇప్పుడు ట్రేడ్ పండితులు అభిప్రాయపడుతున్నారు. అయితే అవతార్-1 మూవీ.. 2.92 బిలియన్ డాలర్లకు వసూలు చేసి అదరగొట్టింది. వినూత్న విజువల్ ఎఫెక్ట్స్, 3%ణ% టెక్నాలజీతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసి, బాక్సాఫీస్ వద్ద అదుతే విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత రెండో భాగం అవతార్: ది వే ఆఫ్ వాటర్ అనుకున్నట్లు ఆకట్టుకోకపోయినా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించింది. ప్రపంచవ్యాప్తంగా 2.32 బిలియన్ డాలర్లకు పైగా వసూలు చేసింది. దీంతో ఇప్పుడు మూడో భాగం ఎంత కలెక్షన్స్ సాధిస్తుందో అంతా వేచి చూడాలి.

## నివిన్ పాలి ఫార్మా వెబ్ సీరీస్ ఎలా ఉంది..?




ఫార్మా సీరీస్ 8 ఎపిసోడ్స్ తో మొత్తం 5 గంటల 45 నిమిషాల కంటెంట్ తో వచ్చింది. నివిన్ పాలి సీరీస్ స్టోరీ సెలక్షన్ బాగున్నా స్టోరీ ఉన్నంత బలంగా స్క్రీన్ ప్లే తీసుకెళ్లడంలో మేకర్స్ విఫలమయ్యారు. ప్రేమమ్ హీరో నివిన్ పాలి డిఫరెంట్ సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్నాడు. అతని కెరీర్ లో మొదటిసారి వెబ్ సీరీస్ చేశాడు అదే ఫార్మా. పి.ఏ అరుణ్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ వెబ్ సీరీస్ జియో హాట్ స్టార్ లో రిలీజైంది. ఫార్మా టైటిల్ తోనే ఇదొక ఫార్మాస్యూటికల్స్ నేపథ్యంతో జరిగే కథ అని తెలుస్తుంది. నివిన్ పాలి ఈ సినిమాలో ఒక ఫార్మా డిస్ట్రిబ్యూటర్ గా నటించాడు. ఇంతకీ ఫార్మా వెబ్ సీరీస్ కథ ఏంటంటే.. వినోద్ (నివిన్ పాలి) ఆర్కేస్ లైఫ్ అనే ఫార్మా కంపెనీలో జాబ్ లో జాయిన్ అవుతాడు. ఐతే తక్కువ టైంలోనే అతను తన జాబ్ లో మంచి పొజిషన్ కి వెళ్తాడు. కొంతకాలం తర్వాత ఈ ఫార్మా కంపెనీలు వెనక చేస్తున్న చీకటి పనులను కనిపెడతాడు. ఆ టైం లోనే రాజీవ్ రావు అనే జాతి సంస్థతో కలిసి వారు చేస్తున్న పనులను బయట పెట్టాలని చూస్తాడు. ఆ తర్వాత వినోద్ లైఫ్ ఎలా మారింది అన్నది సీరీస్ కథ. కొత్త అమ్మాయిలకు బిగ్ బాస్ బ్యూటీ సలహాలు.. ఆదమరిచారో అంతే! మళయాల ప్రేక్షకులను తన నటనతో మెప్పించిన నివిన్ పాలి కి ఈమధ్య సరైన సక్సెస్ లు పడలేదు. ఐతే వెబ్ సీరీస్ తో ఒక మంచి ప్రయత్నమే చేశారని చెప్పొచ్చు. కానీ ఇలాంటి కథలు ఆల్రెడీ ఇదివరకే వచ్చాయి. నవీన్ తన పాత్ర వరకు చాలా బాగా చేశాడు. ఇలాంటి కథలు చెప్పేందుకు కథతో పాటు కథనం మెప్పించాలి. ఫార్మా సీరీస్ 8 ఎపిసోడ్స్ తో మొత్తం 5 గంటల 45 నిమిషాల కంటెంట్ తో వచ్చింది. నివిన్ పాలి సీరీస్ స్టోరీ సెలక్షన్ బాగున్నా స్టోరీ ఉన్నంత బలంగా స్క్రీన్ ప్లే తీసుకెళ్లడంలో మేకర్స్ విఫలమయ్యారు. రాజీవ్ రావుగా రజిత్ కపూర్ నటించారు. ఆ పాత్రకు ఎంతో వెయిట్ ఉంటుందని అనుకోగా అది తేలగొట్టేశారు. శృతి రామచంద్రన్ మాత్రం ఇంప్రెస్ చేస్తారు. నరైన్ కూడా ఇచ్చిన పాత్రకు న్యాయం చేశారు. సారా టెండూల్కర్ ఆదాయం స్కైలోకి ఐతే వెబ్ సీరీస్ స్టోరీ బాగుంటే స్క్రీన్ ప్లే విషయంలో హెచ్చుతగ్గులు ఉన్నా ఆడియన్స్ యాక్సెప్ట్ చేస్తారు. ఫార్మా విషయంలో అటు ఇటుగా అదే జరుగుతుంది. మెజారిటీ ఆడియన్స్ ముఖ్యంగా ఇలాంటి సస్పెన్స్ క్రైం థ్రిల్లర్ ని ఇష్టపడే ఆడియన్స్ కి ఇది ఒక మోస్తారుగా నచ్చే ఛాన్స్ ఉంటుంది. ఐతే ఎంటర్టైన్మెంట్ ఇంకా కామెడీ లాంటివి అసలు ఆశించలేం. నివిన్ పాలి నుంచి వచ్చిన ఈ ఫార్మా సైలెంట్ గా ఓటీటీ స్ట్రీమింగ్ వచ్చేసింది. జియో హాట్ స్టార్ లో వెబ్ సీరీస్ లకు మంచి వ్యూయర్షిప్ ఉంటుంది. మరి నివిన్ చేసిన ఈ ఫస్ట్ అటెంప్ట్ ఎలాంటి రెస్పాన్స్ తెచ్చుకుంటుందో చూడాలి. థ్రిల్లర్ సినిమాలకు మలయాళ పరిశ్రమ కేరాఫ్ అడ్రస్ గా మారింది. ఐతే అక్కడ మేకర్స్ మెడికల్ క్రైం థ్రిల్లర్స్ ని అంతగా ప్రయత్నించలేదు. అందుకే నివిన్ పాల్ ఫార్మా వెబ్ సీరీస్ కి మంచి క్రేజ్ ఏర్పడింది. ఐతే ఈ వెబ్ సీరీస్

## ఈ వారం ఓటీటీలో సందడే సందడి.. మరి థియేటర్‌లో పరిస్థితి ఏంటి?

ప్రతి వారం మాదిరిగానే ఈ వారం కూడా ఇటు థియేటర్స్, అటు ఓటీటీలలో వైవిధ్యమైన సినిమాలు ప్రేక్షకులని అలరించేందుకు సిద్ధమవుతున్నాయి. థియేటర్స్ విషయానికి వస్తే.. విజయ్ దేవరకొండ నటించిన కింగ్ డమ్ చిత్రంతో పాటు విజయ్ సేతుపతి, నిత్యా మేనన్ ల సార్ మేడమ్ కూడా సందడి చేసేందుకు సిద్ధమయ్యాయి. యాన్ హానెస్ట్ లైఫ్ (స్వీడిష్ సినిమా) జూలై 31, గ్లాస్ హార్ట్ (జపనీస్ వెబ్ సిరీస్) జూలై 31, లియాన్నే (ఇంగ్లీష్ వెబ్ సిరీస్) జూలై 31,మార్క్‌డ్ (జులు వెబ్ సిరీస్) జూలై 31, తమ్ముడు (తెలుగు సినిమా) ఆగస్టు 01న స్ట్రీమ్ కానుంది. ఇక అమెజాన్ ప్రైమ్ వీడియోలో చూస్తే.. లోన్లీ ఇనఫ్ టూ లవ్ సీజన్ 1 (తెలుగు డబ్బింగ్ సిరీస్) జూలై 28, చెక్ (తెలుగు సినిమా) జూలై 28న స్ట్రీమింగ్ కానుంది. జియో హాట్‌స్టార్ లో అడ్డా ఎక్స్‌ట్రీమ్ బాటిల్ (రియాలిటీ సిరీస్) జూలై 28, క్యుంకీ సాస్ బీ కబీ బహు థీ సీజన్ 2 (హిందీ సిరీస్) జూలై 29,బ్లాక్ బ్యాగ్ (ఇంగ్లీష్ సినిమా) జూలై 28, పతీ పత్నీ ఔర్ పంగా (హిందీ వెబ్ సిరీస్) ఆగస్టు 02న స్ట్రీమ్ కానుంది. జీ5 ఓటీటీలోలో బకైటి (హిందీ వెబ్ సిరీస్) ఆగస్టు 01న స్ట్రీమ్ కానుండగా, ఆపిల్ ప్లస్ టీవీలో చీఫ్ ఆఫ్ వార్ (ఇంగ్లీష్ వెబ్ సిరీస్) ఆగస్టు 01, స్టిల్ వాటర్ సీజన్ 4 (ఇంగ్లీష్ వెబ్ సిరీస్) ఆగస్టు 01న స్ట్రీమ్ కానుంది. సన్ నెక్స్ట్ లో.. సురభిల సుందర స్వప్నం (మలయాళ సినిమా) ఆగస్ట్ 1 నుండి స్ట్రీమ్ కానుంది.



టబు

# ఈ అందం వయసు లెక్కించడం అసాధ్యం



సీనియర్ హీరోయిన్ టబు అయిదు పదుల వయసులో పడి మూడు ఏళ్లు అవుతుంది.

అయినా కూడా టబు ఫోటో షూట్స్ లో మూడు పదుల



వయసు హీరోయిన్ మాదిరిగానే ఉంటుంది.

ఒకప్పుడు హీరోయిన్స్ మూడు పదుల వయసు దాటిన తర్వాత పెద్దగా కనిపించే వారు కాదు, నాలుగు పదుల వయసులో ఆంటీ పాత్రలు, అయిదు పదుల వయసులో అమ్మమ్మ పాత్రలు పోషించిన సందర్భాలు చాలానే ఉన్నాయి. కానీ ఈతరం హీరోయిన్స్ అలా కాదు. ప్రస్తుతం ఉన్న సీనియర్ స్టార్స్



హీరోయిన్స్ లో చాలా మంది అయిదు పదుల వయసులో ఉన్నప్పటికీ ఇండస్ట్రీలో బిజీగా హీరోయిన్ వేశాలు వేస్తున్నారు. హీరోయిన్ కాకున్నా కనీసం క్యారెక్టర్ ఆర్టిస్టుగా అయినా మంచి ఆఫర్లు దక్కించుకుంటున్నారు. సోషల్ మీడియాలో చాలా మంది సీనియర్ హీరోయిన్స్ అందం గురించి చర్చ జరుగుతూ ఉంటుంది. అందులో ప్రధానంగా టబు పేరు ఉంటుంది అనడంలో సందేహం లేదు. బాక్సాఫీస్.. ఈ రెండు సినిమాల లెక్క ఏ లెవెల్లో ఉందంటే.. సీనియర్ హీరోయిన్ అయిదు పదుల వయసులో పడి మూడు ఏళ్లు అవుతుంది. అయినా కూడా టబు ఫోటో షూట్స్ లో మూడు పదుల వయసు హీరోయిన్ మాదిరిగానే ఉంటుంది. ఈమె అందం ఏమాత్రం తగ్గడం లేదు అంటూ ప్రతి ఫోటోకు నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. టబు గురించి పెద్దగా తెలియని వారు, ఆమె పాత సినిమాలు చూడని వారిని ఆమె ఫోటోలు చూపించి వయసు ఎంత అంటే ఠక్కున చెప్పడం కష్టమే. ఎక్కువ శాతం మంది ముప్పై నుంచి నలభై మధ్య వయసు ఉంటుందేమో అని అంటారు. ఎక్కువ శాతం మంది మూడు పదుల వయసు లోపు ఉండే అవకాశం ఉందని అంటారు. అంతే కానీ ఈమె అయిదు పదుల వయసు అని ఏ ఒక్కరూ ఖచ్చితంగా అనరు అనడంలో సందేహం లేదు. మహావతార.. ఒక్కటి కాదు చాలా తాజాగా మరోసారి టబు సోషల్ మీడియాలో షేర్ చేసిన చీర కట్టు ఫోటోలు వైరల్ అవుతున్నాయి. టబు ఎంత అందంగా ఉంటుందో ఈ ఫోటోలు మరోసారి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తాయి అనడంలో సందేహం లేదు. అందమైన రూపంకు తగ్గట్లుగా అంతకు మించిన అందమైన చీర కట్టులో టబు మరింత అందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. టబు ఇంత అందంగా ఉండటం వల్లే ఇప్పటికీ హీరోయిన్స్ ఆఫర్లు వస్తున్నాయి. సీనియర్ హీరోలతో పోల్చితే ఈమె చాలా వయసులో చిన్న అన్నట్లుగా ఉంటుంది. హీరోలు ఐదు.. ఆరు పదుల వయసులోనూ టబుతో హీరోయిన్‌గా నటించేందుకు ఆసక్తి చూపిస్తూ ఉన్నారు. చాలా మంది సీనియర్ హీరోలతో ఈమె నటించింది. రంగస్థలం.. 7 ఏళ్ల వెయిటింగ్ కి ఎండ్ కార్డ్..! తాజా ఫోటోల్లో టబు అందమైన చిరు నవ్వు నెటిజన్స్‌ను అలాగే కట్టిపడేసి ఉంచుతుంది. చీర కట్టులో టబును గతంలో చాలా సార్లు చూశాం. కానీ ఈసారి అంతకు మించి అందం అన్నట్లుగా ఉంది అనడంలో సందేహం లేదు. ఆకట్టుకునే రూపంతో పాటు, మంచి చిరునవ్వు టబు సొంతం. అందుకే గత మూడు దశాబ్దాలుగా ఆమెను ప్రేక్షకులు అభిమానిస్తూ ఉన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అభిమానించే వారు కూడా చాలా మంది ఉన్నారు. ఈ అందమైన టబు మరిన్ని మంచి సినిమాలు చేయాలని, ఆకట్టుకునే విధంగా పాత్రలను ఎంపిక చేసుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు. టబు గతంలో ఎన్నో సార్లు ప్రేమలో పడిందనే వార్తలు వచ్చాయి. కానీ ఇప్పటి వరకు టబు వైవాహిక జీవితంలో అడుగు పెట్టలేదనే విషయం తెల్సిందే.

## శర్వానంద్ నారి నారి నడుమ మురారి రిలీజయ్యేది ఎప్పుడో..



కథను నమ్మి సినిమాలు చేసే అతికొద్ది మంది టాలీవుడ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు శర్వానంద్. గతేడాది చివరగా మనమే సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు శర్వానంద్. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి నారి నారి నడుమ మురారి. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తోంది. ఈ మూవీ విడుదల తేదీని ఇప్పటికీ ఫైనల్ చేయకపోవడానికి కారణమేంటని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్ ఒకటి ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. మేకర్స్ ఓటీటీ డీల్ ఫైనలైజ్ చేసే పనిలో ఉన్న కారణంగా విడుదల తేదీ ప్రకటించడంలో ఆలస్యం జరుగుతుందట. ఓటీటీ డీల్ సినిమా బిజినెస్‌లో చాలా కీలక పాత్ర పోషిస్తుందని తెలిసిందే. సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఫన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతుంది. ఈ చిత్రంలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్, ఏజెంట్ ఫేం సాక్షి వైద్య ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే ఇరువురు భామల కౌగిలిలో స్వామి , ఇరుకున పడి నీవు నలిగితివా అంటూ షేర్ చేసిన పోస్టర్ ఒకటి నెట్టింట హైప్ క్రియేట్ చేస్తుంది. ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర తెరకెక్కిస్తున్నారు. శర్వానంద్ మరోవైపు అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో 36లో కూడా నటిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది.

## ఆకట్టుకుంటున్న దుల్కర్ సల్మాన్ కాంత టీజర్..

# నట చక్రవర్తిగా అదరగొట్టేశాడంతే..!




మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ఖాన్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఆయన తెలుగు, తమిళం, మలయాళ భాషలలో వైవిధ్యమైన సినిమాలు చేస్తూ ప్రేక్షకులని ఎంతగానో అలరిస్తూ ఉంటారు. 'మహానటి', 'సీతా రామం' వంటి సినిమాలతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు పొందిన దుల్కర్, ఇటీవల 'లక్కీ భాస్కర్' సినిమాతో బాక్సాఫీస్ వద్ద ఘన విజయం అందుకున్నాడు. ఇప్పుడు ఆయన తన నెక్స్ట్ ప్రాజెక్ట్‌తో మళ్లీ ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతున్నారు. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో 'కాంత' అనే చిత్రం చేస్తుండగా, ఇది ఒక పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా రూపొందుతోంది. ఈ క్యారెక్టర్‌లో ఆయన పెర్ఫార్మెన్స్ పీక్స్‌లో ఉంటుందనడానికి టీజర్ తో హింట్ ఇచ్చారు. 1950లో మద్రాసులో జరిగిన ఒక ఉత్కంఠభరితమైన నాటకీయ థ్రిల్లర్ గా చిత్రాన్ని తెరకెక్కించగా, ఇందులో రానా, సముద్రఖని కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాతో దుల్కర్ మళ్లీ ఓ సీరియస్ యాక్టర్‌గా తన టాలెంట్‌ను నిరూపించబోతున్నాడు. హీరోయిన్‌గా భాగ్యశ్రీ బొర్సె నటిస్తున్నారు. నిర్మాతలుగా రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు.మ్యూజిక్ డైరెక్టర్ జాను చంతార్ సంగీతం అందిస్తున్నారు. వినూత్నమైన కథతో, హర్రర్ నేపథ్యంతో వస్తున్న ఈ చిత్రం భారీ అంచనాల నడుమ సెప్టెంబర్ 12న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఒక హర్రర్ సినిమాని డైరెక్ట్ చేస్తూ ఓ ఫిల్మ్‌మేకర్‌గా దుల్కర్ పయనించే కథ 'కాంత'. కంటెంట్ పరంగా డిఫరెంట్ గానే కాదు, ఎమోషన్, మిస్టరీ, టెక్నికల్ వాల్యూస్ పరంగా కూడా ఇది కొత్త అనుభూతిని ఇచ్చే సినిమా అవుతుందని టీజర్ స్పష్టం చేసింది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com